Pursuant to Regulation 26(1) of the SEBI ICDR Regulations, the DRHP filed with SEBI shall be made available to public for comments, if any, for a period of at least 21st days, from the date of such filing by hosting it on the website of SEBI at www.sebi.gov.in, websites of the Stock Exchanges i.e BSE at www.bseindia.com and NSE at www.nseindia.com and the websites of the BRLMs, i.e., Bajaj Capital Limited and Elara Capital (India) Private Limited at www.bajajcapital.com and www.elaracapital.com, respectively. Our Company invites the members of the public to give their comments on DRHP filled with SEBI with respect to disclosures made therein. The members of the public are requested to send a copy of their comments to SEBI, to the Company Secretary and Compliance Officer of our Company and/or the BRLMs at their respective addresses mentioned below. All comments must be received by our Company and/or the BRLMs and/or the Company Secretary and Compliance Officer on or before 5:00 p.m. on the 21st day from the aforesaid date of filing the DRHP with SEBI.

Investments in equity and equity-related securities involve a degree of risk and investors should not invest any funds in the Issue unless they can afford to take the risk of losing their entire investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in the Offer. For taking an investment decision, investors must rely on their own examination of our Company and the Offer, including the risks involved. The Equity Shares in the Offer have not been recommended or approved by SEBI, nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of the DRHP. Specific attention of the investors is invited to *"Risk Factors"* on page 32 of the DRHP.

Any decision to invest in the Equity Shares described in the DRHP may only be made after the red herring prospectus **("RHP")** has been filed with the RoC and must be made solely on the basis of such RHP as there may be material changes in the RHP from the DRHP. The Equity Shares, when offered, through the RHP, are proposed to be listed on Stock Exchanges.

For details of the main objects of the Company as contained in its Memorandum of Association, see *"History and Certain Corporate Matters"* on page 192 of the DRHP. The liability of the members of the Company is limited.

For details of the share capital and capital structure of the Company and the names of the signatories to the Memorandum of Association and the number of shares subscribed by them of our Company, please see *"Capital Structure"* on page 79 of the DRHP.

| BOOK RUNNING LEAD MANAGERS | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|
| BajajCapital | ElaraCapital | Bigshare Services Pvt. Ltd. |
| **Bajaj Capital Limited**<br>Mezzanine Floor, Bajaj House, 97, Nehru Place, New Delhi -110019, India<br>**Tel:** +91 (11) 4169 3000<br>**E-mail:** info@bajajcapital.com<br>**Website:** www.bajajcapital.com<br>**Investor grievance e-mail:** info@bajajcapital.com<br>**Contact person:** P. Balraj<br>**SEBI Registration No:** INM000010544 | **Elara Capital (India) Private Limited**<br>One International Centre, Tower 3, 21st Floor, Senapati Bapat Marg, Elphinstone Road (West) Mumbai 400 013<br>**Tel:** +91 (22) 6164 8599<br>**Email:** vaibhav.ipo@elaracapital.com<br>**Investor Grievance Email:** mb.investorgrievances@elaracapital.com<br>**Website:** www.elaracapital.com<br>**Contact Person:** Namrata Ravasia<br>**SEBI Registration No.:** INM000011104 | **Bigshare Services Private Limited**<br>Office No S6-2, 6th Floor, Pinnacle Business Park,Next to Ahura Centre, Mahakali Caves Road, Andheri (East) Mumbai – 400093, India<br>**Tel:** +91 22 6263 8200; **Facsimile:** +91 22 6263 8280<br>**Email:** ipo@bigshareonline.com<br>**Investor grievance email:** investor@bigshareonline.com<br>**Contact Person:** Mr. Jibu John<br>**Website:** www.bigshareonline.com<br>**SEBI Registration Number:** INR000001385 |

*All capitalized terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the DRHP.*

For **MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Bandari Shiva Krishna
Company Secretary and Compliance Officer

**Place:** Visakhapatnam
**Date:** September 06, 2022

**MANOJ VAIBHAV GEMS 'N' JEWELLERS LIMITED** is proposing, subject to receipt of requisite approvals, market conditions and other considerations to make an initial public issue of its Equity Shares and has filed the DRHP dated September 05, 2022 with SEBI on September 05, 2022. The DRHP is available on the website of SEBI at www.sebi.gov.in as well as on the websites of the Stock Exchanges i.e. BSE at www.bseindia.com and NSE at www.nseindia.com and is available on the websites of the BRLMs, i.e., Bajaj Capital Limited and Elara Capital (India) Private Limited at www.bajajcapital.com and www.elaracapital.com, respectively. Any potential investor should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see "*Risk Factors*" on page 32 of the DRHP. Potential investors should not rely on the DRHP filed with SEBI in making any investment decision
This announcement has been prepared for publication in India and may not be released in the United States. This announcement does not constitute an offer of securities for sale in any jurisdiction, including the United States, and any securities described in this announcement may not be offered or sold in the United States absent registration under the U.S. Securities Act of 1933 or an exemption from registration. Any public offering of securities to be made in the United States will be made by means of a prospectus that may be obtained from the Company and that will contain detailed information about the Company and management, as well as financial statements. However, the securities described in this announcement are not being offered or sold in the United States.
CONCEPT

7-9Pg4 :Layout 1 9/7/22 12:23 AM Page 1



వార్త

నీది కాదని తెలిసిన దాన్ని కూడా నీదనుకోవడం నిజంగా నేరం.

-ఠాగూర్

# ప్రమాదం అంచున ప్రజారోగ్యం!

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే అటు కేంద్రప్రభుత్వం,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ క్రీడలో మునిగితేలుతుండడం దురదృష్టకరం. కేంద్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, వాటిని ఇరుకున పెట్టేందుకు కేంద్రప్రభుత్వం ఆడుతున్న జగన్నాటకంలో సామాన్యులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దేశంలో డెంగ్యూ, చికెన్‌గున్యా, స్వైన్ ఫ్లూ లాంటి విషజ్వరాలతోపాటు మలేరియా, డయేరియా ఒక్కటేమిటి అన్నిరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. వీటి బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఆస్పత్రిపాలవుతున్నారు. సీజన్ మారినప్పుడల్లా ఈ విషజ్వరాలు ప్రజారోగ్యంపై దాడిచేయడం మామూలే అయినా ఇటీవల కాలంలో బాగా పెరిగిపోతున్నాయి. గతంలో ఇంతటి తీవ్ర పరిస్థితులను ఎదుర్కొన్న దాఖలాలు లేవని డాక్టర్లే అంగీకరిస్తున్నారు. దేశంలో ప్రజారోగ్యం ఇంతటి తీవ్ర పరిస్థితుల్లో ఉంటే బాధ్యతకలిగిన పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ వ్యాధులే కాదు కేన్సర్,ఎయిడ్స్ లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా ప్రబలిపోతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై వారూవీరు అనిలేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తల వంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నోకొత్త మందులు కనుగొంటున్నామని చెప్పుకుంటున్న మానవుని మేధాశక్తిని సవాల్ చేస్తూ ఎప్పటికప్పుడు కొత్త కొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి.కరోనా చేసిన బీభత్సం మరువకముందే మంకీపాక్స్‌తోపాటు మరికొన్ని వ్యాధులు ప్రబలిపోతున్నాయి.వర్షాలు అధికం కావడం,వరదల నీరు వెళ్లేదారి లేక మురుగుకుంటలు ఏర్పడడం, తద్వారా దోమలు విపరీతంగా పెరిగి జ్వరాలు విజృంభిస్తున్నాయి. అటు ప్రైవేట్ ఆస్పత్రులు,ఇటు ప్రభుత్వ ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. ఈ వ్యాధులు సోకిన లక్షీప్రసన్నుల సంగతి ఎలావున్నా చిన్నాచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించేవారు రోజువారీ కూలీలు, చివరకు మధ్యతరగతి ప్రజల పరిస్థితికూడా దారుణంగా తయారైంది. అన్నింటికంటే ముఖ్యంగా మౌలికవసతులు ఏర్పర్చడంలో నేటికీ పాలకులు సఫలీకృతం కాలేకపోతున్నారు.అదుపు లేకుండా విస్తరిస్తున్న డెంగ్యూ పై తెలంగాణా ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది. నియంత్రించేందుకు చర్యలకు శ్రీకారం చుట్టింది. సోమవారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి, పురపాలకశాఖ మంత్రి సమావేశం నిర్వహించి నివారణకు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. తెలంగాణాలోనే కాదు దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ విషజ్వరాలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషజ్వరాలు ఇలా పెద్ద ఎత్తున సోకడం ఇది మొదటి సారి కాదు,చివరి సారి కాకపోవచ్చు.ముందుజాగ్రత్తలు లేకపోవడమేందుకు ప్రధాన కారణంగా చెప్పొచ్చు. నిధుల కొరత లాంటి అనేక సమస్యలతో దేశంలో ప్రజారోగ్య వ్యవస్థ పరిస్థితి రాను రాను పతనావస్థకు చేరుకోబోతున్నది. భారత్‌లో వైద్య ఆరోగ్య వ్యవస్థల్లోని డొల్లతనం,కోవిడ్ మహమ్మారి కళ్లకు కట్టింది. వైద్యరంగంలో మౌలికసదుపాయాలు,ముఖ్యంగా మానవ వనరుల కొరత ఎంత తీవ్రంగా ఉందో మొన్నటి కరోనాకాలం అద్దంపట్టింది. దేశంలో దాదాపు ఆరులక్షల మందికిపైగా వైద్యులు,ఇరవై లక్షల మందికిపైగా నర్సుల కొరత ఉన్నట్లు గతంలో అధ్యయనం చేసిన నిపుణుల బృందం స్పష్టం చేసింది. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది కొరత తీవ్రస్థాయిలో ఉంది.వైద్యుల కొరత విషయంలో జార్ఖండ్, ఉత్తరప్రదేశ్,బీహార్, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలు అగ్రస్థానాల్లో ఉన్నాయి.వైద్యుల కొరతను తీర్చేందుకు పాలకులు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు అడుగులు వేయలేకపోతున్నారు. జాతీయవైద్యమండలి వివరాల ప్రకారమే భారత్‌లో ఉన్న దాదాపు ఐదువందల అరవైకిపైగా వైద్యకళాశాలలో ఎనభైఆరు వేలసీట్లు అందుబాటులో ఉన్నాయి.సీట్ల కొరతతో దేశం నుంచి వేలాది మంది విద్యార్థులు చైనా,ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు తరలిపోతున్నారు. మొత్తం మీద గ్రామీణ ప్రాంతంలో ప్రజారోగ్యం పతనం అంచునకు చేరుకున్నదనే చెప్పొచ్చు. పెద్దపెద్ద రోగాల సంగతిఅటుంచి చిన్న వ్యాధులకు వాడే సూదిమందు, మందుబిళ్లలు, ప్రభుత్వ వైద్యశాలలో దొరకడం లేదు. మొత్తానికి ఇవన్నీ కలిపి ప్రజారోగ్యాన్ని పతనం అంచునకు చేరుస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి సిబ్బందితో కూడా పనిచేయించుకోవాలనే దుస్థితిలో పాలకులు ఉన్నారనేది వాస్తవం. అన్నింటికంటే మించి గ్రామీణ ప్రజలను అల్లాడిస్తున్న విషజ్వరాల సమాచారాన్ని సేకరించే వారే కరవయ్యారు. గతంలో గ్రామీణ ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి వారికి సోకుతున్న వ్యాధుల గురించి వివరాలు సేకరించి కొన్ని మందులు కూడా ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ కార్యక్రమం దాదాపు ఆగిపోయిందనే చెప్పొచ్చు. ఉన్నకొద్దిపాటి సిబ్బంది కూడా గ్రామాలకు వెళ్లే పరిస్థితిలో లేరు. అందువల్ల వ్యాధుల తీవ్రత గురించి ప్రభుత్వానికి సమగ్రమైన సమాచారం లేకుండాపోతున్నది. నగరాల్లో కొంతమేరకు సమాచారం సేకరించగలుగుతున్నా గ్రామీణ ప్రాంతాలు ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. పాలకులు ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా ప్రజారోగ్యాన్ని కాపాడే విషయంలో త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. అవసరం మేరకు నిధులు, సిబ్బంది ని నియమించాల్సిన సమయమిది.

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దానిమీద మరకపడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

సమకాలికులు ఎప్పుడూ వ్యక్తి ప్రతిభ కన్నా, వ్యక్తినే ఎక్కువగా పొగుడుతారు. ఆ తర్వాత తరంవారే ప్రతిభను గౌరవిస్తారు.



కోల్టన్

## ప్రజావాక్కు



### కాటారంని డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి

జయశంకర్ భూపాపల్లిజిల్లాలోని కాటారం మండలాన్ని డివిజన్ కేంద్రంగా ప్రభుత్వంప్రకటించాలి.గతంలో కాటారం కరీంనగర్ జిల్లాలో, మంథని డివిజన్‌లో ఉండేది. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల కాటారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకి రావడం జరిగినది. కాటారం ప్రస్తుతం వ్యాపారం, వాణిజ్య, విద్య కేంద్రంగా పేరుగాంచినది. చుట్టుపక్కల మండలాలు అయిన మహా ముత్తారం, మల్హర్, పలిమెల, మహదేవ్‌పూర్‌తోపాటు దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన త్రివేణి సంగమం అయిన కాళేశ్వరం కూడా ఈ ప్రాంతంలోనే ఉన్నది. నిత్యం కాటారం గుండా వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. కాటారం నుండి మిగతా మండలాలు సుమారు ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి.ప్రస్తుతం కాటారంలో సబ్ డివిజన్ అధికారి ఉన్నారు. ఇక్కడ అన్ని ప్రభుత్వ కార్యాల యాలు ఉన్నాయి. రెవెన్యూ డివిజన్‌కి కావలసిన అన్ని అర్హతలు కాటారానికి ఉన్నాయి. ప్రభుత్వం,కాటారం మండల కేంద్రాన్ని డివిజన్ కేంద్రంగా ప్రకటించి అభివృద్ధిపరచాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రైతు భరోసా- నేతిబీరలో నెయ్యి

రాష్ట్రంలో సాధారణ వర్షపాతం నమోదు అయినా, జలాశయాలు నిండుకుండల్లా ఉన్నా, రైతుపరిస్థితి దయనీయంగా ఉంది. నాసిరకం విత్తనాలు, మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వేసిన పంటకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంది. గత 20 రోజులుగా వర్షాభావంతో వేసిన పైర్లు బెట్టకు వస్తున్నాయి. మరోవైపు పాలకుల నిర్లక్ష్యంతో సాగునీటి వనరులకు మరమ్మతులు లేక, పంట కాలువల నిర్మాణాలు లేక, పొలాలకు పారాల్సిన నీరు వృధాగాపోతున్నది. సాగు ఖర్చులు పెరిగి, దిగుబడులు తగ్గి రైతులు పూర్తిగా నష్టపోయే దుస్థితి నెలకొంది. ఇక రైతు భరోసాకు అర్థం లేకుండాపోయింది.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### మద్యం అమ్మకాలపై వక్రభాష్యాలు

ధరలుపెంచడంవల్లనే రాష్ట్రంలోమద్యపానం తగ్గిందని ముఖ్యమంత్రి చెప్పడం వాస్తవ విరుద్ధం.ప్రభుత్వం సరఫరా చేస్తున్న మద్యం నాసిరకం కావడంతో మద్యపాన ప్రియులు అవకాశం ఉన్నంతవరకు పక్కరాష్ట్రాలనుంచి అక్రమంగా వస్తున్న మద్యాన్ని సేవిస్తున్నారు. పేదలునాటుసారాకి అలవాటు పడిపోయారు. మరోవైపు పనులులేక, ఆదాయం లేక కూడా మద్యం వినియోగం తగ్గింది. అసలు మద్యం అమ్మకం లెక్కల్లోనే పారదర్శకత లేదన్న విమర్శలు వస్తున్నాయి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాలకుల నిర్లక్ష్యానికి రైతుబలి

గతసంవత్సరం పులిచింతల ప్రాజెక్టు గేట్ కొట్టుకుపోయినప్పుడే దినపత్రికల్లో రాష్ట్రంలో వివిధ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై ఇంజినీరింగ్ నిపుణులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆతర్వాత అన్నమయ్య డాం వరద సందర్భంలోనూ అధికారుల నిర్వాకంతో డాం కొట్టుకుపోయింది. అయినా ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులమరమ్మతులు, నిర్వహణపై దృష్టి సారించలేదు. పైగా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందంటూ బురద రాజకీయాలతో కాలక్షేపంచేశారు. ఇప్పుడు గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్ కొట్టుకుపోయి నీరంతా వృధాగాపోతుంది. ఇప్పటికే వివిధ సాగునీటి ప్రాజెక్టులలో అమర్చిన గేట్ల లీకేజీలతో ఎంతో నీరు వృధాగా పోతున్నది. పూడికలు తీయడం లేదు. గుర్రపు డెక్క, రబ్బరుకాడ, జమ్ముపంటి నీటిమొక్కలతో కాలవల్లో నీరుసరిగా పారడం లేదు.కిందిస్థాయి అధికారులు ఎప్పుడు అడిగినా మూడు సంవత్సరాలుగా తప్పించుకుంటున్నారు.

- జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పోక్సో చట్టంపై ప్రచారం కల్పించాలి

మనదేశంలో బాలికలపై అఘాయిత్యాల కేసులు పెరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇటువంటి నేరాల నివారణకు భారత ప్రభుత్వం2012లో పోక్సో చట్టం తీసుకువచ్చింది. బాలికలపై వేధింపులు,లైంగికదాడుల నివారణకు ఎన్ని చట్టాలు తెచ్చినా అత్యాచారయత్నాలు ఆగడంలేదు. కామాంధుల వక్రబుద్ధి మారడంలేదు. యుక్తవయసులో బాలికలలో వచ్చే శారీరక,మానసిక మార్పులగురించి,యువకులు చెప్పే మాయమాటల గురించి పాఠశాల, కళాశాల స్థాయిలో మహిళా ఉపాధ్యాయులు ప్రతివారం అవగాహన కల్పించాలి. పోక్సో చట్టం గురించిన పోస్టర్లను ప్రతి పాఠశాలలో, కళాశాలలో ఏర్పాటు చేయాలి. పోక్సో మొబైల్ యాప్ గురించి కౌమార బాలికలకు అవగాహన కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వి.ఆర్.యేల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఆయా గ్రామాలలో పనిచేస్తోన్న వి.ఆర్.యేలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉన్నారు. గత పది రోజులుగాఅన్నిమండల కేంద్రంలలో నిరవధికసమ్మెకు దిగారు. చాలిచాలని వేతనాలతో బతుకులు వెళ్లదీస్తున్న వీరి డిమాండ్లు న్యాయ సమ్మతమైనవే. ఉద్యోగభద్రత కల్పించాలని, అసెంబ్లీలో సియం చెప్పిన విధంగా పే స్కేల్స్ వర్తింపచేయాలని, వేతనాలు పెంచాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు. వారి డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి.

-కె. రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# హాస్టళ్లలో ఏదీ 'ఆహార భద్రత'?

**ఓ ఐ.పియస్ అధికారి ఎనిమిది సంవత్సరాలపాటు కార్యదర్శిగా ఉన్నప్పుడు ప్రపంచస్థాయి ఉన్నత విద్యాప్రమాణాలను నెలకొల్పడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాలలో అడవులకే పరిమితమై జీవించే గిరిజన బిడ్డలను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే క్రమంలో మాలా వత్ పూర్ణలాంటి అనేకమంది ఆణిముత్యాలను సృష్టించిన ఆదర్శ వంతమైన రెసిడెన్షియల్ విద్యాసంస్థల సమాహారంగాకేస్‌స్టడీ కోసం హార్వర్డ్‌విశ్వవిద్యాలయ పరిశోధకులను ఆకర్షించిన గురుకులాల వ్యవస్థ ఈరోజుకనీసం పౌష్టికాహారాన్ని సమకూర్చలేక కనీస పారిశుధ్యాన్ని కొనసాగించలేక పనేషియా హెల్త్‌కమాండ్ సెంటర్ లాంటి నిరంతర ఉచితప్రత్యేక వైద్యవ్యవస్థను కొనసాగించలేక సదరు గురుకులాల విద్యార్థుల అకాలమరణాలకు కారణమవుతుండడానికి కారణాలను ఎలాంటి భేషజాలకు పోకుండా ఆత్మపరిశీలన చేసుకోవాలి.**



నీలం సంపత్

రెండువేల రెండు సంవత్సరంలో చేసిన 86వ రాజ్యాంగ సవరణలో భాగంగా సవరించబడిన ఆర్టికల్ 21ఎ ప్రకారం ఈ దేశంలో ఆరు నుండి 14 సంవత్సరాల మధ్య వయస్సుగల బాలబాలికలకు ఉచిత నిర్బంధ విద్యను సమకూర్చాల్సిన బాధ్యత విద్యాహక్కు చట్టం ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే కావడం గమనార్హం. అందులో భాగంగానే దేశంలోని అన్ని రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాలలో పాలకులు ఈ రాజ్యాంగపరమైన బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. సదరు బాధ్యతను నిర్వర్తించే క్రమంలో భాగంగా అర్హులైన నిరుపేద బడుగుబలహీన వర్గాల విద్యార్థుల కోసం వీలైన చోట్లలో రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపిస్తూ వీలుకాని కొన్ని చోట్ల మధ్యాహ్న భోజన సహాయాన్ని సమకూరుస్తూ మరోవైపు సదరు ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానంగా వసతి గృహాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విధానాల లోపమో, హాస్టళ్ల నిర్వాహకుల పర్యవేక్షణ వైఫల్యమో, వైద్యసేవలు అందుబాటులో లేకపోవడం మూలంగానో, సరైన పారిశుధ్యపరిస్థితులు లేక అనారోగ్యం బారినపడో లేదా ఫుడ్‌పాయిజనింగ్ మూలంగానో రాష్ట్రంలోరోజూ ఏదో ఒక రెసిడెన్షియల్ పాఠశాలలోనో, సంక్షేమ వసతి గృహంలోనో పదులసంఖ్యలో విద్యార్థులు అనారోగ్యం బారినపడడమే కాదు, అక్కడక్కడా అకాల మరణాల పాలిట పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.ఎస్సీ,ఎస్టీ బడుగు బలహీనవర్గాలకుచెందిన విద్యార్థులకు వారసత్వ సంపదగా వచ్చిన రక్తహీనత ఫలితంగా సక్రమించే అనేక ప్రాణాంతక అంటువ్యాధులు, మెజారిటీ సంక్షేమ విద్యాసంస్థలకు సొంత భవనాలు లేక ఇరుకు గదుల్లోనో, ఆరు బయట అనారోగ్యకర పరిసరాల్లో వంటలను చేస్తున్న నేపథ్యంలో పారిశుధ్యం లోపించడం కొంతమంది ప్రిన్స్‌పాల్లూ, వార్డెన్‌ల అవినీతి కారణంగా కల్తీతోకూడిన ఆహార పదార్థాలు వంటశాలల్లోకి ప్రవేశిస్తుండడం, ఇన్ని జరుగుతున్నా వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ తగు నియంత్రణ చర్యలను తీసుకోవాల్సిన పర్యవేక్షక సిబ్బంది మామూళ్లతో సరిపుచ్చుకుంటూ ఉదాసీనతతో వ్యవహరిస్తుండడంతోపాటు పురుగులూ, బొద్దింకలతో కూడిన ఆహార పదార్థాలు కొన్ని చోట్ల విద్యార్థుల ప్రాణాలను తీసే విషపదార్థాలుగా మారుతున్న వైనం బాధాకరం. ఈ దేశ భవిష్యత్ ఆశాకిరణాలుగా మారుతారనుకునే విద్యార్థులు అకాల మృత్యువాత పడుతుంటే సదరు వసతి గృహాలకు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు కూతవేటు దూరంలో ఉన్న జిల్లాస్థాయి అధికారుల నేతృత్వంలోని ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తుతుండడం సమస్యను మరింత జటిలం చేస్తుంది. దీనికి తోడు సదరు విద్యాసంస్థలను క్షేత్రస్థాయిలో నిర్వహించే ప్రిన్సిపాల్‌కు హాస్టళ్ల నిర్వహణలో భాగంగా రోజూ వంట వాళ్ల పని తీరుని ప్రత్యక్షంగా పర్యవేక్షించడం అదనపు భారంగా మారడం,మరీ ముఖ్యంగా హాస్టల్ బోర్డర్లు అనారోగ్యం బారిన పడినప్పుడు వారికి అవసరమైన తక్షణ ట్రీట్‌మెంట్‌ను సమకూర్చే ఆర్థిక వెసులుబాటు గానీ వైద్యసదుపాయాలు గాని వసతి గృహాలలో అందుబాటులో లేకపోవడం కారణంగా వారు ఇలాంటి అత్యంత దురదృష్టఘటనలు జరగకుండా నివారించలేకపోతున్నారనే భావన కూడా ప్రచారంలో ఉంది. ఐదువందలపై చిలుకు బోర్డర్లు అరకొర వసతులతో కూడిన వసతి గృహాలలో నివసించాల్సి వస్తున్న నేపథ్యంలో అపరిశుభ్రతతో కూడిన వాతావరణంలో విద్యార్థులు అనారోగ్యం బారినపడుతున్నారు. అనారోగ్యం బారినపడిన విద్యార్థులకు దగ్గరలో వున్న ప్రభుత్వ ఆస్పత్రులే ఏకైక దిక్కు. కాగా ప్రైవేట్ ప్రాక్టీస్ రుచిమరిగిన డాక్టర్లు



అందుబాటులో ఉండకపోవడం ఫలితంగా సదరు ఆస్పత్రుల్లో పనిచేసే నర్సింగ్ సిబ్బందే తూతూ మంత్రంగా ఏ రోగ నిర్ధారణ పరీక్షలు చేయకుండానే తమకు తోచిన మందుబిళ్లలతో వైద్యం చేసి తగ్గకపోతే జిల్లా,రాష్ట్రస్థాయి హాస్పిటళ్లకు రెఫర్ చేసి చేతులెత్తేస్తుండడం తీరా సదరు పెద్దాస్పత్రులకు విద్యార్థులను చేరవేసే క్రమంలోనే రోగం ముదిరి మార్గమధ్యంలో మరణిస్తున్న వైనాన్ని గమనిస్తే గుండె చెరవుతోంది. ట్రిబుల్ ఐటి లాంటి జాతీయ స్థాయి విద్యాసంస్థలే అపరిశుభ్రత నిలయాలుగా మారుతుంటే మామూలు సంక్షేమ వసతిగృహాల నిర్వహణ నడిగేదెవరు? ఆర్.జి.కె.టి.యు బాసర లాంటి జాతీయ స్థాయి విద్యాసంస్థలో గత కొన్ని నెలలుగా అత్యంత అనారోగ్యకరమైన, పారిశుధ్యలేమితో కూడిన పరిసరాల్లో, కలుషితమైన ఆహార పదార్థాలను తింటూ అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్న విద్యార్థుల అగచాట్లను ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా సాక్షిగా తెలుసుకున్న వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యక్ష కార్యాచరణతో ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. శాశ్వత వైస్ చాన్సలర్ నియామకం తీరని కోరికగా మిగిలింది. విద్యార్థులకు అవసరమైన లాప్‌టాప్‌లు, లేదా కనీసం టాబ్‌లైనా సమకూర్చాల్సిన బాధ్యతను ప్రభుత్వం మరిచిపోయింది. పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారాన్ని అందించమని ప్రాధేయపడిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి రాష్ట్ర విద్యాశాఖామంత్రి సిల్లీగా మాట్లాడకండంటూ చేసిన ప్రకటన అత్యంత దురదృష్టకరమైనదేనని బుద్ధిజీవులనుకుంటున్నారు. ట్రిబుల్‌ఐటిలో ఈ అత్యంత దురదృష్టకరమైన పరిస్థితులకు కారణం స్థానిక పత్రికల్లో విలేకరులుగా పనిచేస్తున్నవారే బినామీల రూపంలో కాంట్రాక్టర్లుగా కొనసాగడమే ఆరోపణలు అదే మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగినా ప్రభుత్వం సదరు నేరస్తులెవరో తెలుసుకునే ప్రయత్నం కూడా చేయకపోవడం అనేకఅనుమానాలకుతావిస్తోంది. మరోవైపు ఈ దయనీయ స్థితి గురించి ఎవరు ప్రశ్నిస్తే వారిని అభివృద్ధి నిరోధకులుగా ముద్రవేయడం, విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ హోదాలో సాక్షాత్తూ ఈ రాష్ట్రగవర్నర్ పర్యటించి విశ్వవిద్యాలయంలో విద్యార్థులు అనేకసమస్యలను ఎదుర్కొంటున్న వైనాన్ని పత్రికలూ, ప్రసార సాధనాల ముందు ప్రస్తావించినప్పుడు కేంద్ర ప్రభుత్వం గవర్నర్ వ్యవస్థద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతుందని ఎదురుదాడి చేయడంతోపాటు గవర్నర్ విజిట్ తర్వాత విద్యార్థులను ప్రశ్నించేహక్కుని ఉక్కుపాదంతో అణిచివేయాలనే నిర్ణయంతీసుకోవడమంటే విద్యార్థులను సైతంప్రభుత్వం రాజకీయ శత్రువులుగా భావిస్తుందనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది.రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో నాణ్యమైన విద్యాబోధనతోపాటు పౌష్టికాహార పంపిణీ,పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి. అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులతోపాటు వసతిగృహాలలో వంటశాలల పని తీరుని మెరుగుపరచాలి. వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యాన్నిపరిరక్షించడానికి అవసరమైన వైద్యసదుపాయాల కల్పన కోసం ఓ ప్రత్యేక వైద్యవ్యవస్థను ఏర్పాటు చేయాలి. లేదా నిర్దిష్ట సూచన లలో ప్రభుత్వ వైద్య వ్యవస్థకైనా అనుసంధానం చేస్తూ నిరంతరం పర్యవేక్షించాలి.అన్నింటికన్నా ముఖ్యంగా ఓ ఐ.పియస్ అధికారి ఎనిమిది సంవత్సరాలపాటు కార్యదర్శిగా ఉన్నప్పుడు ప్రపంచ స్థాయి ఉన్నత విద్యాప్రమాణాలను నెలకొల్పడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాలలో అడవులకే పరిమితమై జీవించే గిరిజన బిడ్డలను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే క్రమంలో మాలావత్ పూర్ణలాంటి అనేకమంది ఆణిముత్యాలను సృష్టించిన ఆదర్శవంతమైన రెసిడెన్షియల్ విద్యాసంస్థల సమాహారంగా కేస్‌స్టడీ కోసం హార్వర్డ్ విశ్వవిద్యాలయ పరిశోధకులను ఆకర్షించిన గురుకులాల వ్యవస్థ ఈ రోజు కనీసం పౌష్టికాహారాన్ని సమకూర్చలేక కనీస పారిశుధ్యాన్ని కొనసాగించలేక పనేషియా హెల్త్ కమాండ్ సెంటర్‌లాంటి నిరంతర ఉచితప్రత్యేక వైద్యవ్యవస్థను కొనసాగించలేక సదరు గురుకులాల విద్యార్థుల అకాలమరణాలకు కారణమవుతుండడానికి కారణాలను ఎలాంటి భేషజాలకు పోకుండా ఆత్మపరిశీలన చేసుకోవాలి. వేలకోట్ల రూపాయల బడ్జెట్‌తో నిర్వహించబడే రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో అడుగడుగునా అవినీతి అనకొండలు విద్యార్థుల కడుపుగొడుతూ తమ కడుపులు నింపుకునే ప్రమాదమున్న నేపథ్యంలో ఫుడ్ ప్రొవిజన్స్ ప్రొక్యూర్‌మెంట్ దగ్గర నుండి కుకింగ్, సానిటేషన్ కాంట్రాక్టర్ల వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ●

# భారత్ జోడోయాత్ర కాంగ్రెస్‌కు కలిసొచ్చేనా?

డా.యం.సురేష్‌బాబు

సామాజిక, సామరస్యాన్ని, రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడానికి కాంగ్రెస్ భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టింది. ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజల బతుకులు చిన్నాభిన్నమైపోయాయి. క్లిష్ట పరిస్థితుల్లో దేశ ప్రజల భద్రతకు భరోసా లేకుండాపోయింది. లౌకిక ప్రజాతంత్ర వాదులు, ప్రజాసంఘాలు ఈ యాత్రలో పాల్గొంటున్నారు. 80 ఏళ్ల క్రితం ఇదే రోజున మహాత్మాగాంధీ నాయకత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించింది. ఐదేళ్ల తర్వాత ఈ ఉద్యమం భారతదేశానికి స్వాతంత్ర్యానికి దారితీసిందని ఆయన అన్నారు. భారతదేశం అంతటా ఐక్యతా సందేశాన్ని వ్యాప్తి చేయడానికి, స్వతంత్ర భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ మొదటి పాన్-ఇండియన్ మార్చ్‌ను గుర్తించ డానికి ఉద్దేశించిన ప్రతిష్టాత్మక యాత్ర. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దీనికి నాయకత్వం వహిస్తున్నారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ ఇది సైద్ధాంతిక యుద్ధం. కాంగ్రెస్ సిద్ధాంతం మాత్రమే దేశాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్తుంది. కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే భారతదేశాన్ని రక్షించగలరు. కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలతో కలిసి బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను ఓడిస్తుంది. ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ పౌర సమాజ సంస్థల ప్రతినిధులతో సంభాషించారు. దాదాపు వందకుపైగా పౌర సమాజ సంస్థలు స్వచ్ఛంద సంస్థలు ఈయాత్రలో పాల్గొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ సెప్టెంబర్ ఏడవ తేదీన శ్రీకారం చుట్టనున్న భారత్‌జోడో యాత్ర కన్యాకుమారిలో మొదలై కశ్మీర్‌లో పూర్తికానుంది. ఇందులో భాగంగా దేశంలోని 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల గుండా ఏకంగా 3,570 కిలోమీటర్ల పొడవునా ఈయాత్ర కొనసాగనుంది. కలిసి నడుద్దాం, దేశాన్ని కలిపి ఉంచుదాం (మిలే కదమ్.. జోడే వతన్) నినాదంతో సుదీర్ఘంగా ఐదు నెలలపాటు ఈ ప్రజా ఉద్యమం ముందుకు కొనసాగుతుంది. ఏకధృవ సామాజిక పోకడ, దేశంలో నెలకొన్న ఆర్థిక అసమానతలు, విద్వేషాలను రూపుమాపేందుకు కాంగ్రెస్ నడుం బిగించింది. కుల,మతాలకతీతంగా దేశ ప్రజానీకం పాదయాత్రలో కదంతొక్కనున్నారు. పాదయాత్రగా కొనసాగే ఈ కార్యక్రమాన్ని స్వాతంత్ర్య భారతంలో అతిపెద్ద ప్రజాస్వామ్య ఉద్యమ స్థాయికి తీసుకెళ్లాలని పార్టీ భావిస్తోంది. తమిళనాడులోని కన్యాకుమారి నుండి పాదయాత్రను మొదలుపెట్టనున్నారు. తర్వాత తిరువనంతపురం, కొచ్చి, నీలాంబర్, మైసూరు, బళ్లారి, రాయచూర్ మీదుగా యాత్రను కొనసాగిస్తారు. షెడ్యూల్‌లో భాగంగా తెలంగాణలోని వికారాబాద్‌లోనూ యాత్ర ఉంటుంది. మహారాష్ట్రలో నాందేడ్, తర్వాత జల్గావ్, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్, రాజస్థాన్‌లోని కోటా పట్టణం తర్వాత దౌసా, అల్వార్‌లో పాదయాత్ర ముందుకు వెళ్లనుంది. ఉత్తరభారతం విషయానికొస్తే ఉత్తరప్రదేశ్‌లోని బులందర్ షహర్, తర్వాత దేశ రాజధాని ఢిల్లీ, అంబాలాలనూ పాదయాత్ర పలకరించనుంది. జమ్మూ పట్టణం, ఆ తర్వాత చివరిగా శ్రీనగర్‌లో పాదయాత్ర పూర్తికానుంది. భౌగోళికంగా నదీజలాలు, కొండలు, అటవీ ప్రాంతం పాదయాత్ర మార్గానికి ఆటంకం కలగకూడదని అవి లేని మార్గాల్లో పాదయాత్ర రూట్‌మ్యాప్‌కు కాంగ్రెస్ నాయకులు తుదిరూపునిచ్చారు. ●

# ఎర్రకోట నుండి చేసిన ప్రతిజ్ఞలు ఏమయ్యాయి?



డాక్టర్. ఏనుగొండ నాగరాజ నాయుడు

మన ప్రధానమంత్రులు ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఎర్రకోటపై నుంచి గత 75 సంవత్సరాలుగా ప్రసంగిస్తూ అనేక వాగ్దానాలు ప్రజలకు ఇస్తున్నారు. నేడు 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మన ప్రధాన మంత్రి రాబోయే 25 సంవత్సరాల్లో చేయవలసిన భవిష్యత్తు కార్యక్రమాన్ని పంచసూత్రపథకం లాగా ప్రజలకు ఐదువాగ్దానాలు చేశారు.2047వ సంవత్సరం నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలి. వలస పాలన మూలాలను తొలగించాలి, దేశ వారసత్వాన్ని కాపాడాలి, ఐక్యత సమగ్రదేశంగా భారత్ ఉండాలి. దేశ పౌరులు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాల తర్వాత ప్రధాని పైవాటిని సాధించాలని కోరుకుంటున్నారంటే ఆశ్చర్యం వేయక పోదు. ఈ ఐదు లక్ష్యాలను సాధించడానికి కూడా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అనేకమంది పోరాడి ప్రాణత్యాగం చేసిన తర్వాతనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.75 సంవత్సరాలు గడిచిపోయాయి. ఒక్కసారి గతాన్ని సింహావలోకనం చేసుకుంటే మొదటి ప్రధానమంత్రిగా పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ ప్రమాణస్వీకారం తర్వాత వలస పాలన దోపిడీ నుంచి పేదరికాన్ని నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వ పర్యవేక్షణలో పంచవర్ష ప్రణాళికలు రూపొందించి శాస్త్ర సాంకేతిక పారిశ్రామిక వ్యవసాయ అభివృద్ధికి పునాదులు వేశారు.ప్రజల జీవన ప్రమాణాల నుంచి జీవన ఉపాధి సౌకర్యాలు కల్పించి ఉత్పాదక, అనుత్పాదక రంగాలను బేరీజు వేసుకొని పెట్టుబడులు పెట్టారు. తద్వారా సామ్యవాద తరహా సమాజాన్ని స్థాపించాలని ప్రయత్నించారు. 1952లో మొదటి పంచవర్షప్రణాళికను ప్రచురించాం. ఇందులో పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇచ్చినా వ్యవసాయరంగాన్ని అభివృద్ధిపరచి 25శాతం ఉత్పత్తులను పెంచాం. శ్రమ సాంద్రత ఉత్పత్తిపద్ధతుల ద్వారానే ఇది సాధ్యమైంది.అయితే కాంగ్రెస్ పెద్దలంతా భూస్వామ్య వారసులే అయినందున రాష్ట్రాలలో గాని దేశంలోగానే కాంగ్రెస్ పాలనే కాబట్టి ఆశించిన మేరకు భూసంస్కరణల అమలు కాలేదు. దున్నేవాడికే భూమి చెందలేదు. రెండో పంచవర్షప్రణాళిక ప్రభుత్వ పర్యవేక్షణలో పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇవ్వడం వలన ప్రైవేట్ రంగాన్ని నియంత్రించడంవలన లైసెన్స్ రాజ్యమనిఆనాడు పాలకులు పేరు తెచ్చుకోవడం జరిగింది.అయినప్పటికీ వ్యవసాయ రంగంలో 20శాతం వృద్ధి పారిశ్రామిక రంగంలో ఏడుశాతం వృద్ధి తద్వారా జాతీయ ఆదాయం నాలుగుశాతం పెరిగి ఆర్థిక వ్యవస్థ ఆశాజనకంగా వృద్ధిలోకి రావడం జరిగింది.అయితే జనాభా రెండు శాతం పెరగడంవలన ఆనాడు ఆ వృద్ధి పేదరికాన్ని నిరుద్యోగాన్ని తొలగించలేకపోయింది.అంతేకాకుండా కాంగ్రెస్ పాలన దేశంఅంతా సాగుతుండగా నియంతృత్వధోరణి వలన దేశంలో ప్రజాస్వామ్యం పరుగులెత్తలేకపోయింది. చివరకు కొత్త కాంగ్రెస్ పాత కాంగ్రెస్‌గా కాంగ్రెస్ చీలిపోయింది. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితిని విధించవలసి వచ్చింది. నూతనంగా దేశవ్యాప్తంగా జనతాపార్టీ ఆవిర్భవించింది.అలా మొదటి మూడుదశాబ్దాలలో అనగా 1950-1980మధ్యకాలంలో జాతీయ ఆదాయం పెరుగుదల రేటు కేవలం 3.5శాతంగాఉండడం వలన ఇలా అతితక్కువగా జాతీయఆదాయ పెరుగుదల రేటుకు హిందూ గ్రోత్‌రేట్ అని నామకరణం చేశారు. పేదరికం నిరుద్యోగం విలయతాండవం చేశాయి.ఆహార ధాన్యాల కొరత ఏర్పడింది.అమెరికా సహాయం కోసం మన రూపాయి విలువను తగ్గించారు. వ్యవసాయరంగంలో హరిత విప్లవాన్ని అమెరికా సహాయంతో యాంత్రీకరణ చేపట్టి భూసంస్కరణలకు తిలోదకాలు ఇచ్చారు.1980-84 మధ్యకాలంలో శ్రీమతి ఇందిరా సోషలిస్ట్ నాయకురాలుగా 20 సూత్రాల ఆర్థిక పేదరిక నిర్మూలన పథకాన్ని చేపట్టి బ్యాంకులను జాతీయకరణచేసి ఏకస్వామ్య పెట్టుబడిదారులను నియంత్రించి దేశ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. 1984లో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్యకు గురికావడం ఆమె తనయుడు రాజీవ్‌గాంధీ1984-89 మధ్యకాలంలో ప్రధానమంత్రిగా పాలన సాగించి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో దేశాభివృద్ధి జరగాలని ప్రయత్నించినప్పటికీ,అప్పటికే అప్పులపాలైన దేశం సరళీకృత ఆర్థిక విధానాన్ని చేపట్టి ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ వాణిజ్య సంస్థ కనుసన్నల్లోకి దేశం పోయింది. 1989లో రాజీవ్ గాంధీ కూడా హత్యకు గురికాబడ్డారు. ఇలా దేశంఅశాంతికి గురైంది. అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయి. తరువాత పివి నరసింహారావు నాయకత్వం, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేసిన ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ సూచనలతో నూతన ఆర్థిక విధానాన్ని దేశాభివృద్ధి వ్యూహంగా రూపొందించారు. ఈ క్రమంలో పేదలు బడుగు బలహీనవర్గాలకు స్వాతంత్ర్యంగానీ సమానత్వం గానీ స్వేచ్ఛగాని అందరినీ కలుపుకొనిపోయే వృద్ధిగాని అనగా అవకాశాలు అందరూ పొందేవిధంగా దేశాభివృద్ధిలేనందు వలన అట్టడుగువర్గాలకు నిరాశే మిగిలింది.వలస పాలన ఛాయలలో ప్రజలు బతకవలసి వచ్చింది.అప్పటి యూపిఏ గవర్నమెంట్ కానీ ఇప్పుడు ఉన్న ఎన్డీయే ప్రభుత్వం కానీ దీనికి బాధ్యులుగా మిగిలారు. 2047 నాటికి మనదేశం అభివృద్ధి చెందిన దేశంగా కావాలనీ ఇప్పుడు మన ప్రధానమంత్రి నిన్నటి ఆగస్టు 15న పిలుపునివ్వడంలో ఆశ్చర్యం లేదు.ఎందుకనగా సరళీకృత ఆర్థిక విధానాల వలన మిలియనీర్ బిలియనీర్లుగా పేదలు నిరుపేదలుగా కులమత విభేదాలతో ప్రజలు ఉంటే దేశం మెరిసిపోతున్నదని ప్రచార ఆర్భాటాలకు 20మిలియన్ డాలర్లు ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. వాస్తవంగా భారతదేశం పేదదేశం కాదు. అలాగే మెరిసిపోతున్న దేశంకాదు. నిరుపేదలు ఉన్నదేశం. జాతీయ ఆదాయం పెరుగుతున్నరేటులోనే ప్రజలకు ఆదాయాలు పెరిగి ఉంటే ఉద్యోగిత పెరిగి ఉండేది.పేదరికం పోయిఉండేది.ప్రపంచంలోనేమో భారత్ అగ్రగామి దేశంగా స్థూలజాతీయ ఉత్పత్తిలో రెండవస్థానంలోఉంది. నూరు దేశాలకు అప్పుకూడా ఇచ్చాం. అనేక రంగాలలో గణనీయంగా ఉత్పత్తులను సాధించాం. ప్రపంచ కుబేరులలో మనవారు చాలామంది తమ స్థానాన్ని పొందగలిగారు. 2000లో మనదేశంలో తొమ్మిదిమంది మాత్రమే బిలియనీర్లు ఉండగా 2022లో 237 మందికి పెరిగారు. బిలియనీర్లసంపద మన పేదలకు పంచితే ఒక్కొక్కరికి మూడు లక్షల ఇరవైవేలు వస్తుందని నిపుణుల అంచనా. ఇలా భారత్ పెద్దల పెన్నిధిగా ఉండి ప్రపంచ పేదలలో ఒకటిబై నాలుగవ వంతు పేదలుమనదేశంలోనేఉన్నారు. 2020లో ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం మన దేశంలో ఒకేఒక్క శాతం జనాభాదగ్గర 43శాతం సంపదఉండగా, 50శాతం జనాభా దగ్గర కేవలం 2.8శాతం మాత్రమే సంపద ఉన్నది. ఆకలి ఎక్కువగా ఉన్న 107దేశాలలో 94వ స్థానంమనది.స్వాతంత్ర్య అమృత మహోత్సవాలు మాత్రం ఘనంగా జరుపుకుంటున్నాం. ఇప్పుడు మరలా మన ప్రధానమంత్రి ఇరవైఐదు సంవత్సరాల లోపు మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఈ అభివృద్ధి వ్యూహం పేదరికం నిరుద్యోగాన్ని నిర్మూలించే దిశగా ఉంటుందా లేక మిలియనీర్లు, బిలియనీర్లు అయ్యే విధంగా ఉం టుందా? ఈ అభివృద్ధి వ్యూహం ఆదాయ అసమానతలను పేదరి కాన్ని, కుల,మత, వివక్షతను ఆకలిని అన్యాయాన్ని తొలగించే విధంగా ఉంటుందా.పెరిగిన సంపద ఏవిధంగా పంపిణీ జరుగు తుందో వేచి చూడాలి. ●

# కుషియారా నదీజలాలపై భారత్-బంగ్లా ఒప్పందం

## సరిహద్దుల్లో 54 నదులున్నాయన్న ప్రధానులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** కుషియారా నదీజలాల పంపిణీ విషయంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య ఒప్పందం కుదిరింది. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ఢిల్లీలోని



హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా సంయుక్తంగా ఆ సమావేశ వివరాలను వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ "భారత్-బంగ్లాదేశ్ మధ్య వాణిజ్యం వేగంగా పెరుగుతోంది. ఐటి, అంతరిక్షం, అణు శక్తి రంగాల్లో మరింత సహకరించుకోవాలని నిర్ణయించుకొన్నాం. విద్యుత్తు పంపిణీ లైన్లలపై చర్చలు జరుగుతున్నాయి. వరదల విపత్తు నిర్వహణలో సహకారం పెంపొందించుకొంటాము. వరదలకు సంబంధించిన రియల్‌టైమ్ డేటాను బంగ్లాదేశ్‌తో పంచుకున్నామని, భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో 54 నదులు ప్రవహిస్తున్నాయి. ఇవి ఇరు దేశాల ప్రజలకు జీవనాధారం. మంగళవారం కుషియారా నదీ జలాలకు సంబంధించి ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది" అని మోడీప్రకటించారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా మాట్లాడుతూ, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ విజయవంతంగా జరుపుకొన్న భారత ప్రభుత్వం, మిత్రులకు అభినందనలు తెలిపారు. బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ ప్రసంగానికి సంబంధించిన పుస్త కాన్ని ప్రధాని మోడీకి ఆమె బహూకరించారు. హసీనా తన పర్యటనలో భాగంగా మంగళవారం రాజ్‌ఘాట్‌లోని బాపూజీ సమాధి వద్దకు వెళ్లి నివాళి అర్పించారు. ఆమెకు రాష్ట్రపతి భవనంలో గౌరవ వందనం సమర్పించారు. అక్కడ ఆమెకు ప్రధాని మోడీ, విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి ఎస్.జైశంకర్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హసీనా మాట్లాడుతూ "భారత్‌ను సందర్శించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. భారత్ మా మిత్రదేశం. ముఖ్యంగా మా బంగ్లాదేశ్‌కు విముక్తి కల్పించడంలో వారి సహకారం ఎన్నటికీ మరువలేనిది. మాకు స్నేహసంబంధాలు ఉన్నాయి. పరస్పరం సహకరించుకొంటాము" అని వివరించారు. ఇరుదేశాలమధ్య 1996లో జరిగిననదీజలాల ఒప్పందం తర్వాత మొదటిసారి కుషియారా నదీజలాలపై ఒప్పందం జరిగింది. తీస్తానదీజలాల పంపిణీ ఒప్పందంపైనా సత్వరమే ముగింపునకు రానున్నట్లు తెలిపారు. దశాబ్దకాలంగా పశ్చిమబెంగాల్‌లో విపక్ష ప్రభుత్వం కారణంగా ఈ ఒప్పందంలో జాప్యం జరుగుతోంది. దక్షిణ అస్సామ్, బంగ్లాదేశ్‌లోని సిల్‌హెత్ డివిజన్‌ప్రాంతాలకు ఎంతో మేలుజరుగుతుందని ఇరుదేశాలప్రధానులు ప్రకటించారు. రెండుదేశాలు సంయుక్తంగా అనేక సమస్యలు పరిష్కరించు కున్నాయని, స్నేహం, పరస్పరసహకారంతోనే ఇవన్నీ పరిష్కారం అయ్యాయన్నారు. మరిన్ని పెండింగ్ అంశాలను కూడా సత్వరమే పరిష్కరించుకోగలమని హసీనా ధీమా వ్యక్తంచేసారు. పెండింగ్‌లో ఉన్న అంశాల్లో తీస్తానదీజలాల ఒప్పందం కూడా ఒకటి ఉంది. ప్రధానిగా మోడీ ఉన్నంతకాలం 54 నదుల జలాల పంపిణీ ఒప్పందం కొనసాగుతుందని అన్నారు. వరదభీభత్సాలను అధిగమించేందుకు రెండుదేశాలు పరస్పర సహకారం తీసుకోవాలని ఆకాంక్షించారు. బంగ్లాదేశ్‌తో వరదలకు సంబంధించి పరస్పరం సహకారం తీసు కుంటున్నట్లు ఆమె తెలిపారు. అంతకుముందు రాష్ట్రపతిభవన్‌లో షేక్ హసీనాకు మర్యాదపూర్వక స్వాగతం లతభించింది. ప్రధానిమోడీ స్వయంగా ఆమెకు సాదర స్వాగతం పలికారు. రెండుదేశాలు పరస్పరం పటిష్టమైన ఆర్థికసంబంధాలు పెంపొందించుకునేందుకు సిద్ధంగా ఉన్నాయని, రెండుదేశాల పౌరుల ప్రాథమిక అవసరాలను పూర్తిస్థాయిలో నెరవేరేదిశగాచర్యలు తీసు కుంటామన్నారు. ద్వైపాక్షిక చర్చల తర్వాత హైదరాబాద్ హౌస్‌లో ప్రధానిమోడీ బంగ్లాదేశ్‌ప్రతినిధి బృందానికి విందు ఇచ్చారు. భారత్ బంగ్లాదేశ్‌లు గంగానదీజలాలపై 30 ఏళ్లపాటు పంచుకునేందుకువీలుగా 1996లో ఒప్పందం జరిగింది. ఆనాటిప్రధాని హెచ్‌డి దేవెగౌడ, ప్రధాని షేక్ హసీనాలే ఈ ఒప్పందంపై సంతకంచేసారు.

# విపక్షాల సమైక్యతపై జోరుపెంచిన నితీష్



## రెండోరోజు కేజ్రీవాల్, సీతారాం ఏచూరిలతో భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** బిజెపియేతర పక్షాలన్నింటినీ ఏకం చేసి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సమైక్యకూటమిగా పోటీకి దించి బిజెపికి చెక్‌పెట్టే లక్ష్యంతో నాలుగురోజుల ఢిల్లీపర్యటనకువెళ్లిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ రెండోరోజు ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్, సిపిఎం కార్యదర్శి సీతారామ్ ఏచూరిలను కలిసి చర్చలు జరిపారు. అనంతరం ఆయన మీడియా ప్రశ్నలకు స్పందిస్తూ తాను ప్రధాన మంత్రిపదవిపై ఆశలతో లేనని, ప్రధాని అభ్యర్థి ఎవరన్నది తర్వాత విపక్షాలన్నీ సమైక్యంగా చర్చించి నిర్ణయిస్తాయని చెప్పారు. ముందు విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడమే తమ లక్ష్యని నితీష్‌కుమార్ చెప్పారు. కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర ప్రాంతీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతో ఉందని, సమైక్యవిపక్షంగా మారాల్సిన అవసరం ఉందని నితీష్‌కుమార్‌చెప్పారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు తన పార్టీ నాయకత్వ పాత్రపోషించేస్థితిలో ఉండాలన్న భావనపై మీడియాకు చెపుతూ సార్వత్రిక ఎన్నికలకు బిజెపికి పోటీగా అన్ని పక్షాలు సమైక్యంగా నిలుస్తాయన్నారు. అలాగే సమాజ్‌వాదిపార్టీ నేత ములాయంసింగ్‌యాదవ్, ఇండియన్‌నేషనల్ లోక్‌దళ్ నేత ఓంప్రకాష్‌చౌతాలను కూడా కలుస్తారు. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాను కూడా నితీష్‌కుమార్ కలుసుకున్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన నితీష్ సిఎంతోపాటు డిప్యూటిసిఎం మనిష్‌సిసోడియాలతో చర్చలుజరిపారు. విద్యా,ఆరోగ్యం, ఆపరేషన్ లోటస్, ఎమ్మెల్యేల కొనుగోళ్లు, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను ఎమ్మెల్యేలకు ప్రలోభాలతో ఎరవేసి కూలదోయడం, నిరుద్యోగం, బిజెపి హయాంలోపెరిగిన అవినీతి వంటివాటిపైనే చర్చలుజరిగినట్లు కేజ్రీవాల్ తెలిపారు. అలాగే విపక్షకూటమిలో కాంగ్రెస్, వామపక్షాలను కూడా కలుపుకునే కూటమి ఏర్పాటవుతుందని స్పష్టంచేసారు. ఆమ్ ఆద్మీపార్టీ, మమతా బెనర్జీ టిఎంసి, తెలంగాణ సిఎం కెసిఆర్ టిఆర్‌ఎస్‌పార్టీలు కాంగ్రెస్ పార్టీని చేర్చుకోవడంపై పూర్తి సానుకూలతతో లేనట్లు తెలుస్తోంది. దీనిపై నితీష్‌కుమార్ స్పష్టత ఇస్తూ విపక్షాల ఐక్యత ముఖ్యమని కాంగ్రెస్, వామపక్షాలతోకూడిన విపక్ష కూటమి ఏర్పాటు తథ్యమని అన్నారు. బిజెపియేతర కూటమి ఏర్పాటులో కాంగ్రెస్, వామపక్షాలు తప్పనిసరిగా ఉంటాయని జెడియు ప్రతినిధి కెసి త్యాగి చెప్పారు. ఢిల్లీలో విపక్షనేతలనుకలిసిన తర్వాత నితీష్‌కుమార్‌మాట్లాడుతూ చిన్నప్పటినుంచి సిపిఎంతో తనకు సుదీర్ఘ అనుబంధం ఉందని, తాను ఢిల్లీకి వచ్చినపుడల్లా సిపిఎం కార్యాలయానికి వచ్చేవాడినని తెలిపారు. మళ్లీ అందరం కలిసామని, వామపక్షాలు వివిధ రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్‌ను ఏకంచేయడంపైనే మా దృష్టి అంతా ఉందని మనంతా కలిస్తే అదే పెద్ద సంచలనం అవుతుందని నితీష్ అన్నారు. విపక్ష పార్టీలు కలిసికట్టుగా దేశాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షిస్తాయని తొలుత విపక్షాలను ఏకతాటిపైకి తేవడమే మా అజెండా అని ప్రధాని అభ్యర్థిని నిర్ణయించడం ఇప్పటిక కర్తవ్యం కాదని, సమయం వచ్చినపుడు ప్రధాని అభ్యర్థి ఎవరనేది నిర్ణయిస్తామని సీతారాం ఏచూరి తెలిపారు. ఢిల్లీపర్యటనలోనే జెడిఎస్ నేత హెచ్‌డికుమారస్వామిని కూడా నితీష్‌కలుకుంటారు. మాజీ ప్రధాని దేవెగౌడ ఇతర ప్రముఖ నేతలందరితోను భేటీ అయి ప్రస్తుత రాజకీయ వాతావరణంపై కీలక చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ సిఎం కెసిఆర్ నితీష్‌ను కలిసి ప్రతిపక్షాల ఐక్యతపై మంతనాలు జరిపారు. మరో రెండురోజులపాటు ఢిల్లీలోనే ఉండి ఎన్‌సిపి, సమాజ్‌వాదిపార్టీ ఇతర రాజకీయ పార్టీల నేతలందరితోను కలిసి చర్చలుజరిపేందుకు నితీష్‌కుమార్‌నిర్ణయించారు.



# వరంగల్‌కు యునెస్కో గుర్తింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థయునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్ జాబితాలో వరంగల్‌నగరానికి స్థానం లభించిందిజ. గత ఏడాదే ఓరుగల్లు రామప్ప గుడికి యునెస్కో వారసత్వ కట్టడంగా గుర్తింపు లభించడం తెలిసిందే. ఏడాది వ్యవధిలోమరోసారి యునెస్కోగుర్తింపు వరంగల్ జిల్లాకు రావడం విశేషం. దీనిపై గ్రేట్‌న్యూస్ అంటూ కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. తెలంగాణలోని వరంగల్‌నగరం కూడా యునెస్కో గ్లోబల్ నెట్‌వర్క్ ఆఫ్ లెర్నింగ్ సిటీస్ జాబితాలో చోటుదక్కించుకుందని తెలిపారు. వరంగల్‌ప్రజలకు, తెలంగాణకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఇది ప్రధాని మోడీ ఘనత అని తెలంగాణ బిజెపి ప్రచారం చేసుకుంటుంటే గుర్తింపుకోసం కృషిచేసిన సిఎం, మంత్రి కెటిఆర్‌కు ధన్యవాదాలు అంటూ తెలంగాణ మంత్రి స్పందించారు.

# కొత్త ప్రధానిగా లిజ్‌ట్రస్‌ను నియమించిన క్వీన్ ఎలిజబెత్

**లండన్, సెప్టెంబరు 6:** బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్-2 మంగళవారం కన్సర్వేటివ్ పార్టీ నాయకురాలు లిజ్‌ట్రస్‌ను బ్రిటన్ కొత్త ప్రధానమంత్రిగా అధికారికంగా నియమించారు. ఆమె దేశ మూడో మహిళా ప్రధానమంత్రి అయ్యారు. స్కాట్‌లాండ్‌లోని అబెర్‌డీన్‌షైర్‌లో ఉన్న బల్మోరల్ కా య్జల్ నివాసంలో ఉన్న క్వీన్‌ను కలుసుకునేందుకు లిజ్‌ట్రస్



వెళ్లారు. ఆ సందర్భంగా దేశంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కన్సర్వేటివ్ పార్టీ నాయకురాలు లిజ్‌ట్రస్‌ను క్వీన్ ఎలిజబెత్ ఆదేశించారు. అంతకుముందు వైదొలగుతున్న ప్రధానమంత్రి బోరిస్ జాన్సన్ క్వీన్‌కు తన రాజీనామాను సమర్పించారు. ప్రస్తుతం క్వీన్ ఎలిజబెత్ వార్షిక సెలవులు గడిపేందుకు అబెర్డీన్‌షైర్‌లో ఉన్నారు. క్వీన్‌తో అధికారికంగా ప్రధానిగా నియమితులయ్యాక లిజ్‌ట్రస్ (47) ప్రధానిగా తన ప్రారంభ ఉపన్యాసం ఇచ్చేందుకు లండన్‌లోని 10 డౌనింగ్ స్ట్రీట్‌కు వెంటనే విమానంలో బయలుదేరారు. ఇదిలా ఉండగా మాజీ చాన్సలర్ రిషిసునక్‌ను సోమవారం 21వేలపైచిలుకు ఓట్లతో ఓడించి బ్రిటన్ కొత్త ప్రధాని అయ్యారు. అయితే తాను కొద్దిమందితో ఏర్పాటు చేసుకున్న కేబినెట్‌లో భారతీయ మూలాలున్న ఎంపి అటార్నీ జనరల్ సుయెల్ల బ్రవెర్మన్ ఒక్కరే ఉండే అవకాశం ఉంది. అలాగే సోమవారం హోమ్‌మంత్రి పదవికి రాజీనామా చేసిన ప్రీతిపటేల్ స్థానంలో బ్రవెర్మన్‌కు పదోన్నతి కల్పించే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. తాను లిజ్‌ట్రస్ మంత్రివర్గంలో అవకాశం వచ్చినప్పటికీ అంగీకరించలేనని మాజీ ఆర్థికమంత్రి రిషీ సునక్ సూచనప్రాయంగా తెలిపారు. ట్రస్‌తో హోరాహోరీ పోరాడి ఓడినందుకు గర్వంగానే ఉందన్నారు. మిగతా కొత్త మంత్రుల్లో జాన్సన్ మంత్రివర్గంలో వాణిజ్యమంత్రిగా సేవలందించిన క్వాసీ క్వార్టెంగ్ ఆర్థిక మంత్రిగాను, విద్యాశాఖమంత్రిగా విధులు నిర్వర్తించిన జేమ్స్ క్లెవర్లీ ట్రస్ కేబినెట్‌లో విదేశాంగ మంత్రిగా పదోన్నతి పొందనున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 4416 మృతులు 22

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,44,64,284

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 4416 కేసులు నమోదయ్యాయి. 22మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,64,284కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,86,496మంది కోలుకోగా 49,758మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,030కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,05,403కి చేరగా, 79,48,974మంది వరకు కోలుకున్నారు. 1,48,267మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,62,566కి చేరింది. అందులో 66,81,623మంది కోలుకున్నారు. 70,859మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,55,230కి చేరింది. అందులో 40,10,109మంది కోలుకున్నారు. 40,249మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,71,030కి చేరింది. అందులో 35,28,004మంది కోలుకున్నారు. 38,036మంది మరణించారు.

# గుండెపోటుతో బిజెపి ఎమ్మెల్యే మృతి



**లక్నో, సెప్టెంబరు 6:** ఉత్తరప్రదేశ్ బిజెపి ఎమ్మెల్యే అరవింద్ గిరి హఠాన్మరణం చెందారు. మంగళవారం ఉదయం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన లఖింపూర్ ఖేరి జిల్లాల గోలా గోకరన్ నాథ్ నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలు పొందారు. సం బంధిత వర్గాలు చెప్పిన వివరాల ప్రకారం చికిత్స కోసం లక్నో తీసుకెళ్లే క్రమంలో సీతాపూర్ సమీపంలో అరవింద్ గిరి మృతి దురదృష్టకరం అని విచారం వ్యక్తం చేశారు. కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యం చేకూర్చాలని ప్రార్థించారు.



# చైనాలో భారీ భూకంపం

**చైనా, సెప్టెంబరు 6:** భారీ భూపంకం చైనాను అతలాకుతలం చేసింది. పదుల సంఖ్యలో ప్రజలు మృతి చెందారు. అటు అఫ్ఘాన్‌లో, ఇటు పాకిస్థాన్‌లోని పలు ప్రకంపనలు వచ్చినట్లు సమాచారం. ఒకేసారి మూడు చోట్ల భారీ భూప్రకంపనలు ప్రజలకు వెన్నులో వణుకు పుట్టించాయి. భూకంప ధాటికి చైనాలోని సిచువాన్ రాష్ట్రం విలవిలలాడింది. ఈ భూకంపం కారణంగా 50 మందికిపైగా మృతి చెందినట్లు చైనా అధికార పత్రిక తెలిపింది. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. భూకంపం సంభవించిన ప్రాంతానికి సుమారు 226 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిచువాన్ ప్రావిన్సు రాజధాని చెంగ్డులోనూ భూమి కంపించింది. దీని తీవ్రత 6.8గా నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. 16 కిలోమీర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు చైనా భూకంప నెట్ వర్క్ కేంద్రం తెలిపింది. భూకంప ఫోటోలు, విడియోలు నెట్టింట్లో వైరల్‌గా మారాయి. టిబెట్‌ను ఆనుకుని ఉన్న ఈ ప్రాంతంలో తరచూ ఇలాంటి భూకంపాలు సంభవిస్తాయని అక్కడి ప్రజలు తెలిపారు. ఇక్కడే యురేసిన్, ఇండియన్ టెక్టానిక్ పలకలు కలుసుకుంటాయి. అప్పుడప్పుడు చాలా బలంగా ఢీకొంటాయి. అందుకే ఈ ప్రాంతంలో ఎక్కువగా భూకంపాలు సంభవిస్తాయి. ఇదే ప్రావిన్సులో 2008లో కూడా 8.2 తీవ్రతతో భారీ భూపంకం వచ్చింది.

# అత్తమామలపై పోలీస్ కోడలు దాడి



## మామపై ఆగ్రహంతో పిడిగుద్దులు

## కేసునమోదుచేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** కుటుంబకలహాలపరంగా అత్తకోడళ్లు, అత్తమామలతో వేగలేక కోడలు పోలీసు కేసులువరకూ వెళ్లడం సహజమైనపరిణామమే. కౌన్సెలింగ్‌చేసి సర్దుకుపోవాలని అర్థంచేసుకుని జీవించాలని చెపుతారు. ఢిల్లీలో ఇందుకు విరుద్ధమైన సంఘటన నమోదయింది. సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఒక యువతి తన అత్తమామలకు చుక్కలుచూపించింది. తన సొంత అత్తమామలను దూషించడమేకాకుండా ఏకంగా వాళ లెంపలు వాయించింది. తన మామపై ఆగ్రహంతో ఊగిపోయింది. పెద్దవాడనికూడా చూడకుండా మావయ్యపై పిడిగుద్దులు కురిపించింది. ఢిల్లీలోని లక్ష్మీనగర్‌లోని వారి ఇంటికి ఆదివారం తన తల్లితోకలిసి వెళింది. వాగ్వాదానికి దిగి తర్వాత కోడలు మావయ్యపై దాడిచేసింది. పదేపదే కొట్టింది. తన అత్తమామలను దూషించింది. దాడిచేసేముందు పోలీసు కోడలు ఆమెతల్లి ఆయనతో తీవ్రంగా ఘర్షణ పడ్డారు. వెంటనే ఇద్దరూ కలిసి ఒకరితర్వాత ఒకరు ఆతనిని కొట్టారు. దాడిలో ఆమె తల్లికూడా ఆమెకు సాయం చేసింది. ఇదంతా మరొక పోలీస్ అధికారి సమక్షంలోనే జరిగింది. ఆయన వారించినా పట్టించుకోకుండా దాడికి పాల్పడ్డారు. డిఫెన్స్‌కాలనీలో ఎస్‌ఐగా చేస్తున్న ఈ యువతిక అత్తమామలతో గొడవులున్నాయి. కోర్టువరకూ కూడా వెళ్లింది. ఇంతలోనే ఇంట్లో తన మావయ్యపై విరుచుకుపడ్డారు. దాడికి గురైన అత్తమామలు పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదులుచేసారు. తన కోడలు పోలీస్ అధికారంతో తమపై జులుంచేస్తోందని, రెండేళ్లుగా తమ కుటుంబాన్ని వేధిస్తోందని వెల్లడించారు. మరోవైపు ఎస్‌ఐ అత్తమామలను కొడుతున్న విడియోసోషల్‌మీడియాకెక్కింది. దీనితో ఆమెపై 323, 427 ఐపిసి సెక్షన్లకింద కేసునమోదుచేసారు. విచారణచేస్తున్నట్లు కూడా ఢిల్లీపోలీసులు తెలిపారు.

# ఇండోపసిఫిక్ దేశాల్లో రక్షణ భాగస్వామ్యం మరింత పటిష్టం

## మంగోలియా పర్యటనలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్

**ఉలాన్‌బతార్, సెప్టెంబరు 6:** భారత్, మంగోలియా దేశాల మధ్య భాగస్వామ్యం మరింత దృఢపడేందుకు ఆ దేశ అగ్రనాయకత్వాన్ని కలిసి చర్చలు జరిపేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం ఆ దేశానికి చేరుకున్నారు. అలజడులు ఉన్న ప్రాంతాలలో భౌగోళిక రాజకీయాలకు సంబంధించి ఇరు దేశాల రక్షణను మరింత విస్తరించే ఉద్దేశంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ అయిదు రోజుల పర్యటనలో భాగంగా మంగోలియా, జపాన్ దేశాలలో పర్యటిస్తారు. మంగోలియాలో సెప్టెంబరు 7 వరకు ఆయన పర్యటన ఉంటుందన్నారు. తూర్పు ఆసియా దేశాన్ని పర్యటిస్తున్న భారత మొదటి రక్షణ మంత్రి రాజ్‌నాథ్. మంగోలియాలోని ఉలాన్‌బతార్‌లో దేశాధ్యక్షుడు హెచ్.ఇ.యు ఖురేల్‌సుఖ్‌ను కలవడం సంతోషయదాయకమని రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. 2018లో ఖురేల్‌సుఖ్‌ను కలిసానని అప్పుడు ఆయన మంగోలియా ప్రధానిగా ఉన్నారని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మంగోలియాతో భాగస్వామ్య చర్చలు పూర్తిస్థాయిలో జరిగినట్లు రాజ్‌నాథ్ ట్విటర్‌లో చెప్పారు. మంగోలియా పార్లమెంట్ స్పీకర్ ఝున్‌దన్‌షతార్‌ను కలవడం ఆనందంగా ఉందన్నారు. బుద్ధిజాన్ని ప్రోత్సహిస్తున్న తీరు ప్రశంసనీయమంటూ రాజ్‌నాథ్ మరో ట్వీట్‌లో అన్నారు. భారత్, మంగోలియా రక్షణ సహకారానికి సంబంధించి షైకన్‌బాయార్ గర్షడ్‌తో



త్వరలో పూర్తిస్థాయిలో దౌత్యపరమైన చర్చలు జరుపుతామన్నారు. రక్షణమంత్రి హోదాలో మొదటిసారి మంగోలియాకు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ దేశం ఘనంగా స్వాగతించిందన్నారు. మంగోలియా ఉలాన్‌బతార్‌లోని భారత రాయబార కార్యాలయంలో షైకన్‌బాయర్‌తో సమావేశమైనట్లు వెల్లడించారు. రాజ్‌నాథ్ మంగోలియా నుండి రెండు రోజుల పర్యటనకు జపాన్ వెళ్లనున్నారు. దౌత్యపరమైన చర్చలకు ఆ దేశంలో సెప్టెంబరు 8 నుండి 9 తేదీలలో ఆ దేశ నాయకులతో సమావేశమవుతారన్నారు. ఇండియా, జపాన్ సమ్మిత్‌లో పాల్గొనేందుకు జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడా అయిదు నెలల క్రితం భారత్‌కు వచ్చారు. ఈ పర్యటనలతో భారత్ మంగోలియా దేశాల రక్షణ ఒప్పందాలకు సంబంధించి మరింత ముందుకు సాగేందుకు దోహదపడతాన్నారు. రెండు ప్రజాస్వామ్య దేశాలు శాంతి, సామరస్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఉన్నట్లు రక్షమంత్రి స్పష్టం చేశారు. రక్షణకు సంబంధించి మంగోలియా, భారత్ దేశాల భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుందన్నారు. సైనిక సామర్థ్యం పెంచుకునేందుకు సైనిక శిక్షణ కార్యక్రమాలను ఇరుదేశాలు కలిసి నిర్వహించాలను కుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా దౌత్యపరమైన సంబంధాలను మరింత విస్తరించుకునేందుకు ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు.

# మానవాళిని భయపెడుతున్న మహమ్మారి కరోనా

## ప్రపంచంలో 61.09 కోట్లకు చేరిన వైరస్ రోగులు

## 65.05 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, సెప్టెంబరు 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 78.374 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 835 మంది చనిపోతున్నారు. ప్రపంచంలో మంగళవారం నాటికి 61.09 కోట్లమందికిపైగా కరోనాబాధితులుంటే వారిలో 65.05 లక్షలమంది చనిపోయారు. మరో 42,090 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.84కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.59 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.24 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 19.05 లక్షలమంది చనిపోయారు. మరో 9080 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.61 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.47 కోట్లకుపైగా కరోనాకేసులుంటే వారిలో 15.26 లక్షలమంది చనిపోయారు. 9012 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.19 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 18.52 కోట్లకుపైగా నమోదుకాగా 14.70 లక్షలమంది చనిపోయారు. మరో 12,425 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 17.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 61.63 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.37 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.26 లక్షలమంది చనిపోయారు. మరో 10,414మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ అభ్యర్థుల్లో ఘర్షణలు

## కర్రలు, రాళ్లతో ఒకరిపై ఒకరు దాడులు



**భోపాల్, సెప్టెంబరు 6:** మధ్యప్రదేశ్‌లోని మోరెనా జిల్లాలోని స్టేడియం రణరంగంగా మారిపోయింది ఆర్మీ ఎంపికకోసం వచ్చిన అభ్యర్థులు కర్రలు, రాడ్లు, ఇతర ఆయుధాలు చేతపట్టి రెండుగ్రూపులుగా విడిపోయి ఒకరిపై ఒకరు దాడులుచేసుకున్నారు. దేశ సాయుధదళాల్లోకి ఎంపికకోసం ఆర్మీ అధికారులు నిర్వహించ తలపెట్టిన ర్యాలీ మొత్తం ఇపుడు రెండుగ్రూపుల యుద్ధంగా మారిపోయింది. ఒక గ్రూపులోని యువకులు మరోగ్రూపు యువకులను వెంటాడుతున్నట్లు విడియోలు బైటకు వచ్చాయి. రాళ్లు రువ్వారు. పొడవాటి కర్రలు చేతబట్టి ఒకరినొకరు వెంటాడుకోవడం కనిపించింది. ఒకరిపై ఒకరు కర్రలతో దాడులకు ప్రయత్నించారు. శిథిలావస్థకు చేరిన ఈస్టేడియంలో ఒకప్రాంతంనుంచి తుపాకుల మోత కూడా వినిపించిందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. స్థానిక పోలీసులు ఇందుకు సంబంధించి కేసులునమోదుచేసారు. కనీసం నలుగురు ఆర్మీ అభ్యర్థులకు తీవ్ర గాయాలయ్యాయి. పరుగుపోటీపై నెలకొన్న వివాదంవల్లనే భీమ్‌రావ్ అంబేద్కర్‌స్టేడియంలో ఈ వివాదం చోటుచేసుకుంది. నలుగురు యువకులను ఈకేసులో ఇప్పటివరకూ అరెస్టుచేసారు.

అభ్యర్థులు అగ్నిపథ్ మిలిటరీ నియామకాల స్కీంకోసం సిద్ధం అవుతున్నారు. జూన్‌నెలలోనే ఈ నియామకాల ర్యాలీ ప్రారంభించారు. ఈ స్కీం కిందనే 17 నుంచి 21 ఏళ్లలోపువారిని నియమించుకుంటారు.

నాలుగేళ్ల కాలానికి ముందు నియమించిన వీరిని అవసరమైన మేరకు వీరిలో 25శాతం మందిని మిలిటరీలోని వివిధ విభాగాలకు తీసుకుంటారు. కాగా భోపాల్‌లోజరిగిన ఈ భారీ ర్యాలీకి పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరు అయ్యారు.



# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు వీసి సన్మానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు6, ప్రభాతవార్త:** యూనివర్సిటీ నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఐదుగురు అధ్యాపకులకు మంగళవారం వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ సన్మానించారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి అవార్డు అందుకున్న ఆచార్య ఎల్.ఉదయకుమార్, డాక్టర్ వి.తులసీదాస్, డాక్టర్ ఎ.అమృతవల్లి, డాక్టర్ సంధ్యాకోల్. డాక్టర్ పి.వి.కృష్ణలు వీసిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ అధ్యాపకులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో టీచర్, స్టూడెంట్ రోల్ యూనివర్సిటీతో పోల్చితే చాలా డిఫరెంట్‌గా ఉంటుందన్నారు. యూనివర్సిటీ స్థాయిలో మాత్రం ఇన్నోవేటివ్ రీసెర్చ్‌కి అవకాశం ఉంటుందని, ఒక్కోసారి స్పెషలైజేషన్ ప్రకారం ఫలితాలు సాధించాలన్నారు. అలాగే కొన్ని సందర్భాల్లో స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్నారు. టీచర్, స్టూడెంట్ సంబంధాలు వెస్ట్రన్ కంట్రీస్‌తో పోలిస్తే మన దేశంలో చాలా స్వతంత్రంగా ఉంటాయని, క్లోస్ అసోసియేషన్ ఉండదని, మన దేశంలో తరతరాలుగా టీచర్‌లను రోల్‌మోడల్‌గా బావిస్తారని గుర్తుచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం లాంటి వారు సమాజంలో ఉన్న సమస్యలను అర్థం చేసుకుని వారి టాలెంట్‌తో సమాజానికి ఉపయోగపడ్డారని అన్నారు. వర్సిటీ నుంచి ఐదుగురు రాష్ట్రస్థాయి అవార్డులు అ ందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మన అధ్యాపకులు మంచి ప్రతిభా వంతులను కొనియాడారు. వర్సిటీ అబివృద్ధిలో వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇన్నోవేటివ్ పరిశోధనలు చేసి పేటెంట్ హక్కులు పొందుతున్నారని భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర బండి కరుణ, ప్రిన్సిపాల్స్ గంగాధర్, ప్రమీళారాణి, శ్రీనివాసరెడ్డి, సిద్దయ్య, ఓఎస్‌డి సునీత, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, నూటా అధ్యక్షుడు సింహాచలం, ఉపాధ్యక్షుడు బ్రహ్మాజీరావు, కార్యదర్శి స్వామి, కోశాధికారి త్రిమూర్తిరావు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం ఆచార్య ఎల్.ఉదయకుమార్, డాక్టర్ వి. తులసీదాస్, డాక్టర్ ఎ.అమృతవల్లి, డాక్టర్ సంధ్యాకోల్‌లను వీసి సన్మానించారు.

## సిఎంకు వినాయక దారు శిల్పం బహూకరణ



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నెల్లూరుజిల్లా పర్యటన ముగించుకొని తిరుగుపయనంలో రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తీశ్వ రాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇక్కడ ప్రసిద్ధమైన వినాయక దారుశిల్పాన్ని బహూకరించారు. మంగళవారం నెల్లూరుజిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గంలోని మేకపాటి గౌతం రెడ్డి సంగం బ్యారేజ్‌ను ప్రారంభించటానికి వచ్చి తిరుగుపయనంలో రేణిగుంట విమానాశ్రయంకు వచ్చారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కలసినారు. ఆయన గురించి విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్థానిక శాసనసభ్యుడు బియ్యాపు మధుసూధనరెడ్డి ముఖ్యమంత్రికి బోర్డు చైర్మెన్ గురించి పరిచయం చేసారు. ఈ సందర్భంగా బోర్డు ఏర్పాటుకు సంబంధించి ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి సిఎంకు వివరిస్తూ మనంనియమించిన బోర్డు సమర్థవంతంగా పని చేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా సిఎం శ్రీనివాసులును పార్టీ ఎలా ఉందని ప్రశ్నించారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు సజావుగా విజయవంతంగా జరగాలని కోరుకున్నట్లు వివరించారు. దారుశిల్పంతో పాటు స్వామి అమ్మవార్ల చిత్రపటాలు తీర్థ ప్రసాదాలను అందించారు.

## అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగలు పట్టివేత



**టెక్కలి (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** ఒరిస్సా ప్రాంతం నుంచి అక్రమంగా విశాఖకు తరలిస్తున్న ఎర్రచందనం దుంగల్ని టెక్కలి పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఉదయం ఒరిస్సా ప్రాంతానికి చెందిన కొంత మంది పోలీస్ ఉన్నతాధికారులకు ఎపి 26యు 7754 నెంబరు గల ఐచర్ వ్యాన్‌లో తౌడు బస్తాల కింద అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో పాతపట్నం పోలీసులు వ్యాన్‌ను వెంబడించినా చిక్కకపోవడంతో టెక్కలి పోలీసులకు సమాచారం అందించినట్లు సమాచారం. దీంతో టెక్కలి సిఐ సూర్య చంద్రమౌళి, ఎస్సై సిహెచ్.హరికృష్ణ సిబ్బందితో కాపు కాసి జాతీయ రహదారి ఎన్ఆర్‌ఎల్ బంకు దగ్గర వ్యాన్‌ను వాహన యజమాని కొండూరు విజయ్ (తిరుపతి) డ్రైవర్ పోలి రామ్మోహన్, నెల్లూరు జిల్లా వెంకటగిరి వాసులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## గజవాహనంపై అలరించిన వరసిద్ధుడు

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి సిద్ధి, బుద్ధి సమేత గణనాథుడు గజవాహనం(ఏనుగు)పై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఈనెల 1 నుండి జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గజవాహనసేవను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం వన్నియర్ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఉభయదారులు ఉదయం వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకపూజలతో ధూపదీపనైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి రాత్రి అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చస్వాముల పూజలందుకున్న సిద్ధి, బుద్ధి సమేత గణనాథుడు రంగు రంగుల విద్యుద్దీపాలు, వివిధ రకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన గజవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయహస్తం అందించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎం.వి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఆలయ అధికారులు, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ముక్కచెక్కలు చేశాక భారత్ జోడో అంటూ కాలి నడకా?

**విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త** కాంగ్రెస్‌ను ముక్కలు చెక్కలు చేసి దేశాన్ని కలుపుతామంటూ భారత్ జోడో పేరుతో బయలుదేరుతున్న రాహుల్ గాంధీ పాదముద్రలు కేవలం 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను మాత్రమే తాకుతాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ట్విట్టర్ వేదికగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కాలినడక భారత్ జోడో పేరిట బుధవారం నుంచి మొదలవుతోందన్నారు. మొత్తం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటే ఈ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కనీసం సగం ప్రాంతాల జోలిక పోకుండా దేశ చిత్రపట ంలో నిట్టనిలువుగా నడిచిపోవడం ఎవరిని ఉద్ధరించడానికో ? ఆయన ప్రశ్నించారు. ఈ ప్రశ్న సగటు కాంగ్రెస్ కార్యకర్తను పీడిస్తోందన్నారు. పూర్వపు కాంగ్రెస్ కంచుకోటలు ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లోని రెండు పట్టణాలు ఆలూరు, వికారాబాద్ మీదుగానే రాహుల్ నేతృత్వంలోని పాదయాత్రికుల బృందం నడుచుకుంటూ పోతుందన్నారు. రాహుల్‌గాంధీ కిందటిపార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన వాయినాడ్ ఉన్న కేరళలో, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగే కర్నాటకలో ఎక్కువ ప్రాంతాలు మీదుగా రాహుల్ గాంధీ జోడో యాత్ర శరవేగంతో సాగుతుందన్నారు. దక్షిణాదిలో తోకపార్టీగా ఉన్న తమిళనాడు, తెలంగాణాలో నామమాత్రపు పార్టీగా, అసలు కాలుమోపే చోటే లేని ఆంధ్రప్రదేశ్‌కు కాంగ్రెస్ నీళ్లు వదిలేకోబట్టే రాహుల్ యా త్ర రూట్ మ్యాప్ ఇలా ఉందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ కోటలు కూలే ్చసిన ఇతర పార్టీల నాయకులు, సివిల సొసైటీ నాయకులు

**రాహుల్ గాంధీ యాత్ర ఎవరిని ఉద్ధరించడానికో**
**ఎంపి విజయసాయిరెడ్డి**

కాళ్లావేళ్లా పడుతూ రాహుల్ పాదయాత్ర మొదలెట్టడం పెద్ద విషాదమన్నారు. మిల్లే కదమ్, జుడే వతన్ (కలిసి నడుద్దాం, ఈనేలన కలుపుదాం) అనే ట్యాగ్ లైన్ భారతజోడో యాత్ర డొల్లతనాన్ని వెల్లడిస్తోందన్నారు. కాంగ్రెస్ నుంచి బయటకు పోయేలా చేసిన బలమూన ప్రాంతీయ నేతల నాయకత్వన జోరుగా నడుస్తున్న కాంగ్రెస్ పార్టీలతో మాట్లాడడం చేతకాదు రాహుల్‌కిని ఆయన ఆరోపించారు. విడిపోని భారత్ భూభాగాలను కలపడం ఆయనకెలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ఇదంతా కాంగ్రెస్ పార్టీలోని ఆలోచనారాహిత్యానికి అద్దంపడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించాక తల్లి వంటి కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టి తల్లికొడుకులు చిందరవందర చేశారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంటించిన మంటలు కాంగ్రెస్ పతనానికి దారితీశాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ కలలో కూడా గెలవలేని పరిస్థితులను పార్టీ హైకమాండ్ పేరుతో సృష్టించిందన్నారు. విభజిత ఏపీలో కాంగ్రెస్ చచ్చిపోయిందని, తెలంగాణాలో కొన ఊపిరితో కాళ్తూ చేతులు కొట్టుకుంటోందన్నారు. కాంగ్రెస్ కనీసం వందసీట్లను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు లేకుండా సోనియా, రాహుల్‌గాంధీ చేసుకున్నారని ఆయన దుయ్యబట్టారు. ఆంధ్రరాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో నూతన శకం 1,26,622.23 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండల ఆమోదించిందన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఎలక్ట్రిక్ వాహనాలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు చెందిన పలు పెటు ్టబడుల ప్రతిపాదలనకు సీఎం జగన్ అధ్యక్షతన ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిందని ఆయన తెలియజేశారు. దీనివల్ల రాష్ట్రంలో 36,380 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. సీఎం జగన్ నేతృత్వంలో రాష్ట ్రంలో సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో దూసుకుపోతోందని ఆయన చెప్పారు.

# శరవేగంగా దసరా ఉత్సవాల పనులు

### 20 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో ఆన్‌లైన్ సేవలు
### 20 గంటల దర్శనభాగ్యం, వికలాంగులు, వృద్ధులకు
### 2 స్లాట్స్‌లో దర్శనాలు- మంత్రి కొట్టు సత్యనారాయణ



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది జరగబోయే దసరా ఉత్సవాలకు సంబంధించి కీలక సమావేశం మంగళవారం విజయవాడ జమ్మిచెట్లు సెంటర్లోని దేవదాయ ధర్మాదాయ శాఖ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలోపాల్గొన్న డిప్యూటి సిఎం, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూదుర్గమ్మ ఆలయంలో ఈ నెలలో జరగబోయే దసరా ఉత్సవ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున ్నట్లు వెల్లడించారు. రద్దీని తగ్గించడానికి విఐపిలకు 5, వికలాంగులు, వృద్ధులకు 2 స్లాట్లు కేటాయించామన్నారు. సామాన్య భక్తులు దుర్గమ్మను 20 గంటలపాటు దర్శనం చేసుకునే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉదయం 3 నుండి రాత్రి 12 వరకు సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి, గవర్నర్, ఛీఫ్ జస్టిస్‌లకు మాత్రమే అంతరాలయ దర్శనం వుంటుందన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా విఐపిలకు, వికలాంగులకు, వృద్ధులకు టైంస్లాట్ల ద్వారా దర్శనం చేసుకోడానికి వీలుగా కొత్తసాఫ్ట్‌వేర్ రూపొందించామన్నారు. విఐపిలకు ఉదయం 3 నుండి 5 వరకు, 6 నుండి 8 వరకు, 10 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2 నుండి 4 వరకు, రాత్రి 8 నుండి 10 వరకు 5 సాట్లు కేటాయించామన్నారు. ఈ రెండు గంటల స్లాట్‌లలో 2 వేల చొప్పున విఐపి టికెట్లు రు.500లకు జారి చేస్తామనారు. ఈ టికెట్లను 600 విఐపిలకు, మిగిలిన 1400 సాధారణ భక్తులకు ఆన్‌లైన్‌లో అందుబాటులో వుంచుతామన్నారు. దివ్యాంగులు, వృద్దుల కోసం ఉదయం 9 నుండి రాత్రి 10 గంటల వరకు ఒకస్లాట్, సాయంత్రం 5 నుండి 6 వరకు ఒకస్లాట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపి, చైర్మన్లు సిఫారసు లేఖ ఇస్తే వాటి ద్వారా రు.500 టికెట్లు దర్శనం వుంటుందని, ఒక సిఫారసు లేఖ ద్వారా 6 గురికి మాత్రమే అవకాశముంటుందన్నారు. ఈ దసరా ఉత్సవాల్లో రోజుకు 70 వేల మంది చొప్పున భక్తులు వస్తారని అంచనాలు రూపొందించుకునా ్నమన్నారు. మూలా నక్షత్రం రోజున రెండు లక్షల మంది వస్తారన్నారు. మూల నక్షత్రం రోజున ఎటువంటి సిఫారసు లేఖలకు, టైంస్లాట్ లు పనిచేయవన్నారు. ఇఓ అనుమతితో నిర్ణీత సమయాల్లో వాలంటీర్లు సేవలందిస్తారని, వాలంటీర్లకు క్యూఆర్‌కోడ్‌తో ఒక సమయాన్ని కేటాయిస్తామన్నారు. అలాగే భవానీ మాలధారణ భక్తులకు టిటిడి కళ్యాణమండపంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. భక్తుల స్నానాలకోసం గతంలో 3వందలున్న షవర్లను 700గా పెంచామని, 300 పబ్లిక్ టాయిలెట్లు, 300 సిసి కేమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రసాదం కౌంటర్లను రెట్టింపు చేశామన్నారు. ఇప్పటికే దసరా ఉత్సవ ఏర్పాట్లపై కలెక్టర్, సిపి, ఇఓ, ఇతర ఉన్నతాధికారులు ప్రాథమిక నివేదిక అందించారని, సామాన్య భక్తులకు ఒక గంటలోపే దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు.

**- ఇకపై అన్ని దేవాలయాల్లో ఆన్‌లైన్ సేవలు** సెప్టెంబర్ 20 నుండి దూవదాచ. ధర్మాదాయ శాఖలో సేవలను పారదర్శకంగా అమలు చేయడడానికి వీలుగా కొత్తసాఫ్ట్‌వేర్ ను రూపొందించామని, దుర్గమ్మ దేవాలయం సహా రాష్ట్రంలోని 9 ప్రధాన దేవాలయాల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తేనున్నామన్నారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన ఎ.కస్తూరిబాయి పేరు మీద కుటుంబసభ్యులు రూ.1,01,116/-ల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. వారికి అమ్మవారి దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దసరా ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, సిపి:** దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ ఢిల్లీరావు స్వయంగా పరిశీలించారు. మంగళవారం ఆయన నగర సిపి క్రాంతిరాణా టాటా, డిసిపి విశాల్ గున్ని, ఏడిసిపి టి సర్కార్, ఏసిపిలు డా. కె. హనుమంతరావు, రామచంద్రరావు, ఆలయ ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవిలతో కలిసి క్యూలైన్లు, మెట్లమార్గం, లిఫ్టులు, నడకమార్గం, పార్కింగ్ తదితర ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆలయ ఇఓ డి భ్రమరాంబకు, ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్లకు పలు సూచనలను చేశారు.



## ఆ ముగ్గురూ బిజెపి చేతిలో కీలు బొమ్మలు

### - కాంగ్రెస్ ఎపి వర్కింగ్ ప్రెసిడెంట్ డా.తులసిరెడ్డి
### - రాహుల్ పాదయాత్రను విజయవంతం చేయండి

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు బిజెపి చేతిలో కీలు బొమ్మలుగా మారారని వాళ్లకు, ఆ పార్టీ వారికి ఓట్లు వేసినా బిజెపి వారికే ఓట్లు వేసినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.తులసిరెడ్డి ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశం అన్ని రంగాల్లో అభివృద్ది చెందేందుకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలని, ఆ సమయం ఆసన్నమైందని ప్రస్తుతం జరగబోయే రాహుల్ గాంధీ పాదయాత్రను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నేత తులసి రెడ్డితోపాటు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.శైలజానాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు బిజెపి కొమ్ముకాస్తున్నారని, ఈ పరిస్థితుల్లో వారికి ఓట్లు వేయకుండా కాంగ్రెస్ పార్టీని బలపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ రెండు పార్టీలు పరిపాలనలో ఉన్నప్పుడు విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదనా ్నరు. విభజన హామీలు ఎక్కడికక్కడే గాలికి వదిలేశారన్నారు. విభజన హామీలు అమలు చేయకపోయినా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించలేని స్థితిలో సీఎం, మాజీ సీఎంలు ఉన్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర విభజన జరిగిందని, ఈ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, బుందేల్‌కండ్ ప్యాకేజీ అంటూ 25వరాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ 25 వరాలను అమలు చేసి ఉంటే సీమాంధ్ర ఎంతో అభివృద్ధి చెందేదన్నారు. అయితే బిజెపి దేశానికి శనిగా దాపురించిందని, బిజెపి పాలనలో అప్పులభారతం అయిందన్నారు. గత ప్రభుత్వాలు సంపాదించిన ఆస్తులను నలుగురు గుజరాతీయులకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుకుంటూ పోతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నించలేకపోతున్నారని, వైసిపి, టిడిపిలను ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా బిజెపి అంటే నిర్వచనాన్ని తులసిరెడ్డి చెప్పారు. బి అంటే బాబు, జె అంటే జగన్‌మోహన్‌రెడ్డి పి అంటే పవన్‌కళ్యాణ్ అని ఆయన నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఫార్టీని బలోపేతం చేయడం ద్వారా ఆ పార్టీ దేశాన్ని రక్షిస్తుందని ఆయన వెల్లడించారు. రాహుల్ గాంధీ పర్యటనను విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. భారత్‌జూడో పాదయాత్రను ప్రణాళిక చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని, అక్టోబర్‌లో ఆంధ్రప్రదేశ్‌లో రాహుల్ గాంధీ పాదయాత్ర ఉంటుందన్నారు. ఈ దేశాన్ని మోడీ, అమిత్‌షాలు కలిసి దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్నారని, కులమతాల పరంగా ప్రాంతాల పరంగా ఆహారపు అలవాట్ల పరంగా, వేషధారణ పరంగా ప్రజలను విభజిస్తున్నారని దుయ్యబట్టారు. వీటిని ఎదుర్కొనేందుకు ఆర్ఎస్ఎస్ విధానం ఎండగట్టేందుకు రాహుల్ గాంధీ ఈ నెల 7వ తేది నుంచి పాదయాత్ర చేపడుతున్నారని, దేశంలోని కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్రను కొనసాగిస్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ పాదయాత్ర దేశ చరిత్రలో ఒక మైలు రాయిగా ఉండబోతోందని, ఈ పాదయాత్రను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దాదా గాంధీ, లక్ష్మినరసింహయాదవ్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, శివశంకర్‌యాదవ్, రవికృప రామానాయుడు, గాజుల వాసు, అశ్వర్థనారాయణ, అమీర్‌బాషా, ఫకృద్దీన్, అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

### - సిపిఎం రాష్ట్ర నాయకుడు మంతెన సీతారాం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** పేదల పొట్టకొట్టి పెద్దలకు పెడుతున్న బీజేపీ ప్రజావ్యతిరేక వధానాలను తిప్పికొట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంతెన సీతారాం అన్నారు. మంగళవారం స్థానిక రోటరీ క్లబ్ భవనంలో సీపీఎం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఎం.జీవరత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి ఈ నెల 25వ తేదిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ మతోన్మాద విధానాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్ళి దేశ భక్తి ముసుగులో ప్రజల్ని మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను పెట్టుబడిదారీ వ్యవస్థకు అప్పగించి కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసం పరిపాలన చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం అవలంబిస్తున్న విధానాల వల్ల ప్రజలు కొనుగోలు శక్తి పడిపోయిందని, దేశ ఆర్థిక వ్యవస్థ అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. మోడీ విధానాలు ఇలాగే కొనసాగితే ఈ మధ్యనే శ్రీకలంకు పట్టిన గతి మనకు పడుతుందని హెచ్చరించారు. 25న విజయవాడలో జరిగే ధర్నా, నిరసన కార్యక్రమానికి సీపీఎం పార్టీ కేంద్ర కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతారని తెలిపారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సీపీఎం ఇంటింటికి కార్యక్రమం చేయగా అనేక ప్రజాసమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్, టి.రామకృష్ణ, టి. నాగమణి, కిషోర్, ఆర్.లింగరాజు పాల్గొన్నారు.



## కాణిపాకంలో శాస్త్రసోక్తంగా అస్త్రసదేవర్

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అస్త్రదేవర్ ఉత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయంలో ఈనెల 1 నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి.

ఉత్సవాల సంద ర్భంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామివారు ఊరేగే గ్రామ వీధుల్లో బలిహరణం చేస్తుంటారు.

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పవిత్రోత్సవాలకు శ్రీకారం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో వార్షిక పవిత్రోత్సవాలు మంగళవారం భక్తి శ్రద్ధలతో స్థానిక సంప్రదాయం ప్రకారం ప్రారంభమయ్యాయి. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులచే సంకల్పం చేయించారు. ఆలయంలో నిత్యం జరిగే పూజలు, అభిషేకాలు, సేవలకు సంబంధించి తెలిసి తెలియక జరిగే తప్పిదాలను నివృత్తి చేయటానికి మూలవిరాట్లకు పునరేత్తేజం తెచ్చే విధంగా పూజలను చేపట్టారు. ఐదు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించే ఈ పూజలకు ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంది. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా శ్రీ-కాళ-హస్తి ఉత్సవర్లను మహర్షి భరద్వాజ మహర్షి ఉత్సవమూర్తిని కొలువు తీర్చి విశేష అభిషేక పూజలు నిర్వహించారు. ఉత్సవర్లకు వివిధ రకాల పూజ ద్రవ్యాలతో అబిషేకాలు నిర్వహించారు. విశిష్ట అలంకారాలు, ధూపదీప నైవేద్యాలు నివేదించి పూర్ణాహుతి అందించారు. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమాల్ని లోక క ళ్యాణార్థం నిర్వహించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించి కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇక్కడి ఆచార వ్యవహారాలు ప్రత్యేకత ఉంటుందన్నారు. మూలవిరాట్లకు మంత్రంతో నూతన



తేజస్సు తీసుకురావటం వల్ల ఈ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలని దర్శించుకున్న భక్తులకు దేవతా మూర్తుల ఆశీస్సులు లభించి ప్రతి ఒక్కరు ఆయూరారోగ్యాలతో అష్టూశ్వర్యాలతో తుల తూగాలని, పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని దోషాలన్ని హరించాలని పూజా కార్యక్రమాలు సంప్రదాయపద్దతిలో వైభవంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాలు ఐదు రోజులుగా నిర్వహిస్తున్నట్లు చైర్మెన్ వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రదానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరిస్వామి, ఉపప్రధానార్చకులు కరుణాకర్ గురుకకుల్, శ్రీనివాస గురుకుల్, తేజస్వామి, గోవింద్‌స్వామి, ఆలయ ఎఇఒ వ్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఆలయ సూపరింటెండెంట్ అయ్యనన, ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం 7 సెప్టెంబర్ 2022




ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి మంగళవారం సాయంత్రం విశాఖ ఎయిర్‌పోర్టులో నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డికి కెకె రాజు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

## శ్రీసిద్ధిబుద్ధి గణపతిగా శ్రీసంపత్ వినాయగర్ దర్శనం

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ఆశీలమెట్ట దరి శ్రీ సంపత్ వినాయగర్ ఆలయంలో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా శ్రీ స్వామివారు సిద్ధిబుద్ధి గణపతిగా మంగళవారం భక్తులకు దర్శనం ఇచ్చారు. మంగళవారం ఉదయం నుంచి శ్రీ స్వామివారికి విశేష అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చాలా అరుదైన అలంకరణతో శ్రీస్వామివారు భార్యలతో దర్శనం ఇవ్వడం వలన భక్తులు అందరూ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అలంకారంతో స్వామి వారి సర్వ దర్శనం హారతి, ప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



### సచివాలయాల బాధ్యతలను

## ఇద్దరు మంత్రులకు అప్పగించిన జగన్

**గ్రామ సచివాలయాలు బూడి ముత్యాలనాయుడికి అప్పగింత**

**వార్డు సచివాలయాలు ఆదిమూలపు సురేష్‌కు అప్పగింత**

**ఆదేశాలు జారీచేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డి**







విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజలకు చేర్చేందుకు ఉద్దేశించిన గ్రామ, వార్డు సచివాలయాల బాధ్యతలకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం ఓ నిర్ణయం తీసుకున్నారు. సచివాలయాల పర్యవేక్షణ బాధ్యతలను ఇద్దరు మంత్రులకు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేశారు. గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడుకు గ్రామాల్లోని సచివాలయాల బాధ్యతలను అప్పగించగా, పట్టణాల్లోని వార్డు సచివాలయాల బాధ్యతలను మునిసిపల్ మంత్రి ఆదిమూలపు సురేష్‌లకు అప్పగిస్తూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.



## మార్కు రాజకీయానికి పదునుపెట్టిన వైవీ

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపునకు వ్యూహం - క్యాడర్‌ను ఐక్యంచేసే పనిలో నిమగ్నమైన సుబ్బారెడ్డి**

**- సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ క్యాడర్‌కు పిలుపు**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మార్కు రాజకీయానికి పదునుపెట్టారు. సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపే లక్ష్యంగా వైవీ సుబ్బారెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, వార్డు వైసీపీ ఇన్‌చార్జ్‌లను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను వన్‌సైడ్ చేసుకొనేందుకు వైవీ సుబ్బారెడ్డి ప్రణాళిక సిద్ధం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా.. ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలతో పాటు క్యాడర్‌కు వైవీ





సుబ్బారెడ్డి హితబోధ చేశారు. మంగళవారం సాయంత్రం మద్దిలపాలెం సమీపంలో వున్న వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని వైవీ సుబ్బారెడ్డి స్పష్టంచేశారు. ఎమ్మెల్సీలుగా ఓట్ల నమోదు కార్యక్రమానికి సంబంధించి దరఖాస్తులను సిద్ధంచేసే పనిని ఇప్పటికే ప్రారంభించినట్టు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు వివరించారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపునకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ మిగతా11లో

## ప్రేమ సమాజం సేవలు స్ఫూర్తిదాయకం

**వృద్ధులు, అనాథలు, కుష్టిరోగులకు సేవలు అందించడం గొప్ప విషయం : మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాట**

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ప్రేమ సమాజం సేవలు స్ఫూర్తిదాయకం వృద్ధులు, అనాథలు కుష్టిరోగులకు సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు దశాబ్దాలుపైగా సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని కంభంపాటి అన్నారు. డాబాగార్డెన్స్‌లోని ప్రేమసమాజం మంగళవారం ఉదయం ఆయన సందర్శించారు. సమాజంలో అందుతున్న సేవలు మూగజీవాల నిర్వహణ వృద్ధులు అనాథ పిల్లలకు అనేక వసతులను స్వయంగా పరిశీలించి వారితో మాట్లాడారు. ప్రేమసమాజం అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్ కలిసి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలు అలంకరణ గావించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రేమసమాజంకు తనకు ఎంతో సంబంధం ఉందన్నారు. దశాబ్దాలు పైగా ప్రేమ సమాజం కంచర్ల రాం బ్రహ్మం, కంచర్ల మహాలక్ష్మి విశాఖతో పాటు చోడవరంలో సైతం సమాజాన్ని స్థాపించి ఎందరికో ఎక్కడ ఆశ్రయాన్ని అందించే అవకాశం కల్పించారు అన్నారు. ప్రస్తుత







ప్రేమ సమాజం కమిటీ అధ్యక్షులు సమాజ అభివృద్ధికి చేస్తున్న సేవను కొనియాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సమాజం అధ్యక్షులు పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సేవ చేయడమే ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సమాజంలోని అన్ని సౌకర్యాలకు కల్పించడంతో పాటు ఇక్కడ ఉండే వృద్ధులు అనాథ పిల్లలకు మరింత ధైర్యాన్నిచ్చే విధంగా ముందుకు కొనసాగుతున్నమన్నారు. ప్రేమసమాజాన్ని సందర్శించినందుకు మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సమాజం కార్యదర్శి కోన జగదీశ్వరరావు, ఉపాధ్యక్షులు బుద్ధ శివాజీ, డాక్టర్ విశ్వేశ్వరరావు, నరసింహ మూర్తి, కార్యవర్గ సభ్యులు బాలబాలికలు వృద్ధులు పాల్గొన్నారు. అనంతరం సమాజంలో ఉన్న బాలబాలికలకు వృద్ధులకు గవర్నర్ చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు.

### కాంగ్రెస్ పార్టీని ముక్కచెక్కలు చేశాక

## భారత్ జోడో అంటూ కాలి నడకా ?

**- 1.26 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం : ఎంపీ విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కాంగ్రెస్‌ను ముక్కలు చెక్కలు చేసి దేశాన్ని కలుపుతామంటూ భారత్ జోడో పేరుతో బయలుదేరుతున్న రాహుల్ గాంధీ పాదముద్రలు కేవలం 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను మాత్రమే తాకుతాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ట్విట్టర్ వేదికగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కాలినడక భారత్ జోడో పేరిట బుధవారం నుంచి మొదలవుతోందన్నారు. మొత్తం 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటే ఈ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కనీసం సగం ప్రాంతాల జోలిక పోకుండా దేశ చిత్రపట ంలో నిట్టనిలువుగా నడిచిపోవడం ఎవరిని ఉద్ధరించడానికో ? ఆయన ప్రశ్నించారు. ఈ ప్రశ్న సగటు కాంగ్రెస్ కార్యకర్తను పీడిస్తోందన్నారు. పూర్వపు కాంగ్రెస్ కంచుకోటలు ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లోని రెండు పట్టణాలు ఆలూరు, వికారాబాద్ మీదుగానే రాహుల్ నేతృత్వంలోని పాదయాత్రికుల బృందం నడుచుకుంటూ పోతుందన్నారు. రాహుల్‌గాంధీ కిందటిపార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన వాయినాడ్ ఉన్న కేరళలో, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగే కర్నాటకలో ఎక్కువ ప్రాంతాలు మీదుగా రాహుల్ గాంధీ జోడో యాత్ర శరవేగంతో సాగుతుందన్నారు. దక్షిణాదిలో తోకపార్టీగా ఉన్న తమిళనాడు, తెలంగాణాలో నామమాత్రపు పార్టీగా, అసలు కాలుమోపే చోటే లేని ఆంధ్రప్రదేశ్‌కు కాంగ్రెస్ నీళ్లు వదిలేకోబట్టే రాహుల్ యా త్ర రూట్ మ్యాప్ ఇలా ఉందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ కోటలు కూలే ్చసిన ఇతర పార్టీల నాయకులు, సివిల సొసైటీ నాయకులు కాళ్లావేళ్లా పడుతూ రాహుల్ పాదయాత్ర మొదలెట్టడం పెద్ద విషాదమన్నారు. మిల్లే కదమ్, జుడే వతన్ (కలిసి నడుద్దాం, ఈనేలన కలుపుదాం) అనే ట్యాగ్ లైన్ భారతజోడో యాత్ర డొల్లతనాన్ని వెల్లడిస్తోందన్నారు. కాంగ్రెస్ నుంచి బయటకు పోయేలా చేసిన బలమూన ప్రాంతీయ నేతల నాయకత్వన మిగతా 11లో

## కోడివ్యర్థాల టెండర్లు రద్దు

**జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ**



ప్రభాతవార్త, విశాఖపట్నం

జీవీఎంసీ పరిధిలో నిర్వహి స్తున్న కోడి వ్యర్థాల తరలింపు టెండ ర్లను రద్దుచే స్తున్నట్టు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్-22న పిలిచిన కోడి వ్యర్థాల తరలింపు టెండర్‌లో వర్క్-1 మెసెస్ వైఖాఖి ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్, వర్క్-2 మెసెస్ కర్రి శ్రీనివాసరెడ్డి, వర్క్ 3, 4 మెసెస్ శ్రీ ఎంటర్‌ప్రైజెస్ దక్కించుకున్నాయన్నారు. కోడివ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలింపులో జీవీఎంసీ టెండర్ విధి విధానాలలో గుత్తేదారులు విఫలం అయ్యారని, కోడి వ్యర్థాలను అనధికారికంగా చేపల చెరువులకు తరలిస్తున్నారని సమాచారం మేరకు ప్రత్యేక బృందాల ద్వారా దాడులు నిర్వహించి అనధికార కోడి వ్యర్థాల ను తరలింపు చేస్తున్న వాహనాలను సీజ్ చేశామన్నారు. వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించామన్నారు. వారిపై క్రిమినల్ కేసులు పెట్టమని అధికారులను ఆదేశించామన్నారు. గుత్తేదారులు టెండర్ల షరతులను ఉల్లంఘించినందున సదరు టెండర్లను రద్దుచేసి నూతనంగా ఇ-టెండర్లను ఆన్‌లైన్ ద్వారా పిలవడానికి అధికారులను ఆదేశించామన్నారు. తదుపరి టెండర్లు పిలిచే వరకూ జీవీఎంసీ వాహనాల ద్వారా కోళ్ళ వ్యర్థాలను కాపులుప్పాడ డంపింగ్ యార్డుకుతరలించాలని సిటీ వెటర్నరీ అధికారికి ఆదేశాలు జారీ చేశారమన్నారు.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున**



ప్రభాతవార్త, విశాఖపట్నం

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ ఉద్యోగులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన రెవెన్యూ అధికారుల వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. రెవెన్యూ అధికారులు నూతన చట్టాలు, నిబంధనలపై అవగాహన పెంచుకుని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ మంచి ఫలితాలు సాధించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయినట్టు తెలిసిన వెంటనే సర్వేయర్, రెవెన్యూ అధికారులు సంబంధిత భూ కబ్జాదారులకు నోటీసులు జారీ చేయాలన్నారు. అసవరమైతే జాయింట్ కలెక్టర్, రెవెన్యూ డివిజన్ అధికారులు తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపా డాలన్నారు. అదే విధంగా అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను రక్షించిన వివరాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసిన వారిపై క్రిమినల్‌కేసులు నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా గెడ్డలు, పోరంబోకు, కాలువలు, అన్యాక్రాంతం కాకుండా కాపాడాలన్నారు. ప్రజలు వారి సమస్యలతో కార్యాలయాలకు వచ్చినప్పుడు వారితో మిగతా11లో

## చినయాతపాలెం బాణసంచా గోదాంలో పేలుడు

**- ఐదుగురికి తీవ్రగాయాలు**

**- అనుమతులు లేకుండా తయారు చేస్తున్నట్టు గుర్తింపు**

**- బాణసంచా తయారీ ముఠాలో విశాఖకు చెందిన ఇద్దరి పాత్ర**





(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

ఎటువంటి అనుమతులు లేకుండా బాణాసంచా తయారు చేసే ముఠాలు ఎక్కువవుతున్నారు. ఆ విధానంగా తయారు చేసిన బాణసంచాను గోదాంలలో నిల్వ చేయడం, ప్రమాదవశాత్తు జరిగే పేలుళ్ల వలన భారీగా ప్రాణనష్టంకు కారకులుగా మారుతున్నారు. ఈ తరహా సంఘటనలెన్నో తరచూ ఎక్కడికక్కడ జరుగుతూనే ఉన్నాయి. తాజాగా అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం ఆరిపాక పంచాయతీ పరిధిలో ఓ బాణా సంచా గోదాంలో పేలుడు సంభవించింది. ఈ పేలుడులో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన స్థానిక చిన్న యాతపాలెం సమీపంలోని ఓ గొడౌన్‌లో జరిగింది. పేలుడు బారిన పడిన క్షతగాత్రుల్ని హుటాహుటిన మిగతా11లో

## అర్ధరాత్రిళ్ళు అంధకారం

**గంటల తరబడి అప్రకటిత విద్యుత్ కోతలు-గగ్గోలు పెడుతున్న**

**వినియోగదారులు-భూగర్భ విద్యుత్ సరఫరాలోనూ అంతరాయమే.**

APEPDCL
ఏపీఈపీడీసీఎల్

ప్రభాతవార్త, విశాఖపట్నం

రాత్రి ఒంటి గంట.. తిరుగుతున్న ఫ్యాన్ ఆగిపోతుంది. చిమ్మచీకటి. కరెంటు పోయింది వస్తుందిలే అని సరిపుచ్చుకుంటారు. కాలం గడుస్తుంటుంది. కరెంటు జాడ కనిపించదు. తీవ్ర ఉక్కపోత. ఎక్కడో మూలన పడేసిన విసినకర్రలు వెతుకుంటారు. ఒకవైపు దోమల దండయాత్ర. వీటితో యుద్ధం మిగతా11లో

## ఉత్తమ ర్యాంకులు సాధించడమే లక్ష్యం

**ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ**



పాడేరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

విద్యార్థులు లక్ష్యం మీద దృష్టి పెడితే ఉన్నత స్థానాలు సాధించవచ్చని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. ఐటిడిఏ అందిస్తున్న ఎన్ఐటి జెఇఇ నీట్, లాసెట్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉత్తమ ర్యాంకులు సాధించడమే లక్ష్యంగా నిర్ధేశించుకోవాలన్నారు. శిక్షణకు ఎంపికైన విద్యార్థులు, తల్లిదండ్రులతో మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మిగతా11లో

## అప్పన్నపాలెం వద్ద రోడ్డు ప్రమాదం

**- పెందుర్తి సిఐకి గాయాలు**

**- నైట్ రౌండ్స్ డ్యూటీలో ఘటన**

**- వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న పోలీసులు**







(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖ నగరంలో వరుస రోడ్డు ప్రమాద ఘటనలలో పోలీసులు మృతి చెందడం లేదా గాయాల పాలవుతు న్నా రు. ముఖ్యంగా రాత్రి విధుల్లో ఉన్న సమయంలో అధికారులు, సిబ్బంది ప్రమాదాలకు గురవుతున్నారు. తాజాగా రోడ్డు ప్రమాదంలో పెందుర్తి సిఐ వెంకీనాయుడుకు గాయాలయ్యాయి. ఈ సంఘటన పెందుర్తి పిఎస్ పరిధి, అప్పన్నపాలెం మిగతా11లో

## ఎంఈఓ గాంధీకి సన్మానం

పాయకరావుపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



పాయకరావుపేట ఎంఈఓగా ఉత్తమ అవార్డు గ్రహీత పాయకరావుపేట ఎంఈఓ కెఎన్‌గాంధీని సిద్దార్థసంస్థ స్కూలు వద్ద ఆస్కూలు ప్రిన్సిపాల్ రెడ్డినాగన్నదొర ప్రేవేటు విద్యాసంస్థలకు చెందిన అనేకమంది ప్రిన్సిపాల్‌లుతదితరులు మంగళవారం ఘనంగా సన్మానించారు. పేటమండలంలో 7ఏళ్ళుగా విదులు నిర్వహిస్తున్న ఎంఈఓ గాంధీసేవలు ప్రశంసనీయమని రెడ్డినాగన్నదొర ఈసందర్భంగా తెలియచేసారు.

## గ్రామాల్లో ఇంకా తగ్గుముఖం పట్టని వైరల్ జ్వరాలు

పాయకరావుపేట రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరామపురం పిహెచ్‌సి పరిధిలోగల పలు గ్రామాలలజ్వరాలు ఇంకా తగ్గుముఖం పట్టడంలేదు. పిహెచ్‌సి వైద్యసిబ్బంది వైద్యశిబిరాలుఏర్పాటుచేసి అప్రమత్తమైనప్పటికీ సీజనల్ జ్వరాలు ఇంకా బాదితులను పట్టిపీడిస్తునేఉన్నాయి. బాదితులు కొంతమంది విశాఖలో కార్పోరేట్‌వైద్యాసుపత్రులకు వెళ్ళగా నిరుపేదలు ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. గ్రామంలో జ్వరాలు వ్యాపించిన విషయంపట్ల ఇటీవలడిప్యూటీడియంఅండ్‌హెచ్‌ఓ వీరజ్యోతి పర్యవేక్షించారు. హైస్కూలు ఎదురుగా ఉన్న నూతిప్రదేశఅలాగే చెత్తాచెదారం తొలగించాల్సిందిగా ఆదేశించారు. గ్రామాలలో పరిశుభ్రవాతావరణం దిశగచూడాలని సూచించారు. అయితే ఏర్పాటుచేసిన వైద్యశిబిరాల ద్వారా వైద్యసిబ్బంసేవలు అందుతున్నప్పటికీ జ్వరాలు ఇంకా తగ్గుముఖం పట్టలేదు. గ్రామంలో నిభందనలకవిరుద్ధంగా వెలసిన రొయ్యలచెరువులు కాలుష్యం వెదజల్లుతుండటం మూలంగా జ్వరాలఅదుపులోనికి రావడంలేదన్న ఆరోపణలు పెల్లుబుకుతున్నాయి. రాజానగరంలో జ్వరాలతో అనేకమంది మగ్గిపోతున్నట్లు సర్పంచ్ వంకారమణ తెలిపారు. వైద్యాదికారులు పట్టించుకుజ్వరాలు తగ్గుముఖం పట్టేవిధంగా ప్రత్యేక దృష్టిసారించాలని కోరుతున్నట్లు తెలిపారుఇది ఇలా ఉండగా జ్వరాలు తగ్గుముఖం పట్టాయని శ్రీరామపురం వైద్యాధికారిణి పికావ్యఅంటున్నారు. పిహెచ్‌సికి వచ్చే బాదితులకు ఇ ందుకు సంభందించిన పరీక్షలు చేసినఅనంతరం చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటికీ తగ్గకపోతే కెజిహెచ్‌కిమెరుగైన వైద్యంకోసం అలాగే అనకాపల్లి జిల్లాపరిధి ఆసుపత్రులకు సిపార్సు చేస్తున్నట్లుచెప్పారు. అక్కడ డెంగ్యూపరీక్షలు చేస్తున్నారని అవసరమైతే ప్లేట్‌లెట్ల సంఖ్యను పెంచేవిధంగాచికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. కొంతమంది వారి వ్యక్తిగత అభిప్రాయాలతో పిహెచ్‌సికిరావడంలేదన్నారు. సీజనల్ జ్వరాల విషయంపై ఈరోజు నిర్వహించిన ఆశాల సమావేశంలోప్రతి ఇంటికి రోజూ వెళ్ళి జ్వరబాదితుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించే విధంగా ఆదేశించడం జరిగిందని వైద్యాదికారిణి కావ్య ఈసందర్భంగా తెలియచేసారు.

## వైఎస్ఆర్ 'చేయూత'కు తప్పని విద్యుత్' షాక్'

### ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అప్‌లోడ్ అవ్వక ఇక్కట్లు

కొయ్యూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



'రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న 'వైఎస్ఆర్ చేయూత' పధకానికి విద్యుత్‌షాక్ తప్పడం లేదు. ఈ పధకానికి అర్హులుగా ఎంపికకావడానికి ప్రభుత్వం విధించిన అనేక నిబంధనల్లో విద్యుత్‌బిల్లు నిబంధన ఒకటి. విద్యుత్‌బిల్లు నిర్ణీతఛార్జి కంటే అధికంగా నమోదైతే ఈ పధకానికి ఆయా వ్యక్తులు అర్హులుకాదంటూ ఇప్పటికే నిబంధన విధించిన విషయం విధితమే. ఈవిధంగా ఈ పధకానికి విద్యుత్‌షాక్ తగిలింది. అయితే ఈ పధకానికి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు అప్‌లోడ్ చేసుకోవడానికి తొలుతీనెల5వ తేదీని గడువుగా విధించిన ప్రభుత్వం అటుపై సమయంచాలక ఈనెల8వరకు గడువు పొడిగించింది. గడువుతేదీ సమీపిస్తుండటంతో మండలంలోని వివిధ గ్రామసచివాలయాల పరిధిలోని వాలంటీర్లంతా అర్హులజాబితాలను సేకరించి వారికి కావాల్సిన ఆదాయ,కుల, ఆధార్‌అప్‌డేట్ హిస్టరీ, విద్యుత్‌బిల్లులు సేకరించడంలో నిమగ్నమై అటుపై గ్రామసచివాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్ల ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించుకోవడానికి గాబరా పడుతున్నారు. ఇటువంటి క్లిష్టపరిస్తితుల్లో సోమవారం, మంగళవారం మధ్యాహ్నసమయంలో వర్షాలకారణంగా విద్యుత్‌సరఫరా నిలిచిపోవడం చేయూతపధకానికి శాపంగా మారింది. మంగళవారం విద్యుత్‌సరఫరాలేక మండలంలోని పలుగ్రామసచివాలయాల్లో ధరఖాస్తులు అప్‌లోడ్ చేయడం వీలుకాలేదు. దీనితో వాలంటీర్లంతా నిరాశకు గురికావాల్సి వచ్చింది. అలాగే విద్యుత్‌సరఫరాలేక మీసేవాకేంద్రాలు కూడా పనిచేయక రైతులు పిఎంకిసాన్.రైతుభరోసా పధకాలకు సంభంధించి ఇకెవైసి చేయించుకోలేక ఇబ్బందులు పడ్డారు. మొత్తంమీద తొలినుండి చేయూతపధకానికి మాత్రం విద్యుత్‌షాక్ తప్పడంలేదంటూ పలువురు వ్యంగ్యంగా చర్చించుకుంటున్నారు. ఈ పరిస్తితిని గుర్తించి ప్రభుత్వం గడువుతేదీ పొడిగించాలని పలువురు అభ్యర్ధులు కోరుతున్నారు

## అంకితభావం.. అందుకే ఆమె అందరికీ ఆదర్శం

### ఉత్తమ హెచ్‌ఎం సంధ్యను సన్మానించిన కలెక్టర్, పిఓ

కొయ్యూరు, సెప్టెంబర్6, ప్రభాతవార్త



'అంకితభావం, నిబద్ధత, నిజాయితీలతో కూడిన ఆమె పనితీరు, నిజంగా మరోపదిమందికి ఖచ్చితంగా ఆదర్శవంతమైతీరు'నంటూ ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా అవార్డునందుకున్న మండలంలోని కొమ్మిక ఆశ్రమపాఠశాల హెచ్‌ఎం సుమర్ల సంధ్యను ఉద్దేశించి పలువురు కొనియాడుతున్నారు. ఈనెల5న గురుపూజోత్సవం సంధర్భంగా జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్, పాడేరు ఐటిడిఏపిఓ గోపాలకృష్ణ రోణంకి తదితర ఉన్నతాధికారులు బెస్ట్‌హెచ్‌ఎంగా ఎంపికైన సంధ్యను దుశ్శాలువాకప్పి ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రం అందజేసారు. ఈ విషయమై మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,అధికారులు మాట్లాడుతూ–ఉత్తమపనితీరుకు ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందనడానికి ఇదో నిదర్శనమన్నారు. విధినిర్వహణను ప్రాణంగా భావించే హెచ్‌ఎం సుమర్లసంధ్య భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు, సన్మానాలు అందుకోవాలని ఆకాంక్షించారు. తోటిహెచ్‌ఎంలు, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలియజేస్తున్నారు.

## దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వలేదు

### కాకరపాడు గురుకుల కళాశాలలో సీట్లులేక బాలికల ఇక్కట్లు

కొయ్యూరు, సెప్టెంబర్6, ప్రభాతవార్త



'దేవుడు వరమిచ్చినా..పూజారి వరమివ్వని' చందంగా తయారైంది మండలంలోని కొంత మంది ఇంటర్మీడియట్ విద్యార్ధినుల పరిస్తితి. మండలంలోని కాకరపాడులో గిరిజ నసంక్షేమ బాలుర గురుకులజూనియర్ కళాశాల ఉండటంతో ఈ ప్రాంతంలోని ఇంటర్మీడియట్‌లో విద్యాభ్యాసం చేయనున్న బాలురకు ఎటువంటి ఇబ్బందిలేదు. అయితే బాలికలు స్థానికంగా జూనియర్‌కళాశాలలేక ఇబ్బంది పడుతున్నారని భావించిన ఉన్నతాధికారులు నాలుగేళ్లక్రితం ప్రతిగ్రూపులో పదిసీట్లు చొప్పున బాలికలకు కేటాయించాలని ఆదేశాలు జారీచేసారు. దీనితో బాలికలకు కూడా ఇంటర్మీడియట్ విద్యాభ్యాసానికి అవకాశం ఏర్పడింది. దీనితో ఈ కళాశాలను ఆనుకుని అప్పట్లో రూ.2కోట్లతో పోస్టుమెట్రిక్‌హాస్టల్ భవనాలను కూడా నిర్మించారు. హాస్టల్ ఉన్నచోటే కళాశాల కూడా ఉంటే విద్యార్ధినులకు, వారి తల్లిదండ్రులకు ఎటువంటి ఆందోళన ఉండదని స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయితే ప్రతిగ్రూపుకు పదిచొప్పున నాలుగుగ్రూపులకుగాను నలభైమంది బాలికలకు ఇక్కడ ఇంటర్మీడియట్ చదివే అవకాశం కలిగేది. కాని ఈ ఏడాది ఇందుకు భిన్నంగా ఉన్నతాధికారులనుండి అనుమతులు రాలేదంటూ కళాశాల యాజమాన్యం బాలికలను జాయిన్‌చేసుకోకుండా తిప్పిపంపిస్తున్నారు. దీనితో విద్యార్ధినులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కాకరపాడు గురుకుల జూనియర్ కళాశాలలో బాలికలకు కూడా కనీససీట్లు కల్పించేలా కృషిచేయాలని పలువురు ప్రాధేయపడుతున్నారు.

## సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగపర్చుకోవాలి

### రాజ్‌మాచిక్కుడు విత్తనాల పంపిణీలో ఎంపిపి బడుగు రమేష్





కొయ్యూరు, సెప్టెంబర్6, ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను ప్రభుత్వం సద్వినియోగపర్చుకోవాలని, అందుకు అవసరమైన ఈ-పంటనమోదును రైతులు తప్పనిసరిగా చేసుకోవాలని ఎంపిపి బడుగురమేష్‌బాబు కోరారు. మంగళవారం మండలంలోని చీడిపాలెం రైతుభరోసాకేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేకకార్యక్రమంలో పాల్గొన్న ఆయన 90శాతం రాయితీపై రైతులకు రాజ్‌మాచిక్కుడు విత్తనాలను పంపిణీని ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్, వ్యవసాయాధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ మండలానికి 63క్వింటాళ్ల రాజ్‌మా విత్తనాలను ఏపిసీడ్స్ ద్వారా రావడం జరిగిందన్నారు. గంజాయి పంటక్కురపత్యమ్నాయ పంటగా రాజ్‌మాచిక్కుడును ప్రోత్సహించాలని పోలీసుశాఖ, వ్యవసాయశాఖ సంయుక్తంగా కోరిన నేపధ్యంలో మండలంలోని బూదరాళ్ల, యు.చీడిపాలెం, ఎం.భీమవరం పంచాయితీల్లోని రైతులకు ఈ విత్తనాలను పంపిణీచేయడం జరుగుతుందన్నారు. ఈ విత్తనాలు కావాల్సిన రైతులు తమ భూమిపట్టా, ఆధార్‌కార్డులతో వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే విధిగా ఈ-పంటనమోదు చేయించుకోవాలని వివరించారు. అలాగే చీడిపాలెం రైతుభరోసాకేంద్రంలో యూరియా,డిఏపి అందుబాటులో ఉన్నాయని, వాటిని రైతులు సద్వినియోపర్చుకోవాలని వారు కోరారు. కాగా కార్యక్రమంలో పాల్గొన్న కొయ్యూరు ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ గిరిరైతులంతా గంజాయిసాగును పూర్తిగా విడనాడి, ప్రత్యమ్నాయంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న రాజ్‌మా, తదితర పంటలను సాగుచేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇంకా ఎంపిటిసి పిల్లాగంగాభవాని, పలువురు రైతులు పాల్గొన్నారు.

## స్పందనకు ఫిర్యాదుతో.. ఇంటికే అందిన పెన్షన్

గొలుగొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



వ్యక్తిగత కారణాలతో పింఛను నిలుపుదలపై జిల్లా కలెక్టర్‌కు స్పందనలో చేసిన ఫిర్యాదుకు స్పందించిన కలెక్టర్ గతవారం స్పందనలో గొలుగొండ మండలం లింగంపేట పంచాయితీ చెందిన వితంతు మహిళ మరిశా సత్యవతి తన పెన్షన్ ఉద్ధేశపూర్వకంగా నిలిపివేశారని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందించిన వారంలోనే కలెక్టర్ మంజూరు ఆదేశాలు జారీచేశారు. సోమవారం సాయంత్రం గ్రామ వాలంటీర్ మరిశా సత్యవతికి పింఛను అందజేశారు. తన పింఛను పునరుద్దురణకు కృషిచేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్ధేశపూర్వకంగా తన పింఛను నిలిపివేసిన స్థానిక సర్పంచ్ తీరును తప్పుపట్టారు. అర్హతను నిరూపించుకొని తన పింఛను మరలా రావడానికి సహరించిన గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షుడు మరిశా వెంకటరమణ, అనకాపల్లి పార్లమెంట్ పరిధి టీఎన్ఎస్ఎఫ్ నాయకులు గొలకొండ శ్రీకాంత్ మరిశా దేముడు, మిడతాన సూరిబాబు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సంఘాల నిధులు దుర్వినియోగంపై వెలుగు సిసి తల్లిబాబు సస్పెన్షన్

గొలుగొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

వెలుగు సిసి తల్లిబాబును సస్పెండ్ చేసినట్టు జిల్లా సమాఖ్య తమ ఉత్తర్వులు జారీచేసింది. గొలుగొండ మండలం వెలుగు కారా ్యలయంలో సిసిగా పనిచేస్తున్న తల్లిబాబు పోలవరం గ్రామ సంఘాల నిధులు దుర్వినియోగం నిర్ధారణ అయినట్టు విచారణలో నిర్ధారణ కావడంలో ఉత్తర్వుల్లో పేర్కోంది. నిధులు దుర్వినియోగం జరిగినట్టు పత్రికల్లో వచ్చిన వార్తకు స్పందించిన అధికారులు విచారణ చేపట్టి 11 లక్షల 17వేలు నిధులు దుర్వినియోగమైనట్టు నిరా ్ధరణకు వచ్చారు. ఇందులో 7లక్షల 50వేలు తిరిగి చెల్లించారని మిగిలిన 4లక్షల 25వేలు రికవరీ చేయాల్సి ఉందన్నారు. కొత్తఏల్లవరం గ్రామానికి చెందిన వెలుగు సిసి తల్లిబాబును సస్పెండ్ చేసినట్టు జిల్లా అధికారలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కబ్జాపై తహశీల్దార్ మౌనమేల

గాజువాక, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



ప్రభుత్వ స్థలం కబ్జా చేసిన గాజువాక తహశీల్దార్ ఎందుకు మౌనం వహిస్తున్నారు అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక మంగళంపాలెం సర్వే నెంబర్ 91లో ఇటీవలే కబ్జాకు గురి అయింది. దీనితో జిల్లా ఆర్.డి.ఓకి ఫిర్యాదులు అందటంతో వెంటనే తొలగించారు. ఇప్పుడు అదే ప్రభుత్వ స్థలంలో మళ్లీ కబ్జా చేసి షెడ్ నిర్మాణం చేశారు. అయినప్పటికీ అధికారులు మౌనం ఎందుకు వహిస్తున్నారో తెలియడం లేదు. తహశీల్దార్ కార్యాలయం కింద స్థాయి సిబ్బంది కబ్జా దారులతో కుమ్మక్కయి పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు కూడా బహిరంగంగా వినిపిస్తున్నాయి. గత తహశీల్దార్ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపటంతో కబ్జాదారులు కబ్జాలకు పాల్పడటానికే భయపడేవారు. సదరు తహశీల్దార్‌కు బదిలీ అయిన కొన్ని రోజులకే కబ్జాదారులు నకిలీ పత్రాలతో కబ్జాలకు పాల్పడుతున్న పట్టించుకునే వారు కరువయ్యారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి కబ్జాపై దానికి సహకరించే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నిబంధనలు వదిలేసి నిద్రపోతున్న పట్టణ ప్రణాళిక అధికారులు





గాజువాక, సెప్టెంబర్6, ప్రభాతవార్త

నిబంధనలు దాటి నిర్మిస్తున్న నిర్మాణాలు వైపు కన్నెత్తి చూడకుండా పరోక్షంగా సహకరిస్తున్నారు గాజువాక పట్టణ ప్రణాళిక అధికారులు. జీవీఎంసీ 86వ వార్డులో పట్టణ ప్రణాళిక అధికారులు శైలి విమర్శలకు గురి చేస్తుంది. ఖాళీ స్థలంలో ప్రహరీ నిర్మాణం చేసుకున్న, షెడ్ నిర్మాణం చేసిన వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. అదే అధికారులు భారీ నిర్మాణాలు వైపు మాత్రం కన్నెత్తి చూడటం లేదు. దువ్వాడ రైల్వేస్టేషన్‌కి వెళ్ళే ప్రధాన రహదారికి రాజీవ్‌నగర్ నుంచి భవిష్యత్ మాస్టర్ ప్లాన్ 80 అడుగుల రోడ్డు, గెడ్డ కబ్జా చేసి భారీ నిర్మాణం చేస్తున్న కనీసం అటువైపు చూడకపోవడం కొసమెరుపు. సదరు వార్డులో పట్టణ ప్రణాళిక అధికారులు లిక్కర్‌నేత కనుసన్నల్లో పని చేస్తూ ఆయన మాటే వేదంగా ప్రవర్తిస్తున్నారు. ఆయన ప్రహరీ తొలగించాలంటే హుటాహుటీన తొలగించేసి భారీ నిర్మాణాలు నుంచి లక్షల్లో ముడుపులు స్వీకరించి వాటికి సహకరిస్తున్నారు. ఇకనైనా అధికారులు సహకరిస్తారో లేక చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## శ్రీమతి సింగపూర్ తెలుగునారీ-2022 విజేతను సత్కరించిన ఎమ్మెల్యే





గాజువాక, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

గాజువాక సెలెస్ట్ అపార్టుమెంటులో శ్రీమతి సింగపూర్ తెలుగు నారి 2022, ప్రముఖ కూచిపూడి బగురు డా.నిషిత యుగేష్‌లను కెఎన్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ కరణంరెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరయి సత్కరించారు. మన ప్రాంత వాసి సింగపూర్‌లో జరిగిన శ్రీమతి సింగపూర్ తెలుగు నారి పోటీలలో గెలుపొందడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. చిన్నారుల కూచిపూడి నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నిషిత తల్లిదండ్రులు కోమలి నారాయణరావు, నాయకులు గూటూరు శంకర్‌రావు, రోహిణి, పుష్పలత, భువనేశ్వరి, గీతాసింగ్, జ్యోతి, సాహితి తదితరులు పాల్గొన్నారు.

## కణితి పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుడికి సత్కారం

గాజువాక, సెప్టెంబర్6, ప్రభాతవార్త



కణితి ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుడు సన్మాన గ్రహిత అయిన వృత్తి విద్యా ఉపాధ్యాయుడు బి.అప్పారావుకి 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ శాలువా, మెమెంటోలతో సన్మానించారు. అనంతరం అప్పారావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి.సూర్యప్రకాశ్‌రావు, పీడీ మన్నాజీ, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 72వ వార్డులో పర్యటించిన సిరట్ల శ్రీనివాస్



గాజువాక, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

జీవీఎంసీ 72వ వార్డులో ఆ వార్డు వైసీపీ ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ మంగళవారం పర్యటించారు. వార్డులో ఉన్న రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించి అనంతరం సుందర్యకాలనీ డౌన్‌రోడ్ వద్ద ప్రారంభమయిన రోడ్డును పర్యవేక్షించారు. సంభందిత అధికారులతో మాట్లాడి డ్రైనేజీలు కూడా త్వరలోనే పూర్తి చేస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో వాసవినాయుడు, నిర్మల, వీర్రాజు, కె.శ్రీనివాస్, కె.శివ, నాగబాబు, రమణ పాల్గొన్నారు.

## కొత్తగా వచ్చిన సీఐని కలిసిన కార్పొరేటర్ కొణతాల సుధ

గాజువాక, సెప్టెంబర్6, ప్రభాతవార్త



నూతనముగా నియమితులయిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లూథర్‌బాబుని, ట్రాఫిక్ సీఐని 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో నేరాల నియంత్రణకు జనాభా నివాస ప్రాంతములో నిఘా ఏర్పాటు చేయాలని, హెచ్‌పీసీఎల్ లేబర్ గేటు ప్రాంతంలో పాదచారులు ఇబ్బందులు గురి అవుతున్నారని, సెయింటెన్స్ కాలేజ్ హాస్పటిల్ పోస్ట్ ఆఫీస్ ఆ ప్రాంతాల్లో ఉండుట వలన ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని కావున తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పిలక రాము, కెవి రమణ, సీహెచ్ నూకరాజు, బుస అప్పలరెడ్డి, కేఎస్ఎన్ మూర్తి, ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌లు పున:ప్రారంభించాలి

గాజువాక, సెప్టెంబర్6, ప్రభాతవార్త



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సూచనల మేరకు స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు మీద గతంలో పెట్టిన అన్నా క్యాంటీన్‌లు నెలకొల్పి పేదలకు పట్టెడన్నం పెట్టిన అన్న క్యాంటీన్లను మూసివేసిన ఈ వైసీపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా విశాఖ పార్లమెంట్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణ్‌రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం కోరమండల్ గేటు అన్నా క్యాంటీన్ వద్ద ఉచిత భోజనం కార్యక్రమం నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతం రోజువారి కూలీలు, శ్రామికులు, పేద ప్రజలు భోజనం చేసి వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. మళ్లీ ఇలాంటి అన్నా క్యాంటీన్లు పున:ప్రారంభించి పేదవారికి పట్టెడన్నం పెట్టేలా చేడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మిత్తిరెడ్డి శంకర్, పొలిమేర్ల సీతారాం, కోరా శ్రీనివాస్‌రావు, మజ్జి సోమేష్, పోలిరెడ్డి, సర్వసిద్ది లక్ష్మి, మాలిబాబు, చింతలపూడి సత్యనారాయణ, కోరుబిల్లి రాము, మాత శ్రీను, కోలాటం శంకర్, సూర్యప్రకాశ్, ఆది, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

ఆరిలోవ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



జీవీయంసీ 11వ వార్డు పరిధిలోగల ఆరిలోవ బాలాజీనగర్, అప్సర కాలనీ, డ్రైవర్స్ కాలనీలో మంగళవారం తారు రోడ్డు మరమ్మత్తులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరై ఆమె చేతుల మీదుగా పూజ కార్యక్రమాలతో సుమారు రూ.45.70 లక్షల వ్యయంతో తారు రోడ్డు మరమ్మతులు చేపట్టేందుకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి సారధ్యంలో ప్రతి వార్డులోనూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేయుటకు కృషి చేస్తున్నారన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు నేరుగా ప్రతి ఒక ్క పేదవాడికి అందేందుకు వాలంటర్లీ, సచివాలయంవ్యవస్థను స్థాపించి దేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు నిదురు సత్యనారాయణ, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు పద్మ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజుకు ఘన సత్కారం

పాడేరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:



ఉమ్మడి చిత్తూరు జిల్లా తిరుపతి టౌన్ లో జరిగిన సర్పంచుల అవగాహన సదస్సుకు పంచాయితీరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు హాజరయ్యారు.ఈ సదస్సు పంచాయితీరాజ్ చాంబర్ అధ్యక్షులు యలమంచిలి వెంకటబాబు రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు.అనంతరం ఈ సదస్సుకు హాజరైన పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజుకు శాలువా కప్పి శ్రీ వెంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేసి ఘన ంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నరసింహయాదవ్,తిరుపతి ఇన్‌చార్జి సుగుణమ్మ,ఎమ్మెల్సీ దొరబాబు,పంచాయితీరాజ్ చాంబర్ మరియు సర్పం చుల సంఘం రాష్ట్ర నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య,చుక్కాధనుంజయ్‌యాదవ్,బిర్రు ప్రతాప్‌రెడ్డి ,యుజర్ల వినోద్‌రాజు,అన్నెపురామకృష్ణనాయుడు,ముల్లంగి రామకృష్ణారెడ్డి,కొత్తపు మునిరెడ్డి, చింతకిరణ్‌యాద్ పఠాన్‌ఖాదర్ ఖాన్,సుబ్రమణ్యం,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకేటిని పరామర్శించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



నక్కపల్లి, సెప్టెంబర్6,ప్రభాతవార్త:

మండలంలోని న్యాయంపూడి ఎంపిటిసి, సీనియర్ నాయకులు ఆకేటి గోవిందరావును పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు పరామర్శించారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఆగ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే బాబూరావు గోవిందరావు ఆరోగ్య పరిస్థితులపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. గోవిందరావు ఇంటికి వెళి ్ళ ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఆకేటిని పరామర్శించిన ఎండిఓ

నక్కపల్లి, సెప్టెంబర్6,ప్రభాతవార్త



మండలంలోని న్యాయంపూడి ఎంపిటిసి ఆకేటి గోవిందరావును ఎండిఓ దెందుకూరి సీతారామరాజు పరామర్శించారు. గోవిందరావు ఆరోగ్య పరిస్థితి బాగోలేని విషయం తెలుసుకున్న ఎండిఓ తన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని కోరారు. ఆయనతోపాటు ఈఓపిఆర్‌ఆర్‌డి వెంకట నారాయణ, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఏపిఓ ఈశ్వరరావుతోపాటు పలువురు ఉన్నారు.

## డిఎల్‌డిఓ ఆకస్మిక తనిఖీలు - సచివాలయ సేవలపై సంతృప్తి



నక్కపల్లి, సెప్టెంబర్6,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అందిస్తున్న సచివాలయ సేవలను పరిశీలించేందుకు డిఎల్‌డిఓ ఎం.ఉదయ్‌శ్రీ మంగళవారం నక్కపల్లి, డొంకాడ, గొడిచర్ల సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈమేరకు సచివాలయంలో అమలువుతున్న సేవలు, సిబ్బంది పనితీరుపై క్షుణ్ణంగా పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో సేవలు సక్రమంగా అమలవుతున్న తీరునుపరిశీలించిన ఆమె ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓఆర్‌డి వెంకటనారాయణ, పంచాయితీ కార్యదర్శులు, సిబ్బందిని అభినందించారు. సచివాలయాలు సేవలు సక్రమంగా అమలయ్యేటట్లు ఈవిధంగా అటు సిబ్బందికి, ఇటు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన ఏ విధంగా కల్పించాలనే విషయాన్ని ఎండిఓ సీతారామరాజు ఆమెకు వివరించారు. అనంతరం నక్కపల్లిలో సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేసి మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీలతో కలసి నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనాన్ని పరిశీలించారు. త్వరితగతిన నిర్మించాలని సూచించారు. డొంకాడలో జిల్లా కలెక్టర్ పరిశీలనకు వచ్చినపుడు సచివాలయ సిబ్బంది కొరత ఉన్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్ళడంతో ఆవిషయంపై డిఎల్‌డిఓ విచారణ నిర్వహించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, సర్పంచ్ చెందిన కొండలరావులు ఉన్న సిబ్బంది వివరాలను వివరించారు. జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తామని ఆమె తెలిపారు. ఈమేరకు గొడిచర్లలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సంపద తయారీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఆమెతో పాటు పంచాయితీ కార్యదర్శులు పి.వి.పి. రాజశేఖర్, సాయిలక్ష్మి తదితరులు ఉన్నారు.

## భూ సేకరణపై రైతులతో సమావేశం

నక్కపల్లి, సెప్టెంబర్ 6,ప్రభాతవార్త



కోస్టల్ కారిడార్‌లో భాగంగా మండలంలోని పాటిమీద నిర్మించబోయే పవర్ స్టేషన్‌కు భూములిచ్చే రైతులతో ఆర్డీఓ భవానీ శంకర్ మంగళవారం సాయంత్రం సమావేశమయ్యారు. జాతీయ రహదారిని కాగిత జాతీయ రహదా నుంచి పాటిమీద నిర్మించబోయే పవర్‌ప్లాంట్ వరకు భూములు కోలో ్పయే రైతుల పరిహారం కోసం అధికారులను విన్నవించుకున్న సంగతి తెలిసిందే. ఈమేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు అనుసరించి ఆర్డీఓ కాగిత గ్రామానికి చెందిన రైతులతో తహశీల్దార్ కార్యాలయంలో సమావేశమై ఎకరా ఒక్కంటికి ధర విషయమై చర్చించారు. ఇదిలా ఉండగా ఆర్డీఓ రెవెన్యూ పరమైన పనుల విషయమై విఆర్వోలు, రెవెన్యూ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్‌సు బ్రహ్మణ్యశాస్త్రి, డి.టి. నీరజ, ఆర్.ఐ నర్సింగరావులు, రైతులతో పాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉన్నారు.

## ఎమ్మెల్యే బాబూరావును సత్కరించిన రెడ్డి



నక్కపల్లి,సెప్టెంబర్6,ప్రభాతవార్త

గడప గడపకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని న్యాయంపూడి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావును విశాఖడెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ, ఘనంగా సత్కరించారు. ప్రజల సమస్యలపై స్పందించే మీలాంటి నాయకులు ఉండాలని అటువంటి మిమ్మల్ను సత్కరించుకోవడం అదృష్టమని రామకృష్ణ అన్నారు. ఆయనతో పాటు రెడ్డి వరహాలు, మాజీ ఎంపిపి బొల్ల బాబ్జీ సింహాచలం దేవస్థానం బోర్డు ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, వైకాపా నాయకులు శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవిందులు ఉన్నారు.

## 10న శ్రీఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మన్యుసూక్త హోమం

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



స్థానిక విశాఖ మెయిన్‌రోడ్డు పూర్ణామార్కెట్ దరి శ్రీ ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో భాద్రపద పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో ఉదయం 9 గంటలకు మన్యుసూక్తహోమం జరుపు బడునని, ఈ మన్యుసూక్తం ఫలితం నరఘోష, ఋణబాధ, శత్రుబాధ నివారణ, గ్రహదోష, శాంతి కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పూజా రుసుము 516/-లుగా తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## శ్రీసిద్ధాంజనేయస్వామి ఆలయంలో సింధూర అర్చన



అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

సామూహిక సుందరాకాండ పారాయణ జాతీయ రహదారి సూర్యనగర్లో వేంచేసియున్న శ్రీ యోగసిద్ధాంజనేయ స్వామివారి ఆలయంలో స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు విశేష అర్చనలు సింధూర అర్చన చేశారు. సన్నిధిలో భక్తులచే సామూహిక సుందరాకాండ పారాయణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ఆలయకమిటీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వ యకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజుకు స్వయంగా విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతిపత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు. మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిస్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటరుల కె అనిల్‌కుమార్‌రాజు, పి.ఉషశ్రీ, నీలి రవి, పైడిరమణ, కిరణ్‌రాజు, వసంతల అప్పారావు, బాబురావు, కోడూరి సుశీల, జి కృపా, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న రొంగలి కుటుంబం

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానంలోని కలియుగ దైవం, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులు శ్రీ వెంకటేశ్వరస్వామిని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం కుటుంబంతో పాటు దర్శించుకున్నారు. శ్రీ స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం శ్రీస్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సంజీవయ్యనగర్‌లో మెగా మెడికల్ క్యాంప్ ప్రారంభించిన జాన్‌వెస్లీ

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



సంజీవయ్యనగర్‌లో సిఎల్‌సి మినిస్ట్రీస్ అధినేత సుధీర్‌కుమార్ మహంతి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ బొల్లవరం జాన్‌వెస్లీ పాల్గొని మెడికల్ క్యాంపు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ఎంతో ప్రాధాన్యం ఇస్తూ వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారని అలాంటి వైద్యసేవలను ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు. సుధీర్‌కుమార్ ఈ ప్రాంతానికి చేస్తున్న సమాజిక సేవలో చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాబోయే రోజుల్లో ఇంకా ఇలాంటి సేవలు సమాజానికి చేయాలని జాన్‌వెస్లీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫ్రెడ్ మహంతి, నెల్లూరు మెడికల్ టీం సభ్యులు రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఉపాధ్యాయురాలు గీతాంజలికి స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్న సైన్స్ విభాగానికి చెందిన అధ్యాప కురాలు డా.కె గీతాంజలికి కళాశాల ప్రిన్సిపాల్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ జోన్-1 డాక్టర్ ఎస్ శోభారాణి అభినందించారు. ఈ ఆత్మీయ సభలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వై.లక్ష్మి, ఏజీఓ డాక్టర్ కె సుధ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డి అరుణపద్మ అధ్యాపకబృందం, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగృహాల కేటాయింపులో న్యాయం చేస్తా

### డ్రా ద్వారా గృహాల కేటాయింపు చేసేలా కృషిచేస్తా : చిలకపేట బాధితులకు వైవీ సుబ్బారెడ్డి హామీ



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

స్థానిక 39వ వార్డు, చిలకపేటలో నిర్మితమైన టిడ్కో గృహాల కేటాయింపులో డ్రా లేకుండా ఇష్టానుసారంగా కేటాయింపులు చేశారంటూ ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డికి బాధితులు ఫిర్యాదు చేశారు. మంగళవారం విశాఖ వచ్చిన వైవీ సుబ్బారెడ్డిని ఎయిర్‌పోర్టులో చిలకపేట బాధితులు ఆయన్ని కలిసి... ఇప్పటివరకు జరిగిన విషయాలను వైవీ సుబ్బారెడ్డికి వివరించారు. డ్రా తీయకుండా.. గృహాలను కేటాయించారని, 65పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు రెండు, మూడు అంతస్తుల్లో వున్న గృహాలను తీసుకోవాలంటూ అధికారులు హుకుం జారీచేశారంటూ వైవీ సుబ్బారెడ్డికి వివరించారు. డ్రా తీయకుండా స్థానిక ప్రజాప్రతినిధికి తొత్తుగా వ్యవహరిస్తూ... ఆ గృహాలను తీసుకోవాలంటూ.. సచివాలయ సిబ్బంది వత్తిడి తెస్తున్నారంటూ బాధితులు సుబ్బారెడ్డికి వివరించారు. సమస్యను విన్న వైవీ సుబ్బారెడ్డి... న్యాయం జరిగే టట్లు చూస్తానని, అందరి సమక్షంలో డ్రా తీసి.. బాధిత కుటుంబాలకు గృహాలను కేటాయించేటట్లు చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరును ఇవ్వడమే నా లక్ష్యం

### న్యాయంపూడి గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావు

నక్కపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త





పాయకరావుపేట నియోజక వర్గంలో ప్రతీ మారుమూల ప్రాంతానికి ఇంటింటికి పైలెట్ ప్రాజెక్టు ద్వారా త్రాగునీటిని అందించడమే నా ప్రధాన లక్ష్యమని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు అన్నారు. ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గడపకగడపకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని న్యాయంపూడి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ, మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ ఆధ్వర్యంలో సర్పంచ్ రెడ్డి వరహాలు, పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బాబూరావు, గడపగడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయంపై వృద్దులు, మహిళలు, యువకులు, గృహిణులను అడిగి తెలుసుకున్నారు. పథకాలన్ని సక్రమంగా అందుతున్నాయని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో నిరుపేదలైన కొంతమంది మంది ఇళ్లస్థలాలు లేవని, ఇళ్లు లేవని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన తక్షణమే అర్హులైన వారిని గుర్తించి, వారికి ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సొంత స్థలం ఉంటే ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారు. అనంతరం ఒక వృద్ధుడు వికలాంగుల పింఛన్ మంజూరుకోసం ఎమ్మెల్యేను కోరారు. న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఎంపిటిసి ఆకేటి గోవిందరావు సి.హెచ్.బి అగ్రహారం, వెదుర్లపాలెం గ్రామానికి జలసిరి ద్వారా మంజూరైన 50 లక్షల రూపాయలు పనులు త్వరగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి ఆకేటి గోవిందరావు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చూపించిన మార్గంలో ప్రయణిస్తున్న ప్రజలకు సేవలందించడమే నా ప్రధాన లక్ష్యమని అన్నారు. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతానని, అన్ని గ్రామాలపై పూర్తిస్థాయిలో పట్టుఉందని అన్నారు. ప్రధానంగా విద్యా, వైద్యం, త్రాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని, ప్రజల దీవెనలు ఎప్పుడు ఉండాలని అన్నారు. ఆయనతో పాటు సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, వైకాపా నాయకులు గూటూరు శ్రీను, శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవిందు, కరణం ఈశ్వరరావు, వెదుర్ల వెంకటరమణ, బచ్చల రాజు, వెదుర్ల పాపారావు, సర్పంచ్ వెదుర్ల వరలక్ష్మి, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్ఆర్‌డి వెంకట నారాయణ, ఏపీఓ ఈశ్వరరావు, కార్యదర్శి నర్సింహరావు, పలువురు మండలస్థాయి అధికారులు ఉన్నారు.

## కళ్యాణ్‌దాస్ మహారాజ్, యోగింద్రసింగ్ యాదవ్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన చారిత్రాత్మకమైన అయోధ్య హనుమాన్ దేవాలయ పీఠాధిపతి అయోధ్య హనుమంతుని సేవలో నిత్యం అన్నదానం చేస్తూ గొప్ప సేవాభావం కలిగి ప్రపంచంలో అనేకమంది ప్రముఖులతో నిత్యం బిజీగా వుండే స్వామిజీ బాబా కళ్యాణ్‌దాస్ మహారాజ్‌కి, కార్గిల్ విజయ వీరుడు సుబేదార్ మేజర్, హానరరీ కెప్టెన్ పివిసి కమిషన్ మెంబర్ కార్గిల్ యుద్ధ సమయంలో 17 బుల్లెట్లు శరీరంలోకి దిగిన ఆత్మవిశ్వాసం కోల్పోకుండా కార్గిల్ విజయంలో కీలకపాత్ర పోషించిన భారతదేశంలో సైన్యంలో అత్యున్నత పురస్కార గ్రహీత పరమవీరచక్ర పొందిన



యోగేంద్ర సింగ్ యాదవ్‌లు మంగళవారం తిరుమల తిరుపతి దేవస్థానం విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పలికారు. అనంతరం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు ఆలయ సాంప్రదాయం ప్రకారం అందజేశారు. దర్శన అనంతరం స్వామిజీ కళ్యాణ్‌దాస్ మహారాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, సచివాలయ వ్యవస్థను కొనియాడారు. టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతిలో ప్లాస్టిక్ లేకుండా చేపడుతున్న చర్యలు, నిరంతరం లక్షల్లో వస్తున్న భక్తులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ అయోధ్య హనుమాన్ దేవాలయ పీఠాధిపతులు నిరంతరం ప్రపంచ వ్యాప్తంగా పలువురు ప్రముఖులతో పాటు దేశ ప్రధాని మోధి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అనేకమంది మంత్రులు, వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులు, రాజకీయ ప్రముఖులు సందర్శనతో ఎల్లప్పుడూ బిజీగా వుండే శ్రీ కళ్యాణ్‌దాస్ మహారాజ్ తిరుమల రావడం, శ్రీహరిని దర్శించుకోవడంతో పాటు తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా వుందని విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ అన్నారు. ఈ నేపధ్యంలో శ్రీ కళ్యాణ్‌దాస్ మహారాజ్‌ను సన్మానించే అవకాశం కలగడం, గొప్ప వరంగా భావిస్తున్నానని అన్నారు.

## జాతీయ బాడీ బిల్డింగ్ పోటీల్లో తేజాకు బంగారు పతకం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



బెంగుళూరులో ఈనెల 3, 4 తేదీల్లో జరిగిన 70వ జాతీయ బాడీ బిల్డింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున బరిలోకి దిగిన విశాఖ బాడీ బిల్డర్ కట్టా తేజా బాబా బంగారు పతకం సాధించారు. తేజా గతంలో ఐదు సార్లు మిస్టర్ ఆంధ్రలో బంగారు పతకం సాధించారు. ఎన్ఎడి ఏరియాలో ఉన్న ఏరినా ఫిట్నెస్ జిమ్ కోచ్ గేదెల వెంకటేష్ శిక్షణలో రాటుదేరిన తేజాకు జాతీయ స్థాయిలో పతకం సాధించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆంధ్ర అమెచ్యూర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తేజాను అభినందించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎస్ శివశంకర్, కిలాని గణేష్, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కంచర్ల అచ్యుతారావు తేజాను సత్కరించారు. వచ్చేఏడాది జనవరిలో 71వ జాతీయ బాడీ బిల్డింగ్ పోటీలు ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించడానికి ఇండియన్ ఫిట్నెస్ అండ్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ అనుమతి ఇచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దాడి రవికుమార్, ఆంధ్ర అమెచ్యూర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్.జోగిరాజు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



విశాఖపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రోటరీ వైజాగ్ అధ్యక్షులు రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సువర్ణకుమార్‌తో పాటు వైజయంతిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రోటరీ వైజాగ్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు దేశ నిర్మాతలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ కాళీ ప్రసాద్, నగేష్‌కుమార్, చలమాజీ గుప్తా, శశి జైస్వాల్, ఎఎన్ గోపాల్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గీతం మూట్‌కోర్టు పోటీల విజేత భోపాల్ జట్టు

రుషికొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులలో విషయ పరిజ్ఞానం వాదనా పటిమను పెంచడానికి గాను గత నాలుగు రోజులుగా గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి మూట్‌కోర్టు పోటీలలో భోపాల్‌కు చెందిన నేషనల్ లా ఇనిస్టిట్యూట్ యూనివర్సిటీ ప్రథమ స్థానంలో నిలిచింది. గీతం వ్యవస్థాపకుడు స్వర్గీయ డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలలో విజేతల వివరాలను గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ గీతం మూట్ అండ్ అడ్వకసి కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ అనితారావు మంగళవారం ప్రకటించారు. పోటీలలో బెంగళూరుకు చెందిన క్రిస్టి విశ్వవిద్యాలయం ద్వితీయ స్థానంలో నిలవగా ఉత్తమ రీసెర్చర్ అవార్డుకు నాగపూర్‌లోని సింబయాసిస్ విశ్వవిద్యాలయం విద్యార్థిని అపూర్వ పాండే ఎంపికయ్యారని, ఉత్తమ స్పీకర్‌గా నేషనల్ లా ఇనిస్టిట్యూట్ యూనివర్సిటీ (భోపాల్) విద్యార్థి దివ్యాంశ్ మొరోలియా ఎంపికయ్యారని ప్రొఫెసర్ అనితారావు తెలిపారు. మేధో హక్కులకు సంబంధించిన కేసుల పరిష్కారంపై ఈ మూట్ కోర్టు పోటీలను నిర్వహించగా ఫైనల్స్‌లో విజేతలను నిర్ణయించడానికి కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాజశేఖర్ మంతా, మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సెంధిల్ రామమూర్తి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారని తెలిపారు. దేశంలోని దాదాపు 20 న్యాయ విశ్వవిద్యాలయాల నుంచి విద్యార్థి జట్లు పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు.

## ఓవర్ లోడ్ ప్రయాణం ప్రమాదకరం

### ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్ -1 ట్రాఫిక్ సిఐ లీలారావు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

వాహనదారులు రహదారి నిబంధనలు పాటించాలని ఈస్ట్ ట్రాఫిక్ సర్కిల్-1 ట్రాఫిక్ సిఐ లీలారావు అన్నారు. ఈమేరకు మంగళవారం ఫోర్త్ టౌన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి శాంతిపురం కూడలి వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రహదారిపై రాకపోకలు సాగిస్తున్న ఆటో డ్రైవర్లకు ఆయన పలు సూచనలు అందించారు. ఆటో డ్రైవర్లు అన్ని ధృవీకరణ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జాతీయ రహదారిపై రాకపోకలు సాగించడం ప్రమాదకరమని, సమీప సేఉ మార్గంలో పరిమిత వేగంతో మాత్రమే ఆటోలు ప్రయాణిం చాలన్నారు. ఓవర్ లోడ్‌తో ప్రయాణం ప్రమాదకరమని అన్నారు. పరిమితికి మించిన ప్రయాణికులను అనుమతించవద్దని, తనిఖీల్లో అటువంటి వారిని గుర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా ఆటోలకు క్రమం తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు. జాతీయ రహదారిపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు, భారీ వాహనాలు వెళ్తున్నప్పుడు నిర్ణీత దూరం పాటించాలని సూచించారు. నాణ్యత కలిగిన హెల్మెట్ ధరించాలని, ప్రమాదంలో ఎక్కువ శాతం హెల్మెట్ ధరించని వారే ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ సిఐ లీలారావుతో పాటుగా ట్రాఫిక్ మహిళ ఎస్ఐ వాణిశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇరువర్గాలు కొట్లాట - ఇరువురి తీవ్రగాయాలు

### ఆస్పత్రికి తరలింపు





నక్కపల్లి, సెప్టెంబర్6, ప్రభాతవార్త:

పశువులు వ్యాపారంలో పంతాలకు పోయి చివరకు ఒకరుపై ఒకరు దాడి చేసుకునే పరిస్థితి మండలంలోని ఉపమాక శివారు మనభవానిపాలెంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గొర్ల దేవుళ్లు, మనబాల చిన్నారావు, అదే గ్రామానికి చెందిన కొలిబాని శ్రీను, అప్పారావు, గొర్ల బుజ్జి, కె.నానాజీ, కె.రత్నంలు అనకాపల్లి జిల్లా పరవాడ పశువుల సంతకు వెళ్లారు. సంతలో దేవుళ్లు , చిన్నారావులు పశువులను బేరంచేసి అడ్వాన్సు ఇచ్చారు. అదే సంతలో ఉన్న కొలబాని శ్రీను, అప్పారావు, బుజ్జి, చిన్నారావులు వారు బేరం ఆడిన పశువులను వీరు కూడా బేరం ఆడటంతో ఘర్షణపడ్డారు. ఆ మనస్పర్థలు అక్కడితో వదిలేయకుండా కొలబాని శ్రీను ముందుగా ఇంటికి చేరుకొని వారితో తగాదాకు సిద్ధమయ్యాడు. ఈ విషయాన్ని గమనించని చిన్నారావు, దేవుళ్లు మనభవానిపాలెం వస్తుండగా వీరిపై దాడి చేశారు. ఈ దాడిలో చిన్నారావు, దేవుళ్లుకు బలమైన గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని తలకు, కాళ్లకు బలమైన గాయమైన ఇరువురి పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో విశాఖపట్నం ఆస్పత్రికి తరలించారు. చిన్నారావు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ.ఎస్.ఐ ఎన్.సత్యనారాయణ కేసునమోదు చేశారు. ఈ కొట్లాట గ్రామంలో వ్యాపించడంతో ముందస్తుగా సి.ఐ నారాయణరావు ఆదేశాల మేరకు పికెట్ ఏర్పాటు చేశారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నబాబు

ఎలమంచిలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



ఎలమంచిలి నియోజక వర్గం అచ్చుతాపురం మండలం ఎంజెపురం సచివాలయం ఎంజె పురం గ్రామంలో మంగళవారం ఎలమంచిలి శాసనసభ్యులు యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ళ పాలనలో వారి కుటుంబాలకు



అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కాపులుప్పాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముత్తంశెట్టి

అల్లిపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



పరదేశిపాలెం 4వ వార్డు కాపులుప్పాడ, సచివాలయం కల్లివానిపాలెం, సోమన్న పాలెంలో రెండవ రోజు మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా భీమిలి నియోజకవర్గం మాజీ మంత్రి, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని ప్రజలందరి వద్దకు వెళ్ళి వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏవిధంగా చేరుతున్నాయో అడిగి



తెలుసుకున్నారు. ఎక్కడికి వెళ్ళిన ప్రజలలో మంచి స్పందన వుందని తెలిపారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావు కొంతమంది తీసుకువచ్చిన సమస్యలపై స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభిమానులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గీతం ఆధ్వర్యంలో గర్భిణులకు పోషకాహార కిట్‌ల పంపిణీ



రుషికొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

పోషకాహార వారోత్సవాలలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మహిళా సాధికారిక విభాగం (గీతం విమెన్ ఎంపర్‌మెంట్ సెల్) ఆధ్వర్యంలో స్థానిక పెదజాలరిపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్, స్థానిక శాసనసభ సభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు గర్భిణి స్త్రీలకు పోషకాహార కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకాహారం లోపం వల్ల పుట్టే పిల్లలలో శారీరక లోపాలు తలెత్తుతాయన్నారు. బాలలకు మహిళలకు పోషకాహారం తగినంత ఇవ్వడం ద్వారా దేశ విద్యా, ఆర్థిక ఆరోగ్య రంగాలలో ప్రమాణాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం మహిళా సాధికారిక విభాగం చైర్‌పర్సన్ డాక్టర్ సురేఖ చల్లా, కన్వీనర్ డాక్టర్ స్వాతి చిక్కాల ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి డాక్టర్ ఎమ్‌వివి మురళీమోహన్ జిమ్‌సర్ ఆసుపత్రి గైనకాలజీ విభాగం వైద్య నిపుణులు డాక్టర్ రాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోషకాహార లోపాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను పోషకాహార నిపుణురాలు పి మానసలక్ష్మీ వివరించారు. విటమిన్‌లు, సూక్ష్మపోషకాలు అధికంగా ఉండే తాజాపండ్లు కూరగాయాలతో పాటు చిరు ధాన్యాలతో చేసిన మాల్ట్‌లను తీసుకోవడం ద్వారా పోషకాహార లోపాలను అధిగమించవచ్చునని తెలిపారు. సరైన పోషకాలు లభిస్తే బాలలలో మహిళలలో అనారోగ్యాలకు అడ్డుకట్ట వేయవచ్చునన్నారు. స్థానిక నాయకులు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, అంగన్‌పూడి సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ సృజనాత్మక శక్తికి ప్రత్యామ్నాయం లేదు

### గీతంలో అమెరికా డిజైనింగ్ నిపుణుడు భానోజ్

రుషికొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



మానవ సృజనాత్మక శక్తికి ప్రత్యామ్నాయం అంటూ లేదని ముఖ్యంగా కంప్యూటర్లు ఆటోమేషన్ వంటివి ఎప్పటికీ పోటీ కాదని అమెరికాలోని న్యూజెర్సీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ బి డి మెడికల్ ఫార్మా స్యూటికల్స్ సిస్టమ్స్ సీనియర్ స్టాఫ్ ఇంజనీర్ డాక్టర్ సి త్రివిక్రమ భానోజీరెడ్డి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహించిన కార్యక్రమంలో మంగళవారం ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. నూతన ఆవిష్కరణలు, అధునాతన ఉత్పత్తులను మార్కెట్‌లో పరిచయం చేయగలిగే పరిశ్రమలు మాత్రమే భవిష్యత్తులో పోటీని తట్టుకు నిలబడగలదన్నారు. గత దశాబ్ది కాలంలో మానవ వనరులపై అధ్యాయనాల ద్వారా నేటి యువతరం ఎలాంటి విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి అనేది స్పష్టంగా గుర్తించారని తెలిపారు. ప్రపంచం వ్యాప్తంగా వస్తున్న మార్పులను ఆకళింపు చేసుకుని నూతన సాంకేతిక పరిజ్ఞానం పెంచుకునే యువతకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ మార్గాలలో విషయ పరిజ్ఞానాన్ని సేకరించడం తాము పనిచేసే సంస్థల నిర్వహణ విధానంలో పాలు పంచుకోవడం, నూతన ఆవిష్కరణల ద్వారా సంస్థ ప్రగతిలో భాగస్వాములు కావడం అవసరమన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి శ్రీనివాస్, కార్యక్రమ కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ రామోహనరావు, డాక్టర్ ఆర్ భానుపవన్, డాక్టర్ ఎ.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.


CHANGE OF NAME

★I, KAMMELLA PUSHPAVATHI (Old name) W/o Kammella Bangaruvarma R/o 3-69, Bheemali, Lakkavarapukota, Vizianagaram, changing my name from Kammella Push pavathi (OLD Name) to KAMMELLA PUSHPA LATHA (New Name) W/o Kammella Bangaru varma hence forth being called as KAMMELLA PUSHPALATHA (New Name) for all purposes.5.

(Ro.No.28760)


## రికార్డులు పరిశీలన - సంతృప్తి

నక్కపల్లి, సెప్టెంబర్6, ప్రభాతవార్త:

నక్కపల్లి సచివాలయాన్ని డిఎల్‌డిఓ ఉదయ్‌శ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓఆర్‌డి వెంకట నారాయణల ఆధ్వర్యంలో రికార్డులు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయితీకి సంబంధించి నిర్వాహణ సక్రమంగా ఉండటం గమనించిన ఆమె ఈ.ఓ. పంచాయితీ కార్య దర్శి పి.వి.పి. రాజశేఖర్‌ను అభినం దించారు. రికార్డుల నిర్వాహణ విధంగా ఉండాలని సచివా లయ సిబ్బం ది కార్యాలయానికి సంప్ర దించి సేవలను ప్రజలకు అందేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.


వార్త కంప్యూటర్ ఆపరేటర్ కావలెను

కంప్యూటర్ ఆపరేటర్‌కు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ

కంప్యూటర్ ఆపరేటర్ కావలెను

రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-09-2022 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి. ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312

## సింధూర అలంకరణలో స్వయంభూ విఘ్నేశ్వరుడు



చోడవరం, సెప్టెంబరు 6 (ప్రభాతవార్త)

చోడవరంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో విడవ రోజున మంగళవారం స్వామివారు సింధూర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సింధూర అలంకరణలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అంతర్జాతీయ యూత్ గేమ్‌లో అరకు యూత్ విజయం

**అభినందనలు తెలిపిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలదేవ్**

అరకులోయ, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త)



ఇటీవల యూత్ గేమ్స్ కౌన్సిల్ ఇండియా వారి ఆధ్వర్యంలో నేపాల్ పోఖరా సిటీలో ఆగస్టు 26 నుండి 30 వరకు జరిగిన రెండవ ఇంటర్నేషనల్ ఇండోనేపాల్ సిరీస్ 2022 యూత్ గేమ్స్‌లో భారతదేశ తరఫున సింగిల్స్, డబుల్, మిక్స్‌డ్ డబుల్ బ్యాడ్మింటన్ కేటగిరీలో, బాక్సింగ్ పోటీలో అరకులోయ చెందిన గంగరాజు, ప్రదీప్, శ్రీనివాస్, అరుణ్ కుమార్ (ఎన్‌బిఎ) చంద్రశేఖర్, ప్రసన్నకుమార్ బంగారు పతకాలు సాధించారు. గిరిజన ప్రాంతం నుండి మన దేశం తరఫున అంతర్జాతీయ ఇండోనేపాల్ అటలో విజయం సాధించి మన అరకులోయ పేరును అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చిన బ్యాడ్మింటన్, బాక్సింగ్ విజేతలకు సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నది. క్రీడాకారులకు ప్రోత్సహిస్తూ డుంబ్రిగూడ ఎం.ఆ.ఓ. వి.త్రినాథరావు రూ.10వేలు అందజేశారని మరింత మంది దాతలు ముందుకు వచ్చి క్రీడాకారులకు ప్రోత్సహించాలని భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించడమైనది.

## సీతంలో ఉపాధ్యాయ దినోత్సవం



మాధవధార, సెప్టెంబర్6 (ప్రభాతవార్త)

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. జేఎన్‌టీయూ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కళాశాలలో సెప్టెంబర్ ఐదు నుంచి తొమ్మిది వరకు పోస్టర్ ప్రెజెంటేషన్లు వంటి వివిధ రకాల పోటీలు నిర్వహించి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపించాలని ఆదేశించడం సుపరిచితమే. సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయులకు డిబేట్‌లో పోటీ నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా భారత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఎక్సలెన్సీ అవార్డ్ అనే సంస్థ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలో ఉన్న వివిధ కళాశాలలలోని నలభై వేల మంది అధ్యాపకుల నుంచి నూట యాభై మందిని రకరకాల వర్గాలలో ఎంపిక చేసి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆంధ్రయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రసాద రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రా రెడ్డి, ఏఐసిటీఈ చీఫ్ కో ఆర్డినేటర్ బుద్ధా చంద్ర శేఖర్ సమక్షంలో వీరికి జ్ఞాపికలను అందించడం జరిగింది. వీరిలో నలుగురు సీతం ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు కావడం గర్వించ దగ్గ విషయం. సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ్‌కి లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డును, సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తికి విష్ణుచార్య అవార్డును, డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సి.రవికుమార్‌కి బెస్ట్ ఆచార్య అవార్డును, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి చెలపాక వెంకటలక్ష్మికి ఉత్తమ అధ్యాపిక అవార్డు రావడం హర్షించదగ్గ విషయం అని డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ్ తెలిపారు. అవార్డు గ్రహీతలను సత్య విద్యాసంస్థల సెక్రెటరీ అండ్ కరెస్పాండెంట్ డా.బొత్సఝాన్సీలక్ష్మి, చైర్మన్ బొత్స సత్యనారాయణ అభినందించారు.

## వరసిద్ధి వినాయకున్ని దర్శించుకున్న వైసీపీ నేతలు కేకే రాజు, బర్కత్ అలీ

విశాఖపట్నం, సెప్టెంబర్6 (ప్రభాతవార్త)



సిరి స్పెల్లర్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో మద్దిలపాలెం జాతీయ రహదారి గ్రీన్ గార్డెన్స్ వద్ద నున్న సంస్థ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుని పూజా మండపాన్ని వైసీపీ ఉత్తర నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ కె.కె.రాజు, స్థానిక కార్పొరేటర్ బర్కత్ అలీ, ఇతర నాయకులు సందర్శించి స్వామి వారికి విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా సిరి స్పెల్లర్స్ ఎండి పి.దుర్గా కృష్ణ ప్రసాద్ వారిని శాలువాతో సత్కరించారు. సంస్థ డైరెక్టర్ ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన చేపట్టారు. వరసిద్ధి వినాయకుని సన్నిధిలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం స్వామి వారి విగ్రహం ఊరేగింపు అనంతరం అనుపు మహోత్సవం నిర్వహిస్తారు.

## సచివాలయ వ్యవస్థతో మెరుగైన పాలన:ఎమ్మెల్యే

గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త)



గూడెం కొత్తవీధి మండలంలో దేవరాపల్లి గ్రామ సచివాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మంగళవారం సచివాలయాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం స్థాపించిన నాటినుండి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన పాలనకు తెర తీశారని ఆమె పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తామర్ల నరసింగరావు దేవరపల్లి సర్పంచ్ సిరిబల బుజ్జిబాబు, జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివరత్నం, పోతురాజు బాలయ్య, మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, మొరి రవి వైస్ ఎంపీపీలు సవ్వగిద్ధ ఆనంద్, లోత దేముడు ఎంపీటీసీలు కృష్ణమూర్తి, నాగమణి, రాజులమ్మ, సత్యనారాయణ, సర్పంచులు, కామలమ్మ, వీరేంద్ర ప్రసాద్ వంశీ కృష్ణ లోవకుమారి, నాగులమ్మ, నాగరాజు, మాజీ జెడ్పిటిసి మామిడి చందర్ రావు, మచ్చల మత్స్యరాజు సిసిసి చైర్మన్ ప్రసాద్, పాడి నూకరాజు, చింతపల్లి సర్పంచ్ దరిసెల ఉపాధ్యక్షులు దురియా పుష్పలత, తాజంగి ఎంపిటిసి అనూష, జీకేవీధి, ఎండీవో ఉమామహేశ్వరరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంతో చెరువు పనులు ప్రారంభం

గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త)



గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయితీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువు పనులను సర్పంచ్ నడిగొట్ల రాజు చేతులమీదుగా ప్రారంభించటం జరిగింది. సర్పంచ్ రాజు మాట్లాడుతూ సుమారు 22 లక్షలు వ్యయంతో అమృత్ సర్వర్ స్కీమ్‌తో ఈ చెరువు ద్వారా దిగువ నున్న సుమారు 500 ఎకరాల పంటపొలాలు సాగు చేసుకోటానికి, దారకొండ, పాకెరేవు, ఏనుగుబైలు, దారాలగొంది గ్రామాలకు రెండు నెలల పాటు రైతులకు పనికూడా చేసుకోటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మండల బీసీ సెల్ అధ్యక్షులు పిల్లా బుజ్జి, సీపీఏ జిల్లా కార్యదర్శి సుంకర, విష్ణుమూర్తి, వార్డు మెంబర్ గడుతూరి నర్సమ్మ, టెక్నికల్ అసిస్టెంట్ రామ్మూర్తి, వీఆర్ పి.లింగరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన



యలమంచిలి, సెప్టెంబర్6 (ప్రభాతవార్త)

యలమంచిలి మండలం ఏటికొప్పాక, తిమ్మాపురం గ్రామాల్లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు లైట్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్, సీడ్ మొబైల్ ఐసీటీసీ ఆధ్వర్యంలో తిమ్మాపురం, ఏటికొప్పాక గ్రామాల్లో సీడ్ మొబైల్ ఐసీటీసీ ద్వారా టార్గెట్ పీపుల్‌కి హెచ్ఐవి, ఎయిడ్స్ టెస్ట్ చేయడం జరిగింది. మొబైల్ ఐసీటీసీ కౌన్సిలర్ అర్జున్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేసుకోవాలని, అవసరమైన వారిని గుర్తించి 47 మందికి రక్తపరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. లింక్ వర్కర్ సూపర్ వైజర్ రమణ మాట్లాడుతూ హైఐవి, ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదు అంటిపెట్టుకోకే వ్యాధి కాబట్టి తగుజాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. లింక్ వర్కర్ అప్పలరస, ఎల్‌టి కె. కిషోర్, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులే మిన్న

భీమునిపట్నం, సెప్టెంబర్6 (ప్రభాతవార్త)



తగరపువలస గ్రంథాలయం దరి మాదిబత్తుల శ్రీనివాసరావు పేరాలసిస్ వలన ఆర్థిక ఇబ్బందులలో ఉన్న 25 కుటుంబాలను కలిసి వారికి నెలకు సరిపడా రైస్ ఏర్పాటు చేయడం జరిగింది. సహాయం చేసిన దాతలకు ఫుడ్ కేర్ యు, హెల్పింగ్ హేండ్స్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## తెదేపా కార్యకర్తల ఆత్మీయ సమావేశం

యలమంచిలి, సెప్టెంబర్6 (ప్రభాతవార్త)



యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మండల కార్యకర్తల ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ సభ్యత్వ నమోదు మరింత వేగ వంతం చేయాలని సూచించారు. అనకాపల్లి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయ బాబు మండల పార్టీ ప్రెసిడెంట్ రాజు అనకాపల్లి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు ఆనం వెంకట్రావు రెస్టారెంట్ సన్యాసినాయుడు మాజీ వైస్ ఎంపీపీ వాసు రాష్ట్ర మహిళా సాధికారిక ఉపాధ్యక్షులు రాజాని నారాయణమ్మ ఐటీడీపీ రాజాన వెంకట నాయుడు గంజి శ్రీనివాసరావు వల్లగాని నాగేశ్వరరావు రాజాన సోమనాయుడు మండల ప్రధాన కార్య దర్శి సన్యాసినాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

పీఎం పాలెం, సెప్టెంబర్6 (ప్రభాతవార్త)



మద్దిలపాలెం కృష్ణా కాలేజ్ పక్కన గల వై.ఎస్.ఆర్ పార్టీ ఆఫీస్‌లో మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి వచ్చిన ఎమ్మెల్యేలు శ్రీనివాసరావు, నాగిరెడ్డి, ఎంపీ ఎంవి సత్యనారాయణ, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కల్యాణిలు వచ్చారు. దీనిలో భాగంగా ప్రముఖ సామాజిక ప్రజా వైద్యులు - డా.కుప్పిలి సురేష్ బాబు మాట్లాడుతూ 18 నుండి 65 సంవత్సరాల మధ్య ఉన్న యువతీ యువకులు వారి వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి రక్తదానం చేసి ప్రాణదానం చేయవచ్చని ఒకసారి రక్తదానంతో మూడు జీవితాలను నిలబెట్ట వచ్చన్నారు. పార్టీ కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. వారికి ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ సభ్యులు అశోక్, లక్ష్మీనారాయణ, నగర మేయరు హరి వెంకట కుమారి పాల్గొన్నారు.

## రాజ్‌మా విత్తనాల పంపిణీ



జి.మాడుగుల, సెప్టెంబర్6 (ప్రభాతవార్త)

జి.మాడుగుల మండలం పాల మామిడి గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం రాజ్‌మా విత్తనాలను 90% సబ్సిడీతో పాల మామిడి గ్రామపంచాయితీ ప్రజలకు, 2000 కేజీలు ప్రాచీన విత్త నాలు పంపించడం జరిగింది. ప్రభుత్వం వారు అందిస్తున్నటువంటి సబ్సిడీ విత్తనాలను ప్రజలందరూ కూడా వినియోగించుకోవాలని, స్థానిక సర్పంచ్, సురబంగి, రామకృష్ణ, చెప్పడం జరిగింది. ఎంపిఓ పీ.కుమారి, ప్రశాంత్ కుమార్, ఎస్.జ్యోతి, కాంచన, పార్టీ సీనియర్ నాయకులు, ఎస్. ప్రశాంత్, పి.ఆంధ్రయ్య, పి.తాతారావు, వాలంటీర్స్, పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు రాజ్‌మా చిక్కుళ్ల పంపిణీ

జి.మాడుగుల, సెప్టెంబర్6 (ప్రభాతవార్త)



సొలభం పంచాయితీ సచివాలయం-2 గొందిపాడు గ్రామంలో రైతులకు రాజ్‌మా చిక్కుళ్లను స్థానిక సర్పంచ్ ఐ.హనుమంతరావు చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిటిసి చిన్నారావు, మాజీ ఎంపీటీసీ బాలయ్యదొర, అగ్రికల్చర్ అసిస్టెంట్ సతీష్ మహిళా పోలీస్, వార్డు మెంబర్ జి.సత్యనారాయణ, ఐ.మత్యకొండబాబు, వాలంటీర్లు రైతులు పాల్గొన్నారు.

## దరఖాస్తుదారులను వేధిస్తే సహించేది లేదు

**మ్యుటేషన్ల దరఖాస్తులు కారణం లేకుండా తిరస్కరిస్తే చర్యలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



పాడేరు,సెప్టెంబర్6, ప్రభాతవార్త

మ్యుటేషన్ దరఖాస్తుదారులను వేధిస్తూ పదే పదే తిప్పటం సరికాదని, అంతే కాకుండా విఆర్‌ఓ లాగిన్‌లో రిజెక్ట్ చేయటం జరుగుతోందని, అటువంటి సందర్భాలలో ఆయా తహశీల్దార్లపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. మంగళవారం కలక్టరేట్ విసి హాల్ నుండి మండల స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్ దరఖాస్తుదారులకు కుటుంబ సభ్యుల ధృవీకరణ, నోటరీ అఫిడవిట్ లేకుండా సిసిఎల్ఏ సూచనల ప్రకారం మ్యుటేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొంతమంది తహశీల్దార్లు పట్టించుకోటం లేనందున చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్‌ను వారితో సమీక్షించి మ్యుటేషన్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. 11 మండలాలు తిరిగి విఆర్‌ఓల పని తీరుపై అసంతృప్తి వ్యక్త పరిచిన సబ్ కలెక్టర్ 15 మంది విఆర్‌ఓలకు నోటీసులు జారీ చేశామని సబ్ కలెక్టర్ తెలిపారు. సచివాలయ సిబ్బందిని తరచూ సమీక్షించాలని, సచివాలయ సిబ్బంది యూనిఫారం ధరించేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒలను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి డిఆర్‌ఓ బి.దయానిధి, మండలాల నుండి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులు రోణంకి గోపాల కృష్ణ, సూరజ్ గనోరే, తహశీల్దార్లు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## స్త్రీ పురుషుల మధ్య వివక్షత ఉండకూడదు : డా.సుజాత

పాడేరు, సెప్టెంబర్6, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పాడేరులో మంగళవారం జిల్లా స్థాయిలో గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ (లింగ ఎంపిక నిషేధ చట్టం) 1994 గూర్చి అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి డా.బి.సుజాత మాట్లాడుతూ సమాజంలో స్త్రీ, పురుషులు ఇరువురు సమనమే నని వారి మధ్య ఏ వివక్షత ఉండకూడదని పురుషుడు కంటే స్త్రీ ఏ విషయములోను తక్కువ కాదని పుట్టబోయేది ఆడ మగా అని లింగ నిర్ధారణ చేయడం చట్ట పరంగా నేరమని స్త్రీ గృహ హత్యలు, పుట్టబోయేది ఆడ శిశువని తెలుసుకుని గర్భస్రావము చేయించుట ద్వారా హత్య చేయడం చాలా విచారించవలసిన విషయమని తెలియజేశారు. దీనిని అరికట్టేందుకు చట్టాన్ని 1994లో అమలులోకి తెచ్చారని ఈ చట్టాన్ని గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని ఇందుకు అందరూ కృషి చెయ్యాలని తెలియజేశారు. డా. అదనపు వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా.లీలప్రసాద్, డి.టి.సి.ఓ. డా.టి.విస్వేస్వర నాయుడు, పీ.ఓ.డి.టి.టి. డా.ఎల్.భారతిదేవి, జిల్లా ఎక్స్టెన్షన్, మీడియా ఆఫీసర్ ఓ.రవికుమార్, డి.ఎల్.పి ఓ. పీ.ఎస్. కుమార్, పీ.డి. డబ్ల్యూడి అండ్ సీడీ సుర్యలక్ష్మి ఎపెడిమిక్ సెల్ ఆరోగ్య విస్తరణాధికారి జి.సింహాద్రి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్యకర్తలు అన్ని గ్రామాలు సందర్శించాల్సిందే: కలెక్టర్



పాడేరు,సెప్టెంబర్6, ప్రభాతవార్త

ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు వారి పరిధిలోని అన్ని గ్రామాలు క్రమం తప్పకుండ సందర్శించి ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. మంగళవారం ముంచింగిపుట్టు మండలం లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఆరోగ్య కార్యకర్తలు కోవిడ్ ప్రికాషనరి వ్యాక్సిన్లను వెయ్యాలని ఆదేశించారు. ఆర్సిహెచ్ డాటాను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. గర్భిణులను ఆసుపత్రి ప్రసవాలకు ప్రోత్సహించాలని, హైరిస్క్ గర్భిణుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య సిబ్బంది యూనిఫారం ధరించాలని కలెక్టర్ స్పష్టం చేసారు. పిహెచ్‌సికి త్రీ ఫేజ్ విద్యుత్ కోసం సిబ్బంది అడుగగా కలెక్టర్ స్పందిస్తూ వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడారు. అనంతరం అదే మండలంలో మాకవరం, దొడుపుట్టు గ్రామాల సచివాలాయమును కలెక్టర్ సందర్శించారు. ఆయా గ్రామాలలో ఆర్‌ఓఎఫ్ఆర్ పట్టాలను పంపిణీకి సిద్ధం చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అక్కడి సర్పంచ్ మాకవరం నుండి జోలాపుట్‌కు పడవ ప్రయాణమే మంచిదని, తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో చేరుకుంటామని అందుకు బోటు మంజూరు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ స్పందిస్తూ బోటు ఏర్పాటుకు అంచనాలతో నివేదిక అందచేస్తే పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామని సర్పంచ్‌కు తెలిపారు.

## భక్తి మార్గమే సకల జీవకోటికి శరణ్యం : టిడిపి రాష్ట్ర కార్యదర్శి

భీమునిపట్నం,సెప్టెంబర్ 06, ప్రభాతవార్త



యువత చెడు మార్గం అనుసరించకుండా సన్మార్గంలో నడిపేది భక్తి మార్గమేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు తెలిపారు. వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఎగువపేటలో సోమవారం ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన అన్నదానం కార్యక్రమాన్ని గంటా నూకరాజు ప్రారంభించారు. నేటి సమాజంలో యువత పక్కదారి పడుతున్నారని, వినాయక చవితి, దేవి నవ రాత్రులు లాంటి ఉత్సవాలు చేయడం ద్వారా ప్రేమ అనురాగం పెరుగుతాయన్నారు. ఎగువ పేట గ్రామ పెద్ద వాసుపల్లి గరగయ్య, అల్లిపిల్లి గురువులు (టాగూరు), గొరపల్లి సన్యాసిరావు, ఉత్సవ కమిటీ సభ్యులు కారి శ్యామ్ కుమార్, గరికిన నరేంద్ర, అల్లిపిల్లి నరేష్, బర్రి ఎల్లజీ, కారి లోకేష్, గరికిన రాజేష్, పీరుపల్లి నాగరాజు, మట్టా హరీష్, పీరుపల్లి రమేష్, వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## గృహ సంపర్క్ అభియాన్



భీమునిపట్నం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ కార్యకర్తను వారి ఇంటికి వెళ్ళి కలుసుకొనే గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం భీమిలి పెద్ద బజార్ శక్తి కేంద్రంలో భీమిలి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామా నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్, మండల గృహ సంపర్క్ అభియాన్ ఇన్‌చార్జ్ వాసుపల్లి శ్రీహరి, భీమిలి అర్బన్ మండల అధ్యక్షురాలు కంటుభుక్త సునీతలు, మండల ఉపాధ్యక్షురాలు, పెద్ద బజార్ శక్తి కేంద్ర ప్రముఖ్ పోలుబోతు విజయ, మండల కార్యవర్గ సభ్యురాలు వాసుపల్లి శ్రీదేవిలు పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్టు డే

చోడవరం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కేసి గుప్తా జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న వాసవి వారో త్సవాలలో భాగంగా ఆరో రోజైన మగళవారం వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యం లో జర్నలిస్ట్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం జర్నలిస్ట్ ఫారం సభ్యులని వాసవి యూత్ క్లబ్ సభ్యులు వాసవి మాత దేవాలయమునకు ఆహ్వానించి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ మల్టిపుల్ ఉపాధ్యక్షుడు కలగర్ల శేషు చేతులు మీదుగా జర్నలిస్ట్‌లను ఘనంగా సత్కరించి దేవాలయం అర్చకులు మంగళంపల్లి శ్రీకాంత్ శర్మచే ఆశీర్వచనం అందజేశారు. మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ కలగర్ల శేషగిరిరావు, రీజనల్ చైర్మన్ బలబద్రుని రాజేష్, జోన్ చైర్మన్ ఉప్పల కృష్ణా, యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఉప్పల చినరాజలింగ గుప్తా, నాళంమూర్తి, యూత్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కేతవరపు రామకృష్ణ, సెక్రెటరీ బత్తుల శ్రీనివాస్, ట్రెజరర్ మణికొండ చక్రవర్తి, యూత్ క్లబ్ డైరెక్టర్స్ కొల్లూరు కుమార్, చెరుకూరు లావరాజు, బత్తుల శేఖర్, కేశవరపు బాలాజీ, కొత్త రాజు, వికేఎస్ పి.ఇన్‌చార్జ్ పూసర్ల కిరణ్ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష బిల్వార్చన



మాడుగుల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మాడుగులలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక మూడు రోడ్ల జంక్షన్ వద్ద గల బాల వినాయక ఉత్సవాలలో మంగళవారం లక్ష బిల్వార్చన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, సహస్ర కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ప్రధాన అర్చకుడు పట్టిశపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చక బృందం గణేష్ మాలధారణ భక్తులు కలసి పూజలు నిర్వహించారు. గ్రామంలో గల అనేకమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బాలవునాయక సంగ సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు నిధులు కేటాయించండి: మాజీ మంత్రి కిడారి

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ పరిధిలో దారెల గ్రామంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ టీడీపీ నాయకులతో కలిసి పర్యటించారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన మారుమూల గ్రామాలలో సీసీ రోడ్లు సమస్య అధికంగా ఉందని రాష్ట్ర వైసిపి ప్రభుత్వం పంచాయితీ నిధులు దారి మళ్లించిన పరిస్థితి నెలకొందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సీసీ రోడ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, మండల జనరల్ సెక్రటరీ జగత్ రాయ్, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, తడిపుట్టు సర్పంచ్ సోమెలి లక్ష్మయ్య, టీడీపి మండల ఉపాధ్యక్షురాలు కీల్లో సన్యసమ్మ, వనభాసింగి సర్పంచ్ లక్ష్మణ్, టీడిపి సీనియర్ నాయకులు కిరసాని, లైకోన్, కొల్లో లైకోన్, మండి కిషోర్, నీలకంఠ పాత్రో, పెలమలా చిరంజీవి, కిముడు రామదాసు, కొచ్చొ కామరాజు, చెండ గోపాల్, అడికటియ ఈశ్వరరావు, సమరెడ్డి ఆనంద్, దేవేంద్రుడు, పుండారి, రాము, మద్దు టీడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గడుతుల వీరయ్య సంస్మరణ దినం

**పాల్గొన్న మాజీ మంత్రి కిడారి, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహాం**

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామంలో అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి గడుతుల మురళి తండ్రి గడుతుల వీరయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మరణించిన విషయం తెలిసిందే. మంగళవారం నాడు దారెల గ్రామంలో సంస్మరణ దినం సందర్భంగా అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహాం పాల్గొన్నారు. అనంతరం వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మురళి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని కుటుంబ సభ్యులను ప్రగడా సానుభూతి సంతాపం తెలిపారు. అనంతరం మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహాం మాట్లాడుతూ పార్టీ అన్ని విధాలుగా అండదండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, మండల జనరల్ సెక్రటరీ జగత్ రాయ్, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, ఎంపీటీసీ కొమ్మరమ, తడిపుట్టు సర్పంచ్ సోమెలి లక్ష్మయ్య, టీడిపి మండల ఉపాధ్యక్షురాలు కీల్లో సన్యసమ్మ, వనభాసింగి సర్పంచ్ లక్ష్మణ్, అడుగులపుట్టు సర్పంచ్ నూకరాజు, టీడిపి సీనియర్ నాయకులు కిరసాని, లైకోన్, కొల్లో లైకోన్, మండి కిషోర్, నీలకంఠ పాత్రో, పెలమలా చిరంజీవి, కిముడు రామదాసు, కొచ్చొ కామరాజు చెండ గోపాల్, అడికటియ ఈశ్వరరావు, సమరెడ్డి ఆనంద్, దేవేంద్రుడు, పుండారి, రాము, మద్దు, టైసభ్ త్రినాథ్, సూర్యాకాంతం, సాగర సత్యవతి, కిముడు మహేశ్వరీ, సల్లంగి రవికుమార్, అచ్చిబాబు, మాజీ సర్పంచ్ పల్టసింగి కామేశ్వరరావు, టీడిపి నాయకులు రాజారావు, పెలమల రామలింగం, నాగేంద్ర, బత్తిరి రామరావు, నరంజి ప్రసాద్ టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## రైతులు జీడి మొక్కలు సద్వినియోగం చేసుకోవాలి

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



గిరిజన రైతులు జీడి మొక్కలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండలంలో గల సుజనకోట పంచాయితీ పనుగుపుట్టు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గిరిజన రైతులకు జీడి మొక్కలు పంపిణీ కార్యక్రమంలో మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ గిరిజన రైతులకు జీడి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నేత రఘునాథ్, ఉపాధి హామీ సిబ్బంది గిరిజన రైతులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలో గల లక్ష్మీపురం పంచాయితీ అత్యంత మారుమూల దొరగూడ గ్రామంలో మంగళవారం మండల వైసీపీ అధ్యక్షులు పి.మల్లికార్జున్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు వి.రమేష్‌లు అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆదేశాల మేరకు పర్యటించారు. గ్రామంలో అంత్రాక్స్ లక్షణాలు ఉన్న గిరిజనులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బియ్యం, పప్పులు, చర్మవ్యాధుల నివారణకు అత్యంత ఖరీదైన సబ్బులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు సాధురాం, పులిరాజు పాల్గొన్నారు.

## మూడు జిల్లాల అభివృద్ధికి కృషి చేయాలి : వైవి సుబ్బారావు

విశాఖపట్నం, సెప్టెంబర్ 6ప్రభాతవార్త



విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా టీటీడీ చైర్మన్, ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని విశాఖ నగరం పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బేరు కుమారస్వామి. ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ మూడు జిల్లాల కోసం అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు జిల్లాల అభివృద్ధి చేయడం కోసం దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

## మార్క్ రాజకీయానికి పదునుపెట్టిన వైవీ

7వ పేజీ తరువాయి

ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మేజార్టీతో గెలిపించేందుకు కృషిచేస్తామన్నారు. ఉత్తర నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కెకె రాజు మాట్లాడుతూ సెమీ ఫైనల్స్‌గా భావిస్తున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటామని, అత్యధిక మేజార్టీతో గెలిపించేందుకు కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో వైసీపీ ముఖ్యనాయకులు దాడి వీరభద్రరావు, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎమ్మెల్యేలు ధర్మశ్రీ, కన్నబాబురాజు, అదీప్‌రాజ్, బాబూరావు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు చెంగల వెంకటరావు, తిప్పల గురుమూర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ముక్కచెక్కలు చేశాక భారత్ జోడో అంటూ కాలి నడకా ?

7వ పేజీ తరువాయి

జోరుగా నడుస్తున్న కాంగ్రెస్ పార్టీలతో మాట్లాడడం చేతకాదు రాహుల్‌కిని ఆయన ఆరోపించారు. విడిపోని భారత్ భూభాగాలను కలపడం ఆయనకెలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. ఇదంతా కాంగ్రెస్ పార్టీలోని ఆలోచనారాహిత్యానికి అద్దంపడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించాక తల్లి వంటి కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టి తల్లికొడుకులు చిందరవందర చేశారని ఆయన ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంటించిన మంటలు కాంగ్రెస్ పతనానికి దారితీశాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ కలలో కూడా గెలవలేని పరిస్థితులను పార్టీ హైకమాండ్ పేరుతో సృష్టించిందన్నారు. విభజిత ఏపీలో కాంగ్రెస్ చచ్చిపోయిందని, తెలంగాణాలో కొన ఊపరితో కాళ్లూ చేతులు కొట్టుకుంటోందన్నారు. కాంగ్రెస్ కనీసం వందసీట్లను పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచే అవకాశాలు లేకుండా సోనియా, రాహుల్‌గాంధీ చేసుకున్నారని ఆయన దుయ్యబట్టారు. ఆంధ్రరాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో నూతన శకం 1,26,622.23 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండల ఆమోదించిందన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఎలక్ట్రిక్ వాహనాలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు చెందిన పలు పెట్టుబడుల ప్రతిపాదలనకు సీఎం జగన్ అధ్యక్షతన ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిందని ఆయన తెలియజేశారు. దీనివల్ల రాష్ట్రంలో 36,380 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. సీఎం జగన్ నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో దూసుకుపోతోందని ఆయన చెప్పారు.

## అప్పన్నపాలెం వద్ద రోడ్డు ప్రమాదం

7వ పేజీ తరువాయి

వద్ద జరిగింది. పెందుర్తి సిఐ వెంకీనాయుడు సోమవారం నైట్ డ్యూటీకి హాజరయ్యారు. ఈమేరకు విధులు ముగించుకొని మంగళవారం 3.30 గంటల ప్రాంతంలో ఇంటికి వెళ్తున్న క్రమంలో మ్యాక్స్‌వాహనం వచ్చి సిఐ ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సిఐ వెంకినాయుడుకు తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో అతన్ని ఆరిలోవ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మ్యాక్స్ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## చినయాతపాలెం బాణసంచా గోదాంలో పేలుడు

7వపేజీ తరువాయి

స్థానికులు ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటన స్థలాన్ని సబ్బవరం పోలీసులు, ఫైర్ సిబ్బంది చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. రహస్య ప్రాంతంలో బాణాసంచా తయారు చేస్తూ జనాలకు ఇబ్బంది పెడుతున్నారని, ఆ ముఠా గుట్టురట్టు చేయాలని కోరారు. ఈ స్థానికులు ముఠాలో విశాఖలోని కంచరపాలెం ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తుల పాత్ర ఉన్నట్టు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ఇప్పటికే పోలీసులు వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు. వాస్తవానికి సమీపంలోని గ్రామస్తులు ఉదయం వేళ వంట చేస్తుండగా ఈ పేలుడు సంభవించినట్టు చెబుతున్నారు. సబ్బవరం మండలం ఆరిపాక శివారు చినయాతపాలెం వద్ద నిల్వ ఉంచిన బాణాసంచా పేలడంతో అక్కడ ఉన్న ఎస్.దుర్గా పేలుడు ప్రసాద్ (38), బి.మహేష్ (35), కె.లక్ష్మి (45), బి.శంకరరావు (40), కనకకుమారి (38)లకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో 108 అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో చోడవరం అంబులెన్స్‌లో క్షతగాత్రులను ఒకరిని విశాఖ కెజిహెచ్‌కు తరలించగా మిగిలిన వారిని అనకాపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ వివిద త్రినాథరావు, ఈఎనీ వై.అప్పల నాయుడు, వై.ఎర్రినాయుడులు ఆధ్వర్యంలో అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స చేసి ఆస్పత్రికి తరలించారు.

## ఉత్తమ ర్యాంకులు సాధించడమే లక్ష్యం

7వ పేజీ తరువాయి

మాట్లాడుతూ శిక్షణకు జంబ్లింగ్ విధానంలో రెండంచెల పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రాత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన అభ్యర్థులను శిక్షణకు ఎంపిక చేశామన్నారు. ఒక్కొక్క విద్యార్థిపై సుమారు రూ.50 వేలు ఐటిడిఏ నిధులు ఖర్చుపెడుతున్నామన్నారు. జెఇఇకి 50 మందికి నీట్‌లో 30 మందికి లాసెట్‌లో 20 మందికి శిక్షణ అందిస్తామన్నారు. రాజస్థాన్ కోట విద్యా సంస్థ నుంచి స్టడీ మెటీరియల్ సేకరించి విద్యార్థులకు సరఫరా చేస్తామన్నారు. సెలవులకు ఇంటికి వెళ్లిన విద్యార్థులు సకాలంలో శిక్షణా సంస్థకు చేరుకునేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. ఈ నెల 8 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఎంపికైన విద్యార్థులు 7వ తేదీనాటికి మారిక వలస శిక్షణా సంస్థకు చేరుకోవాలన్నారు. ఐటిడిఏ ఆధ్వర్యంలో శిక్షణ పొంది గత ఏడాది జెఇఇ, నీట్, లాసెట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రాజెక్టు అధికారి శాలువా కప్పి సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న పెదబయలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు సిహెచ్ బాలకృష్ణను ఐటిడిఏ తరుపున శాలువా కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, మారికవలస కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.శివ ప్రసాద్ గురుకులం ప్రిన్సిపాల్ డా.ఎస్.జి.కిశోర్‌బాబు పాల్గొన్నారు.

## అర్థరాత్రిళ్ళు అంధకారం

7వ పేజీ తరువాయి

చేస్తూనే విద్యుత్ శాఖ ఉద్యోగులను తలుచుకుని వారికి ఫోన్లు చేయడానికి యత్నిస్తుంటారు. కొందరు సబ్ స్టేషన్‌కు ఫోన్లు మీద ఫోన్లు చేస్తూ కాలంవెళ్ళ దీస్తుంటారు. మరికొందరు విద్యుత్ శాఖ ప్రకటించిన ఆన్‌లైన్ కంప్లెయింట్ బుకింగ్ నెంబరుకు ఫోన్లు కొడుతూనే ఉంటారు. చివరకుకి తెల్లవారుతుంది. 3 గంటలతో 4 గంటలకో విద్యుత్ సరఫరా పునరుద్దరణ జరుగుతుంది. హమ్మయ్యా అనుకుంటూ కునుకు తీస్తున్నారు. ఇది గత రెండు రోజులుగా పెదవాల్తేరు, దాక్టర్స్‌కాలనీ, శివాజీపాలెం, ఎంవీపీ కాలనీలోని కొన్ని సెక్టార్లలో విద్యుత్ వినియోగదారులు అర్ధరాత్రి పడుతున్న ఇబ్బందులు, ఇక్కట్లు. ఆదివారం రాత్రి సుమారు ఒటి గంటకు పైబడిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఒక వైపు వాతావరణంలోని మార్పు కారణంగా తీవ్ర ఉక్కపోతతో జనం గత కొన్ని రోజులుగా అల్లాడిపోతున్నారు. ఒక వైపు ఫ్యాన్ తిరుగుతున్నా రెండోవైపు చెమటలతో జనం అల్లాడుతున్నారు. ఏసి గదిలో తప్ప బయట ఉండలేని పరిస్థితి. ఈ స్థితిలో అర్ధరాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో జనం తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేసినా స్పందన కరువైంది. విద్యుత్ ఉద్యోగులకు ఫోన్ చేస్తే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయండంటూ ఉచిత సలహా ఇచ్చి మిన్నకున్నారు. ఎట్టకే ఏం చివరకుకి తెల్లవారుజామున 3.45 నిమిషాలకు సరఫరా పునరుద్దరణ జరిగింది. దీంతో ఊపిరి పీల్చుకున్న జనం నిద్రలోకి జారిపోయారు. ఇక సోమవారం అర్ధరాత్రి తిరిగి ఇదే పరిస్థితి ఎదురైంది. రాత్రి ఒంట గంట సమయంలో పెదవాల్తేరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని విజయనగరం ప్యాలెస్ లేఅవుట్, పెదవాల్తేరు, శివాజీపాలెం, డాక్టర్స్ కాలనీ, ఎంవీపీ కాలనీలోని ఒపోడియం జంక్షన్, ఎంవీపీ సెక్టార్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో పలువురు ఏపీఈపీడీసీఎల్ ఆన్‌లైన్ ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సుమారు గంటన్నర తరువాత తిరిగి విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగింది. ఇదిలాఉండగా ఈదురు గాలులు లేవు, భారీ వర్షాలు లేవు మరి అర్ధరాత్రి ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఎందుకు అంతరాయం ఏర్పడుతుందనేది అంతుపట్టని విషయం. పై తెలిపిన ప్రాంతాల్లో 90శాతం వరకు భూగర్భ విద్యుత్ లైన్లు పూర్తయి ఏళ్ళు గడిచాయి. మరి భూగర్భ విద్యుత్ సరఫరాలోనూ అర్ధరాత్రి ఎందుకు గంటల తరబడి అంతరాయం ఏర్పడుతున్నాయో మిలియన్ డాలర్ల ప్రశ్న.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి

7వ పేజీ తరువాయి

సహనంతో మాట్లాడి వారి సమస్యలను తీర్చే విధంగా రెవెన్యూ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. దీర్ఘకాలిక సమస్యలపై దృష్టి సారించాలని, ఒక నిర్ణయం ద్వారా అనేక మంది ప్రజలకు ఉపయోగపడే సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో 1,4,000 ఇళ్ళ స్థల పట్టాలు పంపిణీ కి భూ సేకరణ, ఇతర పనులకు నిరంతరం క్రమించిన అధికారులను అభినందించారు. త్వరలో ఒకేసారి సుమారు లక్ష ఇళ్ళ నిర్మాణం ఒక యజ్ఞంలా ప్రారంభించి ముందుకు వెళ్ళేందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం కావాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి అధికారులందరూ ముందుగా రావాలన్నారు. త్వరలో ఒక మండలాన్ని ఒక యూనిట్‌గా జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులందరూ రాత్రి బస చేసే ఈ మండలంలో ఉన్న అన్ని కార్యాలయాలతో పాటు చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు వారంలో మూడు రోజులు పాటు క్షేత్ర పరిశీలన చేయాలని సదరు వివరాలను కలెక్టర్‌కు తెలపాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.యస్. విశ్వనాథన్, డిఆర్ఓ. శ్రీనివాసమూర్తి, విశాఖపట్నం, భీమిలి ఆర్డీఓలు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

## సిల్వర్‌నగర్ డంపింగ్ యార్డును తొలగించాలి

### అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ సిల్వర్‌నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి

**పాడేరు,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త**

పాడేరు పట్టణం సిల్వర్ కాలనీకి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డును వేరే ప్రదేశానికి మార్చాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు సిల్వర్‌నగర్ కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో సిల్వర్‌నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ గతంలో జనావాసం లేనందున అధికారులు ఇక్కడ డంపింగ్‌యార్డు ఏర్పాటు చేశారని అయితే ఈ కాలనీలో జనావాసం అధికంగా పెరగడంతో డంపింగ్ యార్డు ఇక్కడే ఉండటం వలన పాడేరు పట్టణంలో ఉన్న అన్ని వీధుల్లో పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు సేకరించిన చెత్త వ్యవర్ధ పదార్ధాలను ఈ డంపింగ్ యార్డులో పారవేస్తున్నారన్నారు. గత నాలుగు సంవత్స రాలుగా సిల్వర్ నగర్ ఎంతో అభివృద్ధి చెంది అనేకమంది ఈ ప్రాంతంలో సొంత గృహలు నిర్మించుకొని నివాసాలు ఉంటున్నారన్నారు. ఈ కాలనీలో సుమారు వందకు పైగా కుటుంబాలు జీవిస్తున్నారని ఈ పరిస్థితుల్లో సిల్వర్ నగర్‌కు కేవలం వంద అడుగులు దూరంలో డంపింగ్ యార్డు ఉండటం వలన దుర్వాసన వెదజల్లుతూ వాతావరణం కలుషితమై సిల్వర్ నగర్ వాసులు తరుచూ అనారోగ్యానికి గురౌతున్నామన్నారు. దోమలు, ఈగలు గణనీయంగా పెరిగి అనేకమంది మలేరియా, డెంగ్యూ ప్రమాధకరంగా వ్యాధుల బారిన పగుతున్నారన్నారు. డంపింగ్ యార్డు వలన దీర్ఘకాలిక వ్యాధులకు కారణం అవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు, కావునా సిల్వర్‌నగర్ కాలనీ వాసులకు ప్రమాదకరంగా మారిన డంపింగ్ యార్డును తొలగించి జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని కాలనీవాసులు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు.





గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని న్యాయంపూడి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు దృష్టికి డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో సర్పంచ్ రెడ్డి వరహాలు, గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లిన దృశ్యం. ( నక్కపల్లి - ప్రభాతవార్త )

## కాఫీ రైతుల ప్రోత్సాహక నిధులు తక్షణమే విడుదల చేయాలి

**అరకులోయ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



అరకులోయ మండలం బొండం పంచాయతీ పరిధిలో గల కాఫీ రైతులు ప్రోత్సాహక నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన కాఫీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. గిరిజన కాఫీ రైతు సంఘం నాయకులు గత్తుం బుజ్జిబాబు మాట్లాడుతూ 2018 నుండి కాఫీ రైతులకు రావలసిన ప్రోత్సాహక నిధులు ఐటిడిఏ చెల్లించకుండా జాప్యం చేయడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. తక్షణమే రైతుకు రావలసినటువంటి నిధులు విడుదల చేసి వారి ఖాతాలు జమ చేయాలని గిరిజన కాఫీరైతు సంఘం డిమాండ్ చేసింది. కాఫీ రైతు సంఘం పంచాయితీ కమిటీ సభ్యులు జి.బుజ్జి బాబు టీ. జోషి, దయనిధి, సాయి, అర్జున్, లక్ష్మణ్, జ్యోతి, రమేష్, గోపి పాల్గొన్నారు.

## 10న ఉపమాకలో మెగా ఐ క్యాంపు

**నక్కపల్లి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త**

మండలంలోని ఉపమాక గ్రామంలో ఈ నెల 10న శనివారం ప్రత్యేక కంటి వైద్య శిబిరం జరుగుతుందని డా.పి.అనిల్ వర్మ, స్పందన చేయూత ఫౌండేషన్ ప్రతినిధి బుచ్చిరాజు మంగళ వారం తెలిపారు. విశాఖ స్టీల్‌సిటీ లయన్స్ క్లబ్, విశాఖ కంటి ఆస్పత్రి, పెదగుమ్ములూరు వెంకటేశ్వర ఆస్పత్రి, ఉపమాక దుర్గా భవానీ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరుగు తుందన్నారు. ఉచిత కంటి వైద్యశిబిరంతో పాటు షుగర్, బీపీ పరీక్షలు కూడా వైద్యనిపుణుల బృందం చేస్తుందని, ఈ అవకాశాన్ని ఉపమాక పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగ పర్చు కోవాలని వారు కోరారు. ఈ శిబిరానికి వచ్చేవారు తమ ఆధార్ కార్డులు తీసుకురావాలని, కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి విశాఖ తరలించి కంటి ఆపరేషన్లు చేయిస్తామని చెప్పారు.

## కొండవీధిలో ఘనంగా అన్న సమారాధన

**అరకులోయ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



అరకులోయ కొండవీధిలో బ్లాక్ రెబల్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు నాగరాజు, చందు పాడి ప్రత్యేకంగా పాల్గొని స్వామివారి ప్రసాదాలను స్వీకరించారు. గణేష్ మహోత్సవాలను, నిమజ్జన కార్యక్రమాలను జాగ్రత్తలు తీసుకొని చేయాలని సర్పంచ్ దాసు బాబు పేర్కొన్నారు. బ్లాక్ రెబల్ కమిటీ నాయకులు గిరి, శివ, ఎల్లారి, కార్పెంటర్ శ్రీనివాసరావు, వెంకట్రావు, కొండపల్లి శ్రీను, సంజు, రాజ్ కుమార్, అప్పన్న, బాబు, ఏనుగు తల రాము అన్న సమారాధనలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను ఏర్పాటు చేశారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**యలమంచిలి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ఎస్ఐ అమన్‌రావు అందించిన వివరాలు ప్రకారం ఒక వ్యక్తి 10 మద్యం సీసాలను కలిగి ఉన్నాడన్న విషయం తెలుసుకున్న పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## యోగ పోటీల్లో లయవర్ధన్

**యలమంచిలి, సెప్టెంబర్6 ప్రభాతవార్త**

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గొంతెన లయవర్ధన్ ఆగస్టు 28,29 తేదీల్లో నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో నిర్వహించిన యోగ పోటీల్లో 14 నుండి 16 సం.ల బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో రాష్ట్ర స్థాయిలో నిలిచి పథకం సాధించారు. ఈ పోటీల్లో యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని అక్టోబర్ నెలలో పంజాబ్‌లో జరిగే జాతీయ యోగా పోటీలకు ఎంపిక చేశారు. త్వరలో మలేషియాలో జరిగే యోగ పోటీల్లో పాల్గొన్నట్లు లయవర్ధన్ తెలిపాడు. యోగా పోటీల్లో పథకం సాధించి లైవ్ వర్ధను పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎమ్మార్వో అప్పారావు ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యులు అభినందించారు.

## వినాయక చవితి సందర్భంగా పారాయణం

**యలమంచిలి, సెప్టెంబర్6 ప్రభాతవార్త**



యలమంచిలి మున్సిపాలిటీ ప్రజా ఆరోగ్య కార్యదర్శిలో వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి పారాయణం జరిగింది. యలమంచిలి పట్టణంలో వేద పండితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఉద్యోగులు ప్రజా ఆరోగ్య గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గంభీరంలో ఆటోమేటెడ్ ఫిట్నెస్ సెంటర్‌ను త్వరగా పూర్తి చేయాలి : డిటిసి

**మాధవధార, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

గంభీరంలో జరుగుతున్న ఆటోమేటెడ్ ఫిట్నెస్ సెంటర్ పనులను గడువు ప్రకారం పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టరుకు ఆదేశాలను జారీ చేశారు. మంగళవారం నాడు ఈ ఆటోమేటెడ్ ఫిట్నెస్ సెంటర్ పురోగతిని తనిఖీ చేయడం జరిగింది. ఫిట్నెస్ సెంటర్ నిర్మాణ పనులు 25 శాతం వరకు పూర్తయ్యాయని మిగిలిన పనులను మార్చి లోగా పూర్తి చేసి ఆటోమేటెడ్ ఫిట్నెస్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.వేణుగోపాల్‌రావు, ఎం.బుచ్చిరాజు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శ్రమ జీవులు : డిఇఓ



**విశాఖపట్నం, సెప్టెంబర్6 ప్రభాతవార్త**

విశాఖవేలి పాఠశాలలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యాధికారి చంద్రకళ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డా.ఈశ్వరి ప్రభాకర్ పాల్గొన్నారు. డి.ఇ.ఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం శ్రమ జీవులని నిత్యం విద్యార్థుల ఉన్నత స్థితికి పాటు పడతారని, ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధిపై శ్రద్ధ వహించాలని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ డా.ఈశ్వరి ప్రభాకర్ ఉపాధ్యాయులు మహోన్నత వ్యక్తులన్నారు. ఉప విద్యాధికారి సర్వశిక్ష అభియాన్ అదనపు పథక సంచాలకులు కోర్డినేటర్ శ్రీనివాసు, బార్క్ సైంటిస్ట్ అయిన ఇంద్రజిత్ పాత్ర మాట్లాడుతూ కేవలం ఉపాధ్యాయులవల్లే ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అందుకోగలరని తెలియజేశారు. పాఠశాల ఆఫీస్ సిబ్బందితో పాటు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర ద్విచక్ర దొంగల ముఠా అరెస్ట్ .. 12 బైక్‌లు స్వాధీనం

**జి.మాడుగుల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**





జి.మాడుగుల మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో పాడేరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో బైకు దొంగతనాలు జోరుగా జరుగుతున్న నేపథ్యంలో జి.మాడుగుల ఎస్సై శ్రీనివాస్ వారి బృందంతో వాహనాల తనిఖీలు చేస్తున్న నేపథ్యంలో ముగ్గురు తనిఖీలు చేస్తున్న పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సుబాల గళారీ, సుభాష్ గళారీ, అబాల బారిక్‌లను అరెస్ట్ చేసి విచారణ చేయగా జి.మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలోని అనకాపల్లి జిల్లాలో మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో బైకులు, చింతపల్లి3, అనంతగిరి 2, డుంబ్రిగుడ1, కశింకోట1 పరిధిలో మూడు బైకులు మొత్తం 12 బైకులు దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నట్లు తెలిపారు. వీరిలో బాబుల హరిజన్ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి పరారైనట్లు తెలిపారు. దొంగిలించిన బైకులను స్వాధీన పరచుకుని నిందితులు ముగ్గుర్ని కోర్టుకి తరలించి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. బైకు దొంగలను అరెస్ట్ చేసిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసరావు, పోలీసులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు బీజెపి కో ఆర్డినేటర్ రామానాయుడు సన్మానం

**భీమునిపట్నం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులు దినోత్సవం పురస్కరించుకుని బిజేపి భీమిలి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు ఆధ్వర్యంలో భీమిలిలో వున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు రెయ్య ఆదయ్య, జయంతి రాధా కుమారి, కర్రోతు ఇందుమతి, పి.రాజేంద్ర ప్రసాద్ వర్మ, లచ్చుబుగత కనకేశ్వర రావు ఇంటికి వెళ్ళి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారికి శాలువ కప్పి సన్మానించారు. బిజేపి భీమిలి అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి బడే విజయ్ కుమార్, 3వ వార్డు కో ఆర్డినేటర్ బూర అశోక్ కుమార్‌లు పాల్గొన్నారు.

## గోడకూలి భవన నిర్మాణ కార్మికుడు మృతి



**భీమునిపట్నం,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

ఇంటి నిర్మాణం జరుగుతుండగా గోడకూలి భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన సంఘటన తగరపువలసలో జరిగింది. పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం చిట్టీవలస గణేష్ థియేటర్ దగ్గర ఒక ఇంటి నిర్మాణం కోసం భీమునిపట్నం, బ్యాంకు కాలనీకి చెందిన ముగ్గురు భవన నిర్మాణ కార్మికులు వచ్చారు. అయితే మంగళవారం ఇంటి నిర్మాణంలో భాగంగా ఇద్దరు నిలబడి పనిచేస్తున్నారు. మల్లేటి రమణ(50) కింద కూర్చుని పనిచేస్తుండగా, గోడ కూలడంతో సిమెంట్ ఫోల్ కూడా మల్లేటి రమణ మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. మృతునికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. భీమిలి పోలీసులు మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్టుల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న ప్రభుత్వం





**నర్సీపట్నం, సెప్టెంబర్6 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని ఏపీ యుడబ్ల్యుజే జిల్లా కార్యవర్గ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరులో నిబంధనలను సడలించాలని, హెల్త్ స్కీమ్ పునరుద్ధరించాలని, ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయాలని, జర్న లిస్ట్ సంక్షేమ పథకాన్ని పునరుద్ధరించి నిధులు విడుదల చేయాలని సమావేశంలో డిమాండ్ చేశారు. విశాఖ రూరల్ ఉమ్మడి జిల్లా పరిధిలో కొత్తగా ఏర్పాటైన అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు, రెండు కార్యవర్గాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఏపీ యుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు సిహెచ్‌బిఎల్ స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంబాబు, ఏపిఈఎంజెఏ రాష్ట్ర కార్యదర్శి కిషోర్, జిల్లా అధ్యక్షుడు జగదీష్, జిల్లా కార్యదర్శి వన రాజు అక్రిడేషన్ కమిటీ సభ్యులు చంద్రరావు, జిల్లా సెక్రెటరీ జోగి నాయుడు పాల్గొన్నారు పాల్గొన్నారు. ముఖ్యఅతిధిగా నర్సీపట్నం టౌన్ ఎస్ఐ దివాకర్ యాదవ్ హాజరయ్యారు. జర్నలిస్టులకు బైక్ స్టిక్కర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**మాడుగుల సెప్టెంబరు 6 ప్రభాతవార్త**

పురుగుల మందు తాగి ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మండలంలో గల ఎం.కోటపాడు గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందన కొట్ని శ్రీను (35) అనే వ్యక్తి గత కొంత కాలంగా మతి స్థిమితం లేక తిరుగుతూ ఈనెల నాలుగున పురుగుల మందు సేవించగా అప్రమత్తమైన కుటుంబ సభ్యులు అతని ఆస్పత్రి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై దామోదర్ నాయుడు మంగళవారం తెలిపారు.

## గంజాయి కేసులో ఇద్దరు అరెస్టు

**మాడుగుల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

అల్లూరు జిల్లా ఏజెన్సీ నుంచి బస్సులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మంగళవారం మాడుగుల పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్సై దామోదర్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం వాహనాలు తనిఖీలు భాగంగా కేజే పురం జంక్షన్లో బస్సులు తనిఖీ చేస్తుండగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వి.నవీన్ ఆచార్యులు, కుమ్మరి సందీప్ నుంచి మూడు కిలోలు గంజాయిని స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు చెప్పారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించరాదు



**మాడుగుల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వ నిర్వహి స్తున్న మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో రాజీ పడవద్దని ఎంపీపీ రామ ధర్మజా ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం విద్యార్థుల ఫిర్యాదు మేరకు మాడుగుల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠ శాలలో మధ్యాహ్నం భోజనాన్ని గ్రామ సర్పంచ్, ఎంపిటిసిలతో కలిసి పరిశీలించి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఉపాధ్యాయలకు సూచించారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపిటిసిలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర్ మహేశ్వరి, షేక్ ఉన్నీష బేగం, పాల్గొన్నారు.

## పిఎస్ పేటలో గడప గడపకు మన ప్రభుత్వం

**చోడవరం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చోడవరం సచివాలయం-4 పరిధిలో గల పిఎస్ పేట, బంగారమ్మపాలెంలో పర్యటించి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అవశ్యకత గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం అయ్యే విధంగా అధికారులను ఆదేశాలు జారీ చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం సచివాలయం సమీక్షలో పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



రైతులంతా ప్రభుత్వం కల్పించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.మోహనరావు అన్నారు. మండలంలో గల కిలగాడ, కించాయిపుట్టు పంచాయితీ కేంద్రాల్లో రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు వ్యవసాయశాఖ ద్వారా రాజ్మా విత్తనాలను వ్యవసాయశాఖ అధికారి మోహన్‌రావు, వైస్‌ఎంపీపీ సత్యనారాయణ, సర్పంచ్‌లు శివశంకర్, సుభాష్‌చంద్రల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే ప్రతీ రాయితీలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని రైతులంతా వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు తప్పక పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని ఆయన కోరారు. వ్యవసాయ సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలలకు వెళ్లకుండా డుమ్మా కొడుతున్న ఉపాధ్యాయులు : వైసీపీ

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



మండలంలో గల లక్ష్మీపురం పంచాయితీ ఉబ్బెగుల, దొరగూడ పాఠశాలల ఉపాధ్యాయు లు ఈ ఏడాది విద్యా సం. ప్రారంభం నుంచి పాఠశాలలకు వెళ్లకుండా విధులకు డుమ్మా కొడుతున్నారని వైసీపీ నేతలకు ఆయా గ్రామస్తులు తెలియజేశారు. మంగళవారం ఉబ్బెగుల, దొరగూడ గ్రామాల్లో వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రమేష్, వైసీపీ నేతలు పర్యటించారు. గ్రామ గిరిజనులు తమ గ్రామంలో పాఠశాలకు ఉపాధ్యాయులు రావడం లేదని, మా పిల్లల విద్య పరిస్థితి ఏంటని నేతల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారికి వైసీపీ నేతలు ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన ఎంఈవో చెల్లయ్య మాట్లాడుతూ ఉబ్బెగుల, దొరగూడ పాఠశాల ఉపాధ్యాయులపై విచారణ నిర్వహించి, చర్యలు తీసుకుంటామని గతంలో వీరికి జీతాలు నిలుపుదల చేసిన సందర్భాలున్నాయని ఎంఈవో తెలిపారు.

## చిలకపేటలో ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన



**విశాఖపట్నం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

సామాజిక సేవ లక్ష్యంగా 39వ వార్డు చిలకపేట ఏరియాలో సీ.కె.పి. లోకల్ బాయ్స్ ఆధ్వర్యంలో (అల్ మదద్ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ) సపోర్ట్‌తో ఓమ్ని ఆర్కే హాస్పిటల్ సహాయంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని విశాలాంధ్ర ఉమ్మడి విశాఖపట్నం జిల్లా బ్యూరో చీఫ్ రిపోర్టర్ పి. రామకృష్ణ ప్రారంభించారు. ఈ మెడికల్ క్యాంపుకు పరిసర ప్రాంతాల నుంచి అనేకమంది ప్రజలు తరలివచ్చారు. సికెపీ లోకల్ బాయ్స్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనికి విశేష స్పందన లభించింది. ఈ ఉచిత వైద్యసేవలను సుమారు 200 మంది వైద్య సేవలను అందుకున్నారు. ఇందులో భాగంగా చిన్నపిల్లలకు, పెద్దలకు పలు వ్యాధినిర్ధాన పరీక్షలను చేసి తగు ఆరోగ్య సలహాలను అందించారు. విశాలాంధ్ర బ్యూరో చీఫ్ రిపోర్టర్ పి.రామకృష్ణ, 39వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్, అంగన్వాడి టీచర్. ఎం.సత్య, సి.కే.పి లోకల్ బోయ్స్ రవి, నవీన్, నూక రాజు, నవీన్, సంజయ్, వంశీ, రాజేష్, దుర్గాప్రసాద్ , ప్రేమ్, వెల్ఫేర్ సొసైటీ సబ్భ్యులు, హరీష్, ఆసుపత్రి వైద్య సిబ్బంది గౌరీనాయుడు. కృష్ణ వేణి పాల్గొన్నారు.



# ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వ చర్చలు విఫలం

**విజయవాడ,సెప్టెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) రద్దు పై ప్రభుత్వం,ఉదో ్యగ సంఘాల నడుమ చర్చలు సఫలం కావడంలేదు.తాజా మంగళవారం జరిగిన చర్చలు విఫలమయ్యాయి.సీపీఎస్ రద్దుకు ప్రభుత ్వం అంగీకరించినా,ఆ స్థానే ప్రత్యామ్నయంగా తీసుకుని వస్తానంటున్న గ్యారెంటీ పెన్షన్ స్కీం(జీపీఎస్)కు ఉద్యోగ సంఘాలు అంగీకరించడంలేదు.కచ్చితంగా ప్రభుత్వం ఎన్నికల ప్రచార సమయంలో వాగ్దానం చేసినట్లుగానే పాత పెన ్షన్ విధానం(ఓపీఎస్)ను అమలు చేయాలని కోరుతున్నాయి.సీపీఎస్ రద్దుపై ఉద్యోగ సంఘాలు తీవ్ర పట్టుదలతో ఉన్నాయి. ఈ నెల 1వ తేదిన బ్లాక్‌డేని పాటించాయి.11వ తేదిన సీఎం ఇంటిని ముట్టడి చేస్తామని హెచ్చరించాయి.ఈ నేపథ్యంలో మంగళవారం సీపీఎస్ రద్దు,దాని స్థానంలో ప్రవేశపెట్టనున్న కొత్త పెన్షన్ పథకంపై మంగళవారం ఉద్యోగ సంఘాలను మంత్రి బొత్స సత్యనారాయణ ఆహ్వానించారు.మొదట ఈ చర్చలకు ఉద్యోగసంఘాలు హాజరయ్యే విషయెుంలో తర్జనభర్జన పడ్డాయి.అయితే చర్చల్లో మంత్రుల కమిటీ సభ్యులు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్,విద్యామంత్రి బొత్స సత్యనారాయణ సీపీఎస్‌కు ఉద్యోగ సంఘాలకు ప్రత్యామ్నయంగా జీపీఎస్‌ను ప్రవేశపెడతామని తెలిపారు.ఈ విషయంలో ఉద్యోగ సంఘాలు సహకరించాలని మంత్రి బొత్సా కోరారు.ఓపీఎస్ అమలులో ఇబ్బందులు వివరించారు.ఉద్యోగులు ఓపీఎస్‌నే కోరితే ఈ విషయంలోను కొన్ని సవరణలు సూచించాలని కోరారు.అయితే ఈ విషయంపై వెనక్కి తగ్గేది లేదని,ఓపీఎస్ విధానాన్ని గతంలో మాదిరిగానే ఎటువంటి సవరణలు లేకుండా అమలు చేయాలని ఉద్యోగసంఘాలు స్పష్టం చేసాయి.అనంతరం ఉద్యోగ సంఘాలు నాయకులు మీడియాతో మాట్లాడుతూ ఓటీఎస్ అమలు చేయాలన్నదే తమ కీలక డిమాండని తెలిపారు.ఇప్పటికే జీపీఎస్‌ను తాము అంగీకరించేది లేదని చెప్పినప్పటికి ప్రభుత్వం నేటి చర్చల్లోను అదే విషయాన్ని ప్రస్తావించిందని తెలిపారు.ఓపిఎస్‌పై చర్చలకు రమ్మని పిలిచి గతంలో తాము వద్దని చెప్పిన జీపీఎస్ ప్రస్తావన తెచ్చారని ఏపీసీపీఎస్‌యూఎస్ అధ్యక్షులు సీఎం దాసు చెప్పారు. సీపీఎస్ నో చెప్పి బయటకు వచ్చామన్నారు.చర్చలు అసంపూర్తిగా ముగిసాయని తెలిపారు.చర్చల్లో తాము సీపీఎస్ రద్దు కోరుతూ ఆందోళన చేస్తామని ప్రకటించిన ఉపాధ్యాయులు,ఉద్యోగులపై పెట్టిన కేసులను ఎత్తి వేయాలని మంత్రులు బుగ్గన,బొత్సాలకు విజ్ఞానన పత్రం అందజేసామన్నారు.ఈ అంశంపై డీజీపీని కలుస్తామన్నారు.ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు అప్పలరాజు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి.ఓపీఎస్‌ను అమలు చేసేంత వరకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధమన్నారు.ఈ అంశంపై మరో పర్యాయం మిలియన్ మార్చ్ చేస్తామని తెలిపారు.గత ఏడు సంవత్సరాల్లో పోలీసుల అనుమతి లేకుండా ఎటువంటి ఆందోళన చేపట్టలేదన్నారు.అయితే తమకు సంబంధం లేకపోయినా సీఎం ఇంటి ముట్టడి సాకుతో తమపై అక్రమకేసులు పెట్టారన్నారు.వాటిని ఎత్తివేయాలన్నారు.

# ఎస్ఆర్ఎం ఫిజియోరన్ ప్రారంభం

## - జ్యోతి ప్రజ్వలన చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్

## - మొత్తం 487కిమీ ఓవర్‌నైట్ నాన్‌స్టాప్ రిలే రన్

**మంగళగిరి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** "అంతర్జాతీయ ఫిజియోథెరఫీ డే" సందర్భంగా ఎస్ఆర్ఎం ఫిజియోథెరఫీ కళాశాల (చెన్నై) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రతిష్ఠాత్మక ఫిజియో రన్ ప్రారంభమైంది.ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి జ్యోతిని వెలిగించగా,వైస్ చాన్సలర్ ఆచార్య సాంబశివరావు జెండాను ఊపి రన్ ను ప్రారంభించారు.సరిగ్గా ఉదయం 7.30గంటలకు ఏపి ఎస్ఆర్ఎం నుంచి ప్రారంభమైన ఈ పరుగు 8వ తేది ఉదయం 11గంటలకు చెన్నై ఎస్ఆర్ఎం క్యాంపస్ చేరుకుంటుంది.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రన్ ప్రారంభసభలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ డాక్టర్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ,అంతర్జాతయ ప్రమాణాలతో విద్యా సుగంధాలను వెదజల్లుతున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వండర్స్ సృష్టిస్తుందన్నారు.ఫిజియో థెరపీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించే క్రమంలో 487కిమీ మేర ఫిజియోరన్ నిర్వహించడం ప్రశంసనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా హేమచంద్రారెడ్డి ఎస్ఆర్ఎం ప్రగతిని ప్రశంసించారు.వైస్ చానస్లర్ ఆచార్య వజ్జా సాంబశివరావు మాట్లాడుతూ బాలల సంరక్షణ నినాదంతో ఎస్ఆర్ఎం ఫిజియోథెరపీ కళాశాల చేపట్టిన ఫిజియోరన్ తప్పక విజయవంతం



అవుతుందన్నారు.ఇందుకోసం శ్రమిస్తున్న ప్రొఫెసర్లు,విద్యార్థులను విసి అభినందించారు.ఈ రన్‌ను పూర్తిచేయడం ద్వారా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డును సొంతం చేసుకోవడం ఖాయమన్నారు.అనంతరం చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ రవికుమార్,డీన్ ఆచార్య వీరగౌతమన్,వరల్డ్ రికార్డు యూనియన్ న్యాయనిర్ణేత డాక్టర్ షరీఫా,ఏపి ఎస్ఆర్ఎం డీన్ డాక్టర్ బివి బాబు,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమకుమారు లు ప్రసంగించారు. జ్యోతిని వెలిగించిన హేమచంద్రారెడ్డి అనంతరం ఏపి ఉన్నత విద్యామండలి చైర్మన్ డాక్టర్ హేమచంద్రారెడ్డి ఫిజియోరన్ జ్యోతిని వెలిగించి రన్నర్స్‌కు అందజేశారు.అనంతరం ఆచార్య వజ్జా సాంబశివరావు జెండాను ఊపి రన్ ప్రారంభించారు.వెంటనే విద్యార్థులు పరుగు ప్రారంభించారు.వీరి వెంట అంబులెన్స్,పోలీస్ పెట్రోల్ వ్యాన్, సెక్యూరిటీ కాన్వాయ్ బయలుదేరింది.ఇది మొత్తం 487కిమీ మేర సాగే ఓవర్ నైట్ నాన్‌స్టాప్ రిలే రన్.ఈ కార్యక్రమానికి సహకరించిన ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఉద్యోగుల రేవతీ బాలకృష్ణన్,శేషసాయి,పూళ్ళ రమేష్ కుమార్,పిఆర్వో వేణుగోపాల్,డిప్యూటీ మేనేజర్ శ్యామ్‌కుమార్‌రెడ్డి,మెస్ మేనేజర్ మధుసూదనరావులకు వైస్ చాన్సలర్ ఆచార్య సాంబశివరావు జ్ఞాపికలను ప్రధానం చేశారు.

# బిజెపి గురి!

>> జరిగే ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్, నరేంద్రసింగ్ తోమర్, స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్, మన్‌సుఖ్ మాండవీయ, జ్యోతిరాదిత్య సింధియా హాజరుకానున్నారు. ఇందులో భాగంగా అధ్యక్షుడు జెపి నడ్డాతో పాటు సీనియర్ నేత అమిత్ షా వారికి దిశానిర్దేశం చేయనున్నారు. రెండోసారి సొంత మెజారిటీతో కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి అదే స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లోనూ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో 2019 లోక్‌సభ ఎన్నికల్లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించింది. గతంలో ఎన్నడూ గెలవని స్థానాలను పరిగణనలోకి తీసుకుంది. ఇలా మొత్తంగా 144 లోక్‌సభ స్థానాలను గుర్తించి బిజెపి అధినాయ కత్వం వాటిని క్లస్టర్లుగా విభజించి ఒక్కోదానికి ఒక్కో కేంద్ర మంత్రిని ఇంచార్జిగా నియమించేం దుకు సిద్ధమైంది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తెలగాణ, మహారాష్ట్ర,పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలను బిజెపి లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తు న్నది. ఆయా నియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితు లను అంచనావేయడంతోపాటు బలమైన అభ్యర్థు లను గుర్తించాలని కేంద్రమంత్రులకు పార్టీ అధి ష్టానం సూచించింది. ఇందుకు అనుగుణంగా లక్ష్యంగా పెట్టుకున్న లోక్‌సభ స్థానాల పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంత్రుల బృందం ఇటీవల పర్యటన పూర్తిచేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పర్యటన సందర్భంగా కీలక సమాచారాన్ని సేకరించడంతోపాటు ఆయా నియోజకవర్గాల్లో బిజెపి ఏ స్థానంలో ఉందో అన్న విషయంపై విశ్లేషణ చేసి ఓ నివేదిక రూపొందించి నట్లు సమాచారం. అంతేకాకుండా 2024 ఎన్నికల్లో ఆ నియోజకవర్గాల్లో విజయం సాధిం చేందుకు తీసుకోవాల్సి న చర్యలను సిద్ధం చేసింది. ముఖ్యంగా ఆయా నియోజకవర్గాల్లో సామాజిక వర్గాల వారిగా జాబితా రూపొందించడంతో పాటు భౌగోళిక ప్రాంతం, ఓటర్ల తగ్గడం, అందుకుగల కారణాల వంటి అంశాలపై పూర్తి బ్లూప్రింట్ రూపొందించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తాజా సమావేశంలో పార్టీ అధినాయకత్వానికి ఈ నివేదికలను వివరించనున్నట్లు సమాచారం. అంతేకాకుండా కేంద్ర మంత్రులు ప్రతి ఒక్కరూ మూడు నాలుగు నియోజకవర్గాలచొప్పున ఎంచు కుని విస్తృత సర్వేలు, పర్యటనలు చేయడంద్వారా పార్టీని బలోపేతం చేయాలనినిర్ణయించారు. గడచిన కొన్ని నెలలుగా మంత్రులు ఇప్పటికే ఈ నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలుచేసారు. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో ఉన్న సమాచారం సేకరించి హైకమాండ్‌కు నివేదించారు. పూర్తి సమా చారసేకరణకోసం బిజెపి సరళ్ అనే పోర్టల్‌కూడా ప్రారంభించింది. అతిచిన్న అంశాన్ని కూడా ఈ పోర్టల్‌లోపొందుపరచాలి. అలాగే సామాజిక సంక్షేమ పథకాల లబ్ధిపొందుతున్న లబ్దిదారుల నుంచికూడా సమాచారంసేకరించి పంపించాలని హైకమాండ్ ఆదేశించింది.

అలాగే ఆయా నియో జకవర్గాల్లో కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల తీరుతెన్నులు కూడా వివరించాలి. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల పథకాల అమలుతీరును వేరువేరుగా విశ్లేషణచేయాలి. ప్రతి చిన్న లోపాన్ని కూడా పొందుపరచాలని, దీనివల్ల లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకుసైతం ఉపకరిస్తుందని అంచనా. క్షేత్రస్థాయినుంచి రాష్ట్రాల్లోపర్యటించే మంత్రులు పార్టీని పటిష్టంచేయాలని సూచించారు. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి నష్టపోయిన మొత్తం 144 నియోజకవర్గాల్లో మెజార్టీ సంఖ్యను చేజిక్కించు కోవాలన్న లక్ష్యంతోనే అమిత్‌షా నడ్డాలు ఈ భారీ వ్యూహం అమలుచేస్తున్నట్లు స్పష్టం అవుతోంది.

## ఇమాంపురం రైల్వే స్టేషన్‌లో స్టాంపింగ్ పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లోని, ఇమాంపురం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ నెల 9 శుక్రవారం నుంచి పలు పాసింజర్ రైళ్లను ప్రయోగాత్మకంగా నలవనున్నట్లు (స్టాంపింగ్ సదుపాయాన్ని పునరుద్ధరిస్తున్నట్లు) రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ మేరకు సంబంధిత అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డివిజన్, గుంతకల్లు-కల్లూరు సెక్షన్లలోని కల్లూరు-ఖాదర్ పేట్ రైల్వే స్టేషన్ల మధ్య ఉన్న ఇమాంపురం రైల్వే స్టేషన్‌లో ఈ నెల 9 శుక్రవారం నుంచి నిలిచే రైళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 07589 పాసింజర్ ప్రతిరోజూ ఉదయం 7:04/05 గంటలకు బయల్దేరుతుంది. కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07590 పాసింజర్ రైలు ప్రతి రోజు రాత్రి 7:34/35 గంటలకు, తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07656 పాసింజర్ ప్రతి రోజు రాత్రి 7:13/14గంటలకు, గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07655 పాజింజర్ రైలు త్రపి రోజు ఉదయం 7:53/54 గంటలకు బయల్దేరుతాయి.

## చాగల్లు డ్యాం గేట్లు ఎత్తివేయడం దారుణం

### - తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడి

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలంలోని పెన్నా నదిపై నిర్మించిన చాగల్లు రిజర్వాయర్‌కు సంబంధించి 8గేట్లు ఎత్తివేసి నీటికి కిందికి వదలడాన్ని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తప్పుబట్టారు. ఎమ్మెల్యే చెప్పారన్న కారణంతో నీటిపారుదల శాఖ అధికారులు డ్యాం గేట్లను ఎలా ఎత్తి వేస్తారు. అనాలోచితంగా చాగల్లు డ్యాం గేట్లు ఎత్తివేతపై పెద్ద పప్పూరు పోలీస్ స్టేషన్‌లో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవానలి స్వయంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. అనంతపురం నగరంలోని లక్ష్మినగర్‌లోగల తమ నివాసంలో యువనాయకుడు జెసి పవన్‌రెడ్డి 58 ఏళ్ల పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అభిమానులు, టీడీపీ కార్యకర్తల సమక్షంలో జెసి పవన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి పట్టణం మునిగిపోవాలన్న రాజకీయంతోనే చాగల్లు రిజర్వాయర్ గేట్లు ఎత్తివేశారని, ఆయన ఆరోపించారు. ఎక్కువగా చదువుకోని, పరిజా ్ఞనం లేని రాజకీయ నాయకులు చెబితేనే నీటి పారుదల శాఖ అధికారులు చాగల్లు రిజర్వేయర్‌గేట్లు ఎత్తివేయడమేనా అని ఆయన ప్రశ్నించారు. చాగల్లు రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోను గుర్తిస్తూ అవసరమైన డ్యాం గేట్లను ఎత్తుకుంటూ పోవాలని డ్యాంకు ఉన్న 8 గేట్లు ఒకేసారి ఎత్తివేయడం వల్ల డ్యాంలోని నీరంతా పోయిందని అదే సమయంలో ఆ నీరంతా వచ్చి పంటలను దెబ్బతీశాయని, తాడిపత్రి ప్రజలకు అనేక సమస్యలు తెచ్చిపెట్టాయన్నారు. తాడిపత్రి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, దెబ్బతినే విధంగా రాజకీయం చేసి చాగల్లు రిజర్వాయర్ గేట్లు ఎత్తివేశారని ఆయన ఆరోపించారు. అందుకే ఇందుకు కారకులైన ఇరిగేషన్ శాఖ ఎస్ఇ, ఈఈ, డిఈలపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు.



## కాణిపాకం రథానికి 81 ఏళ్లు

**కాణిపాకం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరిగే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారు ఊరేగే రథానికి 81 ఏళ్ళు పూర్తయ్యాయి. కాణిపాకం దేవసా ్థనంలో ప్రతి ఏటా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలో స్వామివారికి ఒకరోజు రథోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. స్వామివారు ఊరేగే ఈరథానికి ఇప్పటికి 81 ఏళ్ళు పూర్తయ్యాయి. 1941 సంవత్సరంలో ఐరాల మండలం తిరువణంపల్లెకు చెందిన నారా సుందరనాయుడు అనే ఉభయదారుడు ఈరథాన్ని తయారు చేయించి దేవస్థానంకు అందజేశారు. ఈరథంలో శిల్పకళ ఉట్టి పడుతోంది. ఈరథాన్ని తమిళనాడు రాష్ట్రం తిరువణ్ణామలైకు చెందిన శిల్పులు తయారు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. వెయ్యేళ్ళ చరిత్ర కల్గిన కాణిపాకం ఆలయానికి ఈరథం ఆణిముత్యంలా నిలిచింది. రథోత్సవం సందర్భంగా రథంలోని నాలుగు చక్రాలు చతుర్వేదాలు గాను, ఏడు స్థంభాలు సప్త ఋషులుగాను, ముక్కోటి దేవతలను రథంలో ప్రతిష్టించి వుండడం అద్భుతం. ఈరథానికి ఇటీవలే నూతన చక్రాలను తయారు చేయించారు.

## ఎంపి మాధవ్ న్యూడ్ వీడియో.. విచారణకి రంగంలోకి సిఐడి

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ వీడియో వ్యవహారంపై సీఐడి పోలీసులు విచారణ ప్రారంభించారని సమాచారం. తనపై కక్షతో మార్ఫింగ్ చేసి న్యూడ్ వీడియోని సృష్టించారని సిఐడికి గోరంట్ల మాధవ్ ఫిర్యాదు చేశారు. తన లెటర్ హెడ్‌పై దర్యాప్తు జరపాల్సిందిగా సిఐడి అడిషనల్ డిజికి మాధవ్ లేఖ రాశారు. మార్ఫింగ్ వీడియోను ఐటిడిపి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిందని లేఖలో పేర్కొన్నారు.

## నెల్లూరు జిల్లాకు మరో జాతీయ పురస్కారం

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త** వివిధ పథకాల అమలుకు సంబంధించి ఇప్పటికే జాతీయస్థాయిలో పలు పురస్కారాలు అందుకున్న నెల్లూరుజిల్లా తాజాగా మరో జాతీయ పురస్కారానికి ఎంపికైంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆజాద కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం అమలు-ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెల్లూరుజిల్లా నాల్గవస్థానంలో నిలిచింది. 120 రోజుల ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు జరిగిన తీరును దేశవ్యాప్తంగా 780 జిల్లాలలో పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం చక్కటి ప్రతిభ కనపరచిన 10 జిల్లాలను పురస్కారాలకు ఎంపిక చేయగా అందులో నెల్లూరుజిల్లా నాల్గవస్థానంలో నిలవడం గమనార్హం. కాగా ఈ జాతీయ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు త్వరలో డిల్లీలో జరిగే కార్యక్రమంలో స్వీకరించనున్నారు.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల విజేత ప్రకాశం ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్న విజయనగరం

**నెల్లిమర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లిమర్లలో గత రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆహ్వానపు కబడ్డీ పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు ప్రధమ బహుమతి సాధించగా,విజయనగరం జట్టు ద్వితీయ బహుమతి సాధించింది. అలాగే తృతీయ బహుమతిని కర్నూలు జట్టు కైవశం చేసుకోగా, నాలుగో బహుమతిని నెల్లూరు సాధించింది. స్థానిక తామస్‌పేట ఫుట్ బాల్ మైదానంలో మంగళవారం రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రధమ బహుమతిగా 50 వేలు నగదును, ద్వితీయ బహుమతిగా 35 వేలు, తృతీయ బహుమతిగా 25 వేలు, నాలుగో బహుమతిగా 15 వేలు నగదును ఆయా విజేతలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ క్రీడలు జాతీయ సమైక్యతకు, మానసిక ఉల్లాసానికి , మంచి ఆరోగ్యానికి ఉపకరిస్తాయని అన్నారు. ప్రతి క్రీడాకారుడు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఈశ్వర్ కౌషిక్‌తో పాటు పోటీల నిర్వాహకులు చనమల్లు వెంకటరమణ, చిక్కాల సాంబశివరావు,కెవి సూర్యనారాయణరాజు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు,ఎపి టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు,తుమ్మలపేట పిఏసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు,నగర పంచాయితీ వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు,కారుకొండ వెంకట కృష్ణారావు,నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌డైరెక్టర్ జనా ప్రసాద్, ఆర్అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు,నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, కౌన్సిలర్ మైపాడ ప్రసాద్, రిటైర్డ్ పిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు, పోటీల నిర్వాహక కమిటి ప్రతినిధులు పతివాడ శ్రీనివాసరావు, పైడి కోటేశ్వరరావు,బూర సత్తిబాబు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆధునిక సౌకర్యాలతో ఆసుపత్రులు

## కేన్సర్ రోగులకు ప్రాణాపాయం లేకుండా అన్ని విధానాల్లో చికిత్స: సిఎంజగన్

విజయవాడ,సెప్టెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రతి జిల్లా,నగర కేంద్రాల్లో ఆధునీక వైద్య సదుపాయాలతో ఆస్పత్రులను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది.పొరుగురాష్ట్రాలకు దీటుగా,జాతీయ స్థాయిలో ఎక్కడా అందని వైద్యసేవలు,శస్త్ర చికిత్సలను ఈ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేస్తారు.ప్రభుత్వం జిల్లా,నగర కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న హెల్త్‌హబ్‌లో ఈ ఆస్పత్రులుంటాయి.హెల్త్ హబ్‌లో ఆస్పత్రులు ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని,ఇతర చేయూతలను ప్రభుత్వం అందిస్తోంది.వైద్య ఆరోగ్యశాఖ, ఐఅండ్‌పీఆర్ అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో హెల్త్ హబ్స్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు.హెల్త్ హబ్‌లో ఆధునీక వైద్యశాలలు ఏర్పాటు చేసేవారికి స్థల వసతి కల్పించే విషయంలోను ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు.మహ్మమారిగా మారుతున్న క్యాన్సర్‌కు పూర్తి స్థాయిలో చికిత్సను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్ నియంత్రణకు ప్రభుత్వం పరిమితి లేకుండా వైద్యసేవలను అందిస్తోందన్నారు.క్యాన్సర్ రోగి ప్రాణాపాయం లేకుండా సురక్షితంగా ఇంటికి వచ్చేందుకు వీలుగా అన్ని చికిత్సా విధానాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు.హెల్త్‌హబ్స్‌లోను కీలకంగా క్యాన్సర్ నియంత్రణతో కూడిన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులుండాలని సీఎం జగన్ ఆదేశించారు.ఇదే సందర్భంలో ప్రత్యేక నిపుణతలు గల మన రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ఇతర ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడే స్థిరపడి మంచి వైద్యసేవలను అందించే అవకాశం హెల్త్ హబ్స్ ద్వారా కలుగుతుందనే విషయం అధికారులు ప్రజలకు వివరించాలన్నారు.అవయవ మార్పిడి చికిత్సలు చేసే ఆస్పత్రుల ఏర్పాటుపై హెల్త్ హబ్స్‌లో ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.హెల్త్ హబ్ ద్వారా ఏర్పాటయ్యే ఆస్పత్రుల్లో కనీసం యాభైశాతం బెడ్లను ఆరోగ్యశ్రీ రోగులకు కేటాయించాలన్నారు.వైద్యం కోసం ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్ళే అవసరం లేకుండా హబ్స్‌లో ఆస్పత్రులు ఉండాలన్నారు.లాభాపేక్ష లేకుండా ఆస ్పత్రులు నిర్వహిస్తున్న సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.పిల్లలకు ఆధునీక వైద్యసేవలను అందించేందుకు మూడు సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.ఇక్కడ అత్యుత్తమ సేవలు అందించే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు,కృష్ణా,గుంటూరు జిల్లాల ప్రాంతంలో ఒకటి,తిరుపతిలో ఒకటి,విశాఖలో ఒకటి ఉండే విధంగా పీడియాట్రిక్(పిల్లల్) కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.ఒక్కో సెంటరుకు రూ.180కోట్లు వ్యయంతో నిర్మాణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు.ఇవి అన్ని సమయాల్లోను ఇతర పిల్లల వైద్య సేవలు అందించే దిశలో చర్యలుండాలన్నారు.

బోధనాస్పత్రుల్లోను నాడు,నేడు పనులు మరింత వేగవంతంగా నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు.మహిళలు,బాలికల ఆరోగ ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.స్వేచ్ఛ కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు.బాలికల ఆరోగ్య సంరక్షణకు నెలకు ఒక్కసారి కార్యక్రమం పెడుతున్నామన్నారు.వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక ఆరోగ ్యకేంద్రాల వైద్యుల నియామకాల్లో మహిళడాక్టర్ ప్రాధాన్యతనివ్వా గ్రామీణ స్థాయి నుంచి ఇంటి ముంగిటనే వైద్యసదుపాయాలను ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అనా ్నరు.వైద్యం కోసం నగరాలకు వెళ్ళే పరిస్థితులు లేకుండా ప్రతి గ్రామంలో విలేజీ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఇవి రిఫరల్ కేంద్రాలుగాను ఉంటాయన్నారు.ఆరోగ ్యశ్రీపై గ్రామ,వార్డు సచివాలయాల్లో హోర్డింగ్‌లు పెట్టాలనా ్నరు,ఇందులో ఎమ్‌ప్యానెల్ ఆస్పత్రులు,ఆరోగ ్యమిత్రల ఫోన్‌నెంటర్లు ఉండాలన్నారు,రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాల నిర్మాణంలో కొన్నింటి పురోగతి,స్థలాల సేకరణ,ఇతర సాంకేతికంశాలపై ఆయన అధికారులనుంచి తాజా సమాచార నివేదికలు తీసుకున్నారు,కొత్త మెడికల్ కాలేజీల విషయంలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు జారీ చేసారు. రాష్ట్రంలో ఆరోగ ్యవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేసే దిశలో వైద్యరంగంలో ఖర్చులకు వెనుకంజవేయకుండా పలు కీలక మార్పులను తీసుకుని వస్తోన్నట్లు స్పష్టం చేసారు.వైద్యం అందక ఇబ్బంది పడ్డామనే పేదవారు లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇందుకు అనుగుణంగా వైద్య,ఆరోగ్యరంగంలో అనేక సంస్కరణలను చేపట్టామన్నారు.క్షేత్ర స్థాయిలో మౌలిక వైద ్య సదుపాయాలను కల్పించడంతో పాటుగా ప్రతి జిల్లా కేంద్రంలో హెల్త్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.వీటితో పాటుగా రాష్ట్రంలోని నగరపాలక సంస్థల పరిధిలో హెల్త్‌హబ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. 258 మండలాల్లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అక్టోబరులో అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు.క్రమంగా రాష్ట్రమంతా పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు.ప్రతి గ్రామ సచివాలయంలో కనీసం నెలకు రెండు సార్లు 104 ద్వారా సంచార వైద్యసేవలు ఉండే విధంగా విధి విధానాలు రూపొందించుకోవాలన్నారు.వీటిలో నిర్దేశిత వైద్య సిబ్బందితో పాటుగా రోగుల అవసరతలకు అనుగుణంగా అన్ని మందులు అందుబాటులో ఉండాలన్నారు.జనభాను దృష్టిలో ఉంచుకుని ,తదనుగుణంగా 104 వైద్యసర్వీసుల వినియోగం జరగాలన్నారు.నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నిర్మాణాలు కుడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు.

## రాష్ట్ర బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా బాసుదేవ్

కవిటి,సెప్టెంబరు 6(ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశంపార్టీ బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా కవిటిమండలానికి చెందిన యర్ర బాసుదేవ్‌ప్రదాన్‌ను పార్టీ అధిష్ఠానం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.ఈమేరకు యర్ర బాసుదేవ్ ప్రదాన్‌కు మంగళవారంనాడు సమాచారం అందింది.యర్ర బాసుదేవ్ ప్రదాన్ కవిటిమండలం సామంతుకులానికి చెందిన వ్యక్తి.తెలుగుదేశంపార్టీ ఆవిర్భావంనుంచి పార్టీలో చురుకైన పాత్రపోషిస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశం శ్రమించేవాడు.గతంలో ఈయన మండలపరిషత్‌లో మండలకోప్సన్‌గా కూడా వ్యవహరించారు.రాష్ట్ర బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంతో సదాశయంతో ఎంపిక చేయడంతో నేను పార్టీ అభివృద్ధికి మరింతగా కృషిచేస్తానని ఆయన ప్రభాతవార్తకు తెలిపారు.ఈయనకు ఈ పదవిని అందించేందుకు కృషిచేసిన రాష్ట్రపార్టీ అధ్యక్షులు కింజరావు అచ్చెంనాయుడుకు అలానే జిల్లా ఎంపి రామ్మోహన్‌నాయుడుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టరు బెందాళం అశోక్‌తోపాటు దేశం శ్రేణులకు.నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆత్మహత్య పిరికిపంద చర్య: ఎస్సై ప్రభావతి

సీతంపేట, ప్రభాతవార్త సెప్టెంబర్ 6



ఎటువంటి పరిస్థితులనైనా ధైర్యంతో ఎదుర్కొని నిలబడాలే తప్పా పరిస్థితులకు తలొగ్గి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం పిరికిపంద చర్య అని ఎస్సై ప్రభావతి అన్నారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్ ఆవరణలో యువతకు ఆత్మహత్యాయత్నంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై ప్రభావతి మాట్లాడుతు నేటి సమాజంలో యువత ఎక్కువగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నారన్నారు.ఇటువంటి ప్రయత్నం చేసే ముందు మనల్ని నమ్ముకున్న తల్లిదండ్రుల కోసం ఒకసారి ఆలోచించాలనా న్నరు.జీవితంలో ఎటువంటి ఒడిదుడుకులు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొని నిలబడిననాడే జీవితానికి ఓ పరమార్థం ఉంటుందన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత చదువులు చదువుకొని వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావలని సూచించారు.ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జీవన్‌జ్యోతి, అధ్యాపకులు, యువతీ, యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో ఇంటర్నెల్ రోడ్లు త్వరితగతం చేయండి

### ఐటిడిఎ పిఒ నవ్య

పాలకొండ, సెప్టెంబర్ 6(ప్రభాతవార్త



పాలకొండ మండలం లుంబూరు అర్బన్ లే అవుట్‌లో జరుగుతున్న జగనన్న కాలనీలో ఇంటర్నెల్ రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీతంపేట ఐటిడిఎ పిఒ బి.నవ్య ఆదేశించారు. మంగళవారం ఆమె ఆర్‌డిఓతో కలసి జగనన్న కాలనీల రోడ్లు, అక్కడి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పిఒ నవ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నిషాంత్‌కుమార్ 66 లక్షల రూపాయలను కోలనీలో ఇంటర్నెల్ రోడ్లకు కేటాయించారని, ఈ రోడ్లు వేసేందుకు మూడు బ్లాకులుగా విడదీసి పట్టానెం. 1 నుండి 833 వరకు 580 మీటర్లలో ఇంటర్నెల్ రోడ్లకు 40 లక్షలు మంజూరు చేశారన్నారు. పట్టానెంబ 834 నుండి 1115 వరకు 2వ బ్లాకులో 280 మీటర్లకు 15 లక్షలు, మూడోబ్లాకులో 1435 వరకు 180 మీటర్లకు 11 లక్షల రూపాయలు కేటాయించారని తెలిపారు. దీనివల్ల గృహనిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ రవాణాకు ఎంతో ఉపయోగకరమన్నారు. కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని కమిషనర్ నడిపేన రామారావుకు సూచించారు. విశాలమైన రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, మంచినీటి సదుపాయం వంటి సౌకర్యాలతో మరో విశాలమైన పాలకొండగా రూపుదిద్దుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇంటింటా నాలా కార్యక్రమంలో రూపకల్పనచేశామని పిఒ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.హేమలత, హౌసింగ్ డిఇఇ రమేష్,ఎఇ మాధవరావు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## జ్వరాలు విజృంభిస్తున్నాయి..రోగులకు సేవలందించండి

### ఎంఎల్ఏ కళావతి

పాలకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



పాలకొండ డివిజన్‌లో ప్రస్తుత సీజన్‌లో జ్వరాలు విజృంభిస్తున్నాయని, వైద్యసేవలకు వచ్చిన నిరుపేదలకు రిఫరల్ చేయకుండా వ్యాధిని నయం చేసేలా సేవలందించాలని పాలకొండ శాసనస భ్యు రాలు విశ్వాసరాయి కళావతి సిబ్బందిని ఆదేశం చారు. మంగళవారం పాలకొండ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఎల్ఏ కళావతి మాట్లాడుతూ సీజన్ వ్యాధులు అధికమయ్యాయని, జ్వరపీడితులకు రక్తపరీక్షలతో సహా అన్ని వైద్యసేవలందించాలని సూచించారు. తొలుత ఆసుపత్రి అభివృద్ధి సంఘం చేయాల్సిన పనుల ఎజెండాను చదివి వినిపించారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు నిధులను వినియోగించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ జె.రవీంద్రకుమార్, డాక్టర్ రఘురాం, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ హరీష్‌లతో పాటు అభివృద్ధి సంఘ సభ్యులు ఎచ్చెర్ల జయరాం, లక్ష్మి, హెడ్ నర్సు సోఫియా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**రామకళామందిర్ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంఎల్ఏ**

పాలకొండ పట్టణంలోని రామకళామందిర్ వీధిలో ఉన్న సచివాలయాన్ని స్థానిక ఎంఎల్ఏ విశ్వాసరాయి కళావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ సచివాలయ సిబ్బంది అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలపై పలు ప్రశ్నలు వేసి ఆరాతీశారు. బయోమెట్రిక్ విధానం అమలుపై అడిగి తెలుసుకున్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు ఏ విధంగా పరిష్కరిస్తున్నదీ తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థను మరింత నడిపించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లా ప్రతాప్, కౌన్సిలర్ ఆకుల కుమార్, సచివాలయ అడ్మిన్లు, సె క్రటరీలు, సిబ్బంది వున్నారు.

## ఉత్తమ అధ్యాపకునికి ఘనంగా సన్మానించిన విద్యార్థులు

పాలకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



స్థాయిలో ఉత్తమ అధ్యాపకునిగా కలెక్టర్ నిషాంత్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కుమారస్వామిని కళాశాల సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ అధ్యాపకునిగా ఎంపిక కావడం పట్ల తన సంతోషాన్ని తెలియజేస్తూ తనకు మరింత బాధ్యత పెరిగిందని ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం తాను పనిచేస్తానని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించిననాడే తనకు ఈ అవార్డు పట్ల ఆనందం కలుగుతుందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెలమల అప్పారావు, అధ్యాపకులు వెంకటేశ్వరరావు, శివానంద్, విజయరాజ్, వెంకటరమణ, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ఇండియా వెస్టన్ 22టిబి సిఎంఆర్ హార్డ్ డ్రైవ్ పరిచయం

శ్రీకాకుళం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

వెస్టన్ డిజిటల్ ప్రపంచంలో మొట్టమొదటిగా 22 టిబి సిఎంఆర్ హార్డ్ డ్రైవ్ పరిచయం చేస్తున్నట్టు వెస్టన్ డిజిటల్, ఇండియా సేల్స్ సీనియర్ డైరెక్టర్ ఖలీద్ వానీ తెలిపారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణ ఆధారంగా వెస్టన్ డిజిటల్(నాస్టాక్, డబ్ల్యుడిసి) పరిశ్రమలో ప్రముఖమైన అల్ట్రాస్టార్ డిసి హెచ్‌సి 57, 22టిబి సిఎంఆర్ హెచ్‌డిలను ఇండియాలోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ టెక్నాలజీవలన కంపెనీ తన సాంకేతికతను సాంద్రతను మరింత విస్తరిస్తుందన్నారు. ప్రొవైడర్లు, ఎంటర్‌ప్రైజెస్ కస్టమర్లు, స్టోరేజ్ ఇన్నోవేషన్‌లో అగ్రగామిగా అల్ట్రాస్టార్ డిసి హెచ్‌సి 570 హెచ్‌డి భారతీయ మార్కెట్‌కు సరైన సమయానికి చేరుకుందని ఆయన తెలిపారు. భారతదేశం 5జి సేవలను విడుదల చేయాలని భావిస్తుందన్నారు. అధిక సామర్థ్యం గల డ్రైవ్‌లకు భారీ డిమాండ్ సృష్టించేందుకు డీటా క్లౌడ్ వినియోగాన్ని మరింత విస్తరించేలా చేస్తోందని ఖలీద్ పేర్కొన్నారు. పరిశ్రమ సామర్థ్య డిమాండ్లను పరిష్కరించడంలో సహాయం చేయడానికి తాము ఎంతో కృషి చేస్తున్నామని డైరెక్టర్ వెల్లడించారు.

## నివగాం ప్రధాన రహదారి మార్గంలో ముమ్మరంగా పూడికతీత పనులు

కొత్తూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో ఒకటైన నివగాం ప్రధాన రహదారి మార్గంలో సోమవారం స్థానిక సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు ఆధ్వ ర్యంలో పంచాయతీ కార్యదర్శి విశ్వనాధం పర్యవేక్షణలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేప ట్టారు. సత్యసాయి మందిరం నుంచి కోనేరు వర కు చాలా రోజులుగా చెత్త వ్యర్థాలు పేరుకుపోవడంతో వాటి తొలగింపులపై దృష్టి సారించి జెసిబి సాయంతో చెత్తను తొలగించడంతో స్థానికులంతా సర్పంచ్ తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ప్రతినిధి లోతుగెడ్డ జనార్ధనరావు, పైడి రాజుపాల్గొన్నారు.

## చేపల పెంపకం రైతులకు ఉత్తమ యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ఆమదాలవలస, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో జిల్లాలో ఉన్న ఇరిగేషన్ చెరువుల్లో చేపల పెంపకం చేపట్టే రైతులకు ఉత్తమ యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం మత్స్యశాఖ మరియు సాగునీరు, వ్యవసాయ పరివర్తన పథకం ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. రైతులు చెరువుల్లో విడుదల చేసే చపల రకాలు, చేపల సంఖ్య శాస్త్రీయపరంగా చేపట్టినట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చని కార్పొరాకాలతో పాటు రొయ్యల పెంపకం కూడా చేపట్టినట్లయితే అధిక ఆదాయం పొందవచ్చనని మత్స్యశాస్త్రవేత్త సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా మత్స్యశాఖ అధికారి టి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ పద్ధతులు విడిచిపెట్టి శాస్త్రీయ పద్ధతిలో చేపల పెంపకం చేపట్టినప్పుడే చేపల ఉత్పత్తిలో జిల్లా సుస్థిరమైన స్థానం సంపాదించుకుంటుందని తెలిపారు. మత్స్య శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను మరియు రిటైల్ షాపులో ఏర్పాట్లలో సబ్సిడీని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు టి.సంతోష్‌కుమార్, మత్స్య అభివృద్ధి అధికారి సురేష్, బెజ్జిపురం యూత్ క్లబ్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు గుంతల రహదారి మార్గానికి మహర్దశ

కొత్తూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



అలికాం–బత్తిలి ప్రధాన రహదారి మార్గంలోని ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని గుంతల రహదారి మార్గానికి ఎట్టకేలకు మహర్దశ వచ్చిందనే చెప్పాలి. ఎన్నో ఏళ్లుగా గుంతల రహదారి మార్గంలో ప్రయాణిస్తూ ప్రజలు, వాహన చోదకులు అనేక అవస్థలు పడిన సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో. ఎంతో మంది వాహన చోదకులు ప్రమాదాలకు గురై ఆసుపత్రుల పాలైన ఘటనలు కూడా ఉన్నాయి. ఎట్టకేలకు ఆర్అండ్‌బి అధికారులు చొరవ తీసుకుంటూ రహదారి మార్గానికి శాశ్విత పరిష్కార మార్గం ఏర్పాటు చేయడంలో భాగంగా సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. సీసీ రోడ్డు పనుల్లో భాగంగా 70 మీటర్లు వరకు పనులు జరుగుతాయని సూపర్‌వైజర్ ప్రభాతవార్తకు తెలిపారు. గుంతల రహదారి మార్గం పనులతో ఈ ప్రాంత ప్రయాణీకులు వాహన చోదకులతో పాటు ప్రధానంగా విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ రహదారి మరమ్మతు పనులకు రాజమండ్రికి చెందిన ఉషాకిరణ్ కంపెనీ వారు చేస్తున్నట్లు తెలిసింది.

## చరిత్రలో నిలిచిపోయేలా విప్లవాత్మక పాలనకు చర్యలు

### స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



పేదల లోగిళ్లలో సంక్షేమ, అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయేలా విప్లవాత్మక పాలనకు చర్యలు తీసుకుంటున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 12వ వార్డు లక్ష్మినగర్‌లో జరిగిన ఇంటింటా అవగాహన, చైతన్య కార్యక్రమంలో పాల్గొన్నారు. కరోనా కష్టకాలంలో పేదలకు ఏ ఆటంకం రాకుండా సంక్షేమ ఒరవడిని కొనసాగించి ముఖ్యమంత్రి తన దార్శనికతను చాటుకున్నారని తెలిపారు. ప్రభుత్వ లబ్ధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులై ఉండి సాంకేతిక కారణాలతో లబ్ధిని పొందలేని వారు వాలంటీర్లు సాయంతో సచివాలయాల ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్, కె.అప్పలనాయుడు, బి.సృజన, ఎలక్ట్రికల్ ఎఇ జి.రామారావు, నాయకులు పి.శ్రీనివాసరావు, డి.శ్యామలరావు, ఎ.ఉమామహేశ్వరరావు, ఎస్.కామేశ్వరరావు, కె.శ్యాంప్రసాదరావు, ఎస్.మల్లిఖార్జునరావు, పి.చిన్నారావు, తదితర మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, మెప్మా, వార్డు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నాజీరావుకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

వీరఘట్టం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కోమటివీధి పాఠశాల ఉపాధ్యాయులు వారణాశి అన్నాజీరావుకు జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అందజేశారు. జిల్లా కేంద్రంలోని గిరిమిత్ర సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గురుపూజోత్సవం సందర్భంగా పురస్కారాన్ని అందజేశారు. అన్నాజీరావు ఉపాధ్యాయ రంగంలో అందించిన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రధానోత్సవం చేశారు. అన్నాజీరావు మాస్టారుకు పురస్కారం లభించడం పట్ల ఎంపిపి దమలపాటి వెంకటరమణనాయుడు, జెడ్పీటిసి జంపు కన్నతల్లి, ఎంపిడిఓ ప్రభాకరరావు, తహశీల్దార్ జె.మాధవి, ఎంఇఓ పత్రి కృష్ణమూర్తితో పాటు పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## సర్వేంద్రియాణం నయనం ప్రదానం : ఎంఇఓ

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మనిషికి ఉన్న జ్ఞానేంద్రియాలల్లో కళ్లు ముఖ్యమని వాటిని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని మండల విద్యాశాఖాధికారి జలుమూరు చిన్నవాడు అన్నారు. జాతీయ అంధత్వ మరియు దృష్టి లోపం నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సంతబొమ్మాళి జెపిఎంఎపిబిసిడబ్ల్యుఆర్ స్కూల్ విద్యార్థులకుకంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి ఎం.ఆర్.కె.దాస్ 160 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం ఉన్న 18 మంది విద్యార్థులకు ఉచిత కళ్లాద్దాలకు సిఫార్సు చేశారు. విద్యార్థులకు కంటి ఆరోగ్యం–సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.నరసింహులు, ఆరోగ్య విస్తరణాధికారి కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి

కవిటి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



గ్రామస్థాయిలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు అట్టాడ రవిబాబ్జీ చెప్పారు. కవిటి చింతామణి అమ్మవారి ఆలయ ఆవరణలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం, అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గాంధీ, ఎస్టీ మోర్చ నాయకులు మల్లయ్య, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు బుద్దాల నిర్మలారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 22వ వార్డు కొత్తవీధిలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ ఆధ్వర్యంలో వార్డులో నివశిస్తున్న టీచర్లును సన్మానించారు. రిటైర్డ్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నిత్యానంద పట్నాయక్, నౌపడ బాబూరావు, కృష్ణచంద్ర పట్నాయక్, నరేంద్ర పట్నాయక్, జగన్, వాసంతి పట్నాయక్, సురేఖ పట్నాయక్, కుండల సురేఖ, శోభారాణిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల అర్జున్, సంతోష్ సాహు పాల్గొన్నారు.

శాంతినికేతన్‌లో...స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా ఎంఇఓ కె.అప్పారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఇంద్రారెడ్డి, కెసిపూరి, త్రిష, లక్ష్మినరసింహారెడ్డి, సురేఖ, పద్మజ, శ్రీధర్, రాజ్యలక్ష్మి, శాంతి, జయలక్ష్మి, మీనా, సునీల్, యశోద తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న గాత్రకచేరి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



స్థానిక హాస్పిటల్ రోడ్డులో సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలిండియా కళారంగం ఆధ్వర్యంలో నిర్వహించిన గాత్ర కచేరి ఆకట్టుకుంది. జిల్లా ఉపాధ్యక్షురాలు పెదిని ధనవతి, ఆమె కుమార్తె రూతిక యలమంచిలి వీరయ్య గాత్రంలో అలరించారు. రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు తిప్పన ధనుంజయరెడ్డి, పరపటి లింగమూర్తి, విశ్వనాధం వాయిద్య సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో శివాజీ, అమలేష్, కిషోర్, బాల, శివ, కవిరాజు, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వ్యవస్థాపక అధ్యక్షులు మాడుగుల సుధీర్ హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆయన కోలుకోవాలని ధనరాజ తులసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిప్పన ధనుంజయరెడ్డి, కాతిల ధనవతి, చిన్నా గురుస్వామి, మద్దిల హేమసుందర్, బుగత జగన్, పెదిని రూపిక, దక్కత వాసురెడ్డి, చలపరాయి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నస్థితిలో 9వ వార్డు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 9వ వార్డు అధ్వాన్న స్థితిలో ఉందని జనసేన నాయకులు దాసరి రాజు అన్నారు. ఈ మేరకు కమిషనర్ ఎన్.రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. రథం వీధిలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని జనసేన కార్యకర్త సంతోష్ మహర్ణ మూడుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రద్ధ తీసుకోవడం లేదని అన్నారు. 23వ వార్డులో కూడా మురికినీరు ఇళ్లలోకి వస్తుందని, తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, బావిలో మురికి నీరు చేరుతుండడంతో బావి నీరు తాగిన వారు వ్యాధులకు గురౌతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంపై రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, దాసరి శేఖర్, సంతోష్ మహర్ణ, రోకళ్ల భాస్కర్, కలియా గౌడో, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## సంతకవిటి మండలంలో పులి సంచారం

సంతకవిటి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మండల పరిధిలో పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు నిర్ధారించడంతో ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. సోమవారం రాజాం మంలం అంతకావల్లి పొలాల్లో పులి తిరుగుతుండగా ఒక వ్యక్తి వీడియో తీసారు. విఆర్వో పంపిన వీడియోను చూసి అందులో ఉన్నది పులి అని పాలకొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నిర్ధారించారు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. రాజాం మండలంలోని అంతకాపల్లి, మొగిలివలస సారధి, విఆర్ అగ్రహారం, సంతకవిటి మండలంలోని బిల్లాని, తలతంపర, పొనిగిటివలస తదితర గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రైతులు పొలాల్లోకి వెళ్లవద్దని రాత్రి వేళల్లో ప్రజలు తిరగకూడదని, ఒంటరిగా ఎక్కడికి వెళ్ల వద్దని సంతకవిటి తహశీల్దార్ సులోచన రాణి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో దండోరా వేయాలని విఆర్వోలను ఆదేశించారు. ప్రజలకు అనుమానంగా ఏ జంతువు కనిపించినా అధికారులకు వెంటనే సూచన ఇవ్వాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులు స్కూల్ టైంలో బయటకు రాకుండా తాళాలు వేయించి స్కూల్ లోపలే ఉండాలని సూచించారు. మంగళవారం సురవరం, కొంకను, ఉదిరి గోవిందపురం వైపు వెళ్లిందని ప్రజలు సమాచారం ఇచ్చారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## పిహెచ్‌సిలో 108 సేవలపై అవగాహన

వంగర, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 108 సేవల పట్ల పిహెచ్‌సి సిహెచ్‌ఓ చొక్కాపు రామారావు సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్క పేషెంట్ హాస్పిటల్‌కి 108లో వెళ్లేలా అవగాహన కల్పించాలని సూచించారు. 108లో తరలించడం వలన చాలా సేఫ్ కూడా ఉంటుందని, ఎందుకంటే మన 108 వైద్య సేవలపై అవగాహన కలిగిన టెక్నీషియన్స్ ఉంటారన్నారు. గర్భిణీలకు ఎఎన్ఎం, పాముకాటు, ఆర్‌టిఎ, సాధారణ వ్యాధులు, జ్వరం, దగ్గు, ఊపిరి ఆడకపోవడం, పడిపోవడం, ఎనిమియా, కడుపులో నొప్పి, బీపీ సమస్య, ఆపరేషన్ నిమిత్తం, ఏ ఇతర వ్యాధులు కోసం అయినా హాస్పిటల్‌కి వెళ్లాలంటే 108లో మాత్రమే వెళ్లేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిహెచ్‌ఓ చొక్కాపు రామారావు, పిహెచ్ఎన్, 108 సిబ్బంది జగదీష్, అనిల్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంట్లవరంలో గడప గడపకు దువ్వాడ

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, పంచాయతీలోని అంట్లవరం గ్రామంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ఒక్కొక్క ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ఒక్కొక్క ఇంటికి ఎన్ని సంక్షేమ పథకాలు అందించారో వివరించారు. ఈ సందర్భంగా గ్రామానికి డ్రైనేజీ, సిమెంట్ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు దువ్వాడ దృష్టికి తీసుకు రాగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆ తర్వాత వెంకటాపురం కాలనీలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. రాబోయే ఎన్నికల్లో జగన్ అన్నకి ప్రజలంతా అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలోసంతబొమ్మాళి ఎంపిపి మేరుగు రాజేశ్వరి అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు, వైస్ ఎంపిపిలు నక్క బీమారావు, పొందల రామకృష్ణ, ఎంపిటిసి ప్రతినిధులు సిమ్మ సోమేష్, దూబ వేణు, కోత ఇందిరా, పరపటి శ్రీను, మోడీ భాస్కరరెడ్డి, ఈఓపిఆర్‌డి శశిభూషణరావు, వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ

రాజాం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



స్థానిక సాధారణ రైతు కుటుంబంలో పుట్టి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచాడు ఓ యువకుడు. విజయనగరం జిల్లా సంతకవిటి మండలం వావిలవలస గ్రామానికి చెందిన సాలూరు సిద్దార్థ ఎంతోమంది పేద విద్యార్థులను చదివిస్తూ మరోవైపు ఆకలి అన్నవారు తమ చుట్టుపక్కల గ్రామాల్లో ఎక్కడ కనిపించకూడదని ఆకలి అనే మాట వినపడకూడదని నిత్యాన్నదానం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. నేటికి 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కోవిడ్ కష్టకాలంలో కూడా ఏ రోజు తన అన్నదాన కార్యక్రమానికి విరామం లేకుండా చేస్తూ పలువురు మన్నలను పొందాడు. ఎంతో మంది తమ సేవా కార్యక్రమాలను మెచ్చుకునిమ ముందుకు వచ్చి మరింత ప్రోత్సహించి అన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేసే విధంగా ఆర్థికంగా తనకు ముందుకు నడిపించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపాడు. రానున్న రోజుల్లో మరింత మందికి సేవలు అందించడానికి కృషి చేస్తానంటూ సిద్దార్థ తెలిపాడు.

## 200 మందికి కంటి పరీక్షలు

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



స్థానిక సిబిఎం పాఠశాల ఆవరణలో విశాఖపట్నంకు చెందిన శంకర్ ఫౌండేషన్ వైద్యుడు డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద 200మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు కోఆర్డినేటర్ సాయి తెలిపారు. 60మందికి ఆపరేషన్ నిమిత్తం విశాఖ ఆసుపత్రికి తరలించామని, 50మందికి కళ్లాద్దాలు వినియోగించాలని, మిగిలిన వారందరూ మందులు వాడాలని డాక్టర్ ఆర్.సురేష్ సూచించారు. యూత్ సభ్యులు సిహెచ్.శ్రీనివాసరావు, బి.మోహనరావు, సందీప్, ఎస్.శ్రీను, తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావులు పాల్గొనగా వైద్య సిబ్బంది వివేక్, గిరిజా, సంధ్యలు తమ వైద్యసేవలను అందించారు.

## విశ్రాంత సిఆర్‌పిఎఫ్ హవల్దార్‌కు ఘన సన్మానం

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మండలం అక్కయ్యవలస గ్రామానికి చెందిన సిఆర్‌పిఎఫ్ విశ్రాంత్ హవల్దార్ టి.అచ్యుతరావుకు హైదరాబాద్‌లోని సిఆర్‌పిఎఫ్ గ్రూప్ సెంటర్‌లో ఆదివారం ఆయన స్వగ్రామ సర్పంచ్ ప్రతినిధి డాక్టర్ జనార్ధనరావు ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. సిఆర్‌పిఎఫ్ ఎస్సై పద్మారావు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. విధి నిర్వహణలో ఆయన చేసిన సేవలను అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి మీనాకుమారి, మండల విప్ బొడ్డు అప్పన్న, గ్రామానికి చెందిన బెలమాన కాంతారావు, సిఆర్‌పిఎఫ్ అధికారులు, జవాన్లు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఆస్థి తగాదాలతో మహిళపై దాడి

రణస్థలం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



రణస్థలం మండలం పిసినిలో ఓ మహిళపై ఇద్దరు మహిళలు కలిసి పెద్దకర్రతో విచక్షణ రహితంగా దాడి చేశారని జెఆర్‌పురం ఎస్సై రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 7.30 గంటల సమయంలో 112 కాల్ రావడంతో సంఘటనా స్థలానికి వెళ్లి అంబులెన్స్‌లో కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆస్తుల తగాదాలే కారణమని అన్నారు. కమల ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఒంటరిగా ఉన్న విషయాన్ని గమనించిన ఆడపడుచులిద్దరూ రెడ్డి జానకి, సుశీలలు అన్న భార్య కమలపై కర్రలతో చితకబాదారని పేర్కొన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

### -ఎంపిడిఓ ఉమాసుందరి

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



జగన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపిడిఓ ఉమా సుందరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ అధికారులు, సచివాలయం ఇంజనీరింగ్ సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల వారీగా జగనన్న లేఅవుట్‌లలో ఎన్ని ఇళ్లు మంజూరు అయ్యాయి, ఎన్ని ఇళ్లు నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణంలో జిల్లాలో అట్టడుగు స్థానంలో ఉన్నామని ఇది మన మండలానికి చెడ్డపేరు తెస్తుందని పేర్కొన్నారు. వీటిపై క్షేత్రస్థాయిలో తిరిగి లబ్ధిదారులకు అవగాహన కల్పించాని సూచించారు. మంజూరైన లబ్ధిదారులు ఎందుకు కట్టడం లేదు, అడ్వాన్స్ తీసుకున్న లబ్ధిదారులు కూడా 22 మంది కనీసం ప్రారంభించలేదు. మీరేం చేస్తున్నారని ఎంపిడిఓ సిబ్బందిని ప్రశ్నించారు. వారంలో లోగా మీ పరిధిలో ఉన్న ఇళ్లు పూర్తిస్థాయిలో ప్రారంభం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఎఇ నర్సింగరావు, ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

# కెరీర్‌లోనే భారీ బడ్జెట్ మూవీ



నాగచైతన్య హీరోగా కోలీవుడ్ దర్శకుడు వెంకట్ ప్రభు దర్శకత్వంలో ఎన్‌సి 22 సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే.. ఇది చైతూ



కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో చేస్తున్న చిత్రం.. ఫస్ బైలింగ్విల్ మూవీ ఇది.. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కనుంది.. ఇప్పటికే పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ఈచిత్రం ప్రారంభమైంది. ఇపుడు రెగ్యులర్ షూటింగ్‌కు రెడీ అవు తోంది.. తాజాగా మేకర్స్ ఈచిత్రా నికి సంబంధించిన షూటింగ్ అప్ డేట్‌ను అందించారు. ఈసినిమాప్రీ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయని, సెప్టెంబర్ మూడో వారం నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తామని నిర్మాతలు తెలిపారు.. ఈ షెడ్యూల్ లో చైతూతో పాటు ఇతర ప్రధాన తారగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నట్టు తెలిపారు. ఇది ఒక కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొంది స్తున్నట్టు తెలిపారు. నాగచైతన్య మును పెన్నడూచేయని పాత్రలో కన్పించ నున్నారని చెప్పారు. ఆయన కెరీర్‌లోనే భారీ బడ్జెట్ సినిమా గా ఉండబోతోందని అన్నారు.నాగచైతన్య సరసన యంగ్ బ్యూటీ కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. చైతూ ఒక పోలీసు ఆఫీసర్ పాత్రలో కన్పించనున్నారని అన్నారు. అక్కినేని అభిమానులు కోరుకునే మాస్, యాక్షన్ అంశాలన్నీ ఇందులో ఉంటాయన్నారు. ఈచిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. అబ్బూరి రవి సంభాషణలు అందిస్తున్నారు. పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస్ చిట్టూరి భారీస్థాయిలోఈచిత్రాన్ని నిర్మించనున్నారు.

# 'అహింస' చిత్రీకరణ పూర్తి

స్టార్స్‌తోపాటు నూతన నటీనటులతో బ్లాక్‌బస్టర్లను అందించగల సామర్థ్యం దర్శకుడు తేజ సొంతం.. ఆయన తన చిత్రాలతో చాలా మంది నటులను పరిచయం చేశారు. వారిలోకొందరు స్టార్లుగా మారారు కూడ.. కంటెంట్‌యే కింగ్ అని, మంచి కంటెంట్ ఉన్న సినిమాలు బాక్సాఫీసు వద్ద అద్భుతాలు సృష్టిస్తాయని చాలా సార్లు ఆయన నిరూపించారు.. తాజాగా ఆయన 'అహింస'



అనే యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌తోమరో కొత్త నటుడు అభిరామ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నారు.. అన్ని కమర్షియల్ హంగులతో కూడిన కథతో తేజ మార్క్ సినిమా ఇది.. ఆనంది క్రియేషన్స్ పతాకంపై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. గీతిక తివారీ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో సదా, కమల్ కామరాజు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. సినిమాప్రీలుక్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది.. అహింసలో హై యాక్షన్ ఉంటుందనే అభిప్రాయం ఇచ్చింది.. సినిమా షూటింగ్ పూర్తికావటంతో చిత్ర బృందం ప్రమోషన్స్ కార్యక్రమాలు ప్రారంభించనుంది..ఆర్పీ పట్నాయక్ ఈచిత్రానికి సంగీతం అందించారు. త్వరలో ఈసినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్నారు.

# 'చెడ్డీ గ్యాంగ్ తమాషా'

అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి., శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్త నిర్మాణంలో సిహెచ్ క్రాంతి కిరణ్ నిర్మాతగా, వెంకట్ కళ్యాణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం చెడ్డి గ్యాంగ్ తమాషా..హీరోగా వెంకట్ కళ్యాణ్, గాయత్రి పటేట్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమా





టైటిల్ టీజర్‌ను ప్రముఖ నటుడ సునీల్ విడుదల చేశారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. అబుజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. , శ్రీలీల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా క్రాంతి కిరణ్‌గారి నిర్మాణంలో వెంకట్ కళ్యాణ్ దర్శకుడిగా తెరకెక్కిన ఈచిత్రాన్ని ప్రేక్షకులు థియేటర్లలో చూసి కొత్తవారిని ఎంకరేజ్ చేయాలని, చేస్తారని అనుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాత సిహెచ్ క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు.



# 'గుడ్‌బై'..రిలీజ్‌కు రెడీ

లెజండరీ నటుడు బిగ్‌బి అమితాబ్ బచ్చన్ ప్రధాన పాత్రలో, రష్మిక మందన్న , నీనా గుప్తా, సునీల్‌గ్రోవర్, పావలి గులాటీ కీలకపాత్రల్లోన నటిస్తున్న చిత్రం 'గుడ్‌బై'.. వికాస్ బహాల్ దర్శకత్వం వహిస్తున్నారు.. తాజాగా ఈచిత్రానికి సంబందించి ట్రైలర్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఇందులో బిగ్ బీ, రష్మిక తండ్రీకూతుళ్లుగా కన్పిస్తున్నారు. ఉద్యోగం సంపాదించిన రష్మిక మొదటి జీతం పొందటంతో తన కాళ్లమీద తాను నిలబడాలనుకుంటుంది.. ఇకపై తండ్రి నుంచి డబ్బు తీసుకోకూడదు అనుకుంటుంది..తల్లిదండ్రుల వద్ద డబ్బులు అడగటంలో తప్పేంటని, ఆలోచించే ఓ పొసెసివ్ తండ్రి బిగ్‌బి .. ఇవి చిన్న సమస్యలే. కానీ బిగ్‌బి రష్మిక ప్రతి సిల్లీ రీజన్ కోసం గొడవ పడుతుంటారు.వాటిని వినోదభరితంగా హైలెట్ చేశారు. అనుకోకుండా రష్మిక తల్లి పాత్రలో నటించిన నీనా గుప్తా మృతిచెందటంతోతండ్రి కూతురు ఇద్దరూ అంత్యక్రియల గురించి గొడవ పడతారు. అంత్యక్రియల్లో సంప్రదాయాలు , ఆచారాలను పాటించాలని బిగ్‌ఇ పట్టుదల, అయితే రష్మిక అన్ని ఆచారాలను చూసి చిరాకుపడటం కన్పించింది..ఈ సన్నివేశాలను కూడ వినోదభరితంగా మలిచినట్టు కన్పిస్తోంది. అన్నిపనులు పూర్తిచేసి అక్టోబర్ 7న ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు.. బాలాజీ మోషన్ పిక్చర్స్, సరస్వతి ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి..




**ఆర్య హీరోగా నటించిన తాజా చిత్రం 'కెప్టెన్'.. ఐశ్వర్యలక్ష్మి, సిమ్రాన్, హరీష్ ఉత్తమన్, కావ్యశెట్టి, గోకుల్ నాథ్ తదితరులు ఇతర తారగణం... శక్తి సౌందర్ రాజన్ దర్శకత్వం వహించారు. థింక్ స్టూడియోస్ అసోసియేషన్‌తో నిర్మాణ సంస్థ ది స్నో పీపుల్ పతాకంపై ఆర్య నిర్మించారు.. సెప్టెంబర్ 8న ఈచిత్రం విడుదల కానుంది.. తెలుగులో ఈసినిమాను శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, హీరో నితిన్ తండ్రి సుధాకర్‌రెడ్డి విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో హీరో ఆర్య మీడియాతో మాట్లాడారు.**

**కెప్టెన్.. కథ మీదగ్గరకు ఎలా వచ్చింది..? విన్న తర్వాత మీ స్పందన ఏంటి?**

శక్తి సౌందర్ రాజన్ దర్శకత్వంలో నేను టెడ్డీ సినిమా చేశాను. ఆ సినిమా తర్వాత కెప్టెన్ కథతో ఆయన నా వద్దకు వచ్చారు. బహుశా.. వేరే దర్శకుడు ఈ కథ చెప్పి ఉంటే నేను చేసేవాడిని కాదు.ఆల్‌రెడీ శక్తితో పనిచేసి ఉండటం, ఆయనకు విఎఫ్ ఎక్స్ పై అవగాహన ఉండటంతోఓకే చెప్పాను. ఫస్ట్ ఐడియా విన్నాక ఏడాది పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేశాం.. ఆర్మీ నేపథ్యంలో సినిమా ఉంటుంది.. సాధారణంగా ఆర్మీ నేపథ్యం అనగానే. పాక్తిస్థాన్ లేదా తీవ్రవదాఉలతో ఫైట్ ఉంటుంది. కానీ మా సినిమాలో ఒక వింత జీవి ఉంటుంది.మనుషులకు ఎలాంటి ప్రమాదం ఉంది? దాన్ని ఏం చేశాం. అనేదే సినిమా.



**ఇపుడు తెలుగు, తమిళం అని డిఫరెన్స్‌లు లేవు.**

**కెప్టెన్ షూటింగ్ చేసేటపుడు ప్రొడ్యూస్ చేసేటపుడు మీకు ఛాలెంజింగ్ అన్పించిన విషయాలు ఏంటి?**

విఎఫ్ఎక్స వర్క్స ..ఇటువంటి సినిమాలు హాలీవుడ్‌లో వచ్చాయి.. మన విఎఫ్ఎక్స్ వర్క్‌ను అక్కడి సినిమాలతో పోలుస్తారు. మనకి బడ్జెట్ లేదు కాబట్టి ఆ స్థాయిలో చేయలేకపోయామని చెప్పలేం. అందుకని ఆ విసయంలో చాలా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేశాం. ఇపుడు మన ఇండియాలో కూడ మంచి టెక్నీషియన్లు ఉన్నారు. వాళ్లు చాలా బాగా చేశారు. నటుడిగా ఛాలెంజింగ్ అంటే. క్లైమాక్స్ పార్ట్ షూట్ చేయటం కానీ ఊహించుకుని షూటింగ్ చేయాలి.. ఇంకొక విషయం ఏంటంటే.. భూమికి వంద అడుగుల ఎత్తులో, నీటిలో 20 అడుగులు లోతులో సన్నివేశాలు ఉన్నాయి. అవి షూటింగ్ చేయటానికి కష్టపడ్డాను..ఆ మూడు రోజులు కష్టపడ్డాను..

**కెప్టెన్..కు సీక్వెల్ ఉంటుందా?**

టెడ్డీ సిఇమా చివర్లో టెడ్డీ కన్ను తెరుస్తుంది కదా..అ లా ఈసినిమాలో కూడ సీక్వెల్ చేసే విధంగా చిన్న హింట్ ఇచ్చాం.. కెప్టెన్ మంచి విజయం సాధిస్తే తప్పకుండా సీక్వెల్ ఉంటుంది..

**మళ్లీ తెలుగులో ఎపుడు చేస్తారు?**

అవకాశం వస్తే తెలుగులో చేయటానికి నేను ఎపుడూ రెడీ. ఇపుడు తెలుగు, తమిళం అని డిఫరెన్స్‌లు లేవు.. మన దగ్గర కొరియన్ టివి సీరియల్స్ కూడ చాలా మంది పిల్లలు చూస్తున్నారు. అందువల్ల మంచి సినిమా తీస్తే అందరూ చూస్తారు

**ప్రస్తుతం చేస్తున్న సినిమాలు, ఇతర ప్రాజెక్టులు?**

సిద్ధార్థ్ 'గృహం' తీసిన మిళింద్ రావు దర్శకత్వంలో అమెజాన్ కోసం 'విలేజ్' వెబ్‌సిరీస్ చేశా..షూటింగ్ పూర్తయింది.. నెక్ట్స్ ఇయర్ రిలీజ్ కావచ్చు.. కార్తీ హీరోగా విరుమాన్ తీసిన ముత్తయ్య దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. కథలు వింటున్నాను. ఓకే అయ్యాక చెబతా..

**మీకు డ్రీమ్ రోల్స్ ఏమైనా ఉన్నాయా?**

డ్రీమ్ రోల్ ఏదీ లేదు.. నా దగ్గరకు వచ్చిన క్యారెక్టర్‌ను పర్ఫెక్ట్‌గా చేయాలని అనుకుంటున్నాను.. ఒకవేళ ఆ క్యారెక్టర్‌కు మరొకరు సూట్ అవుతారని అనుకుంటే ఆ విషయం చెబుతాను.. కాగా మాళవికా అవినాష్, గోకుల్ ఆనంద్, భరత్ రాజ్ , ఆదత్యామీనన్, సురేష్ మీనన్ తదతరులు నటించిన ఈచిత్రానికి కె.మాధవన్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# రొమాంటిక్ ఎంటర్‌టైనర్...

నైట్రోస్టార్ సుధీర్‌బాబు, కృతిశెట్టి, మోహనకృష్ణ ఇంద్రగంటి, మైత్రీ మూవీ మేకర్స్, బెంచ్‌మార్క్ స్టూడియోస్ పతాకంపైరూపొందిన చిత్రం 'అ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' ఈచిత్రం ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు లాంచ్ చేశారు. కాగా ఈచిత్రం రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది.. నిర్మాతలు బి.మహేంద్రబాబు, కిరణ్ బళ్లపల్లి బెంచ్‌మార్క్ స్టూడియోస్‌పై మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. గాజులపల్లి సుధీర్‌బాబు సమర్పిస్తున్నారు.. ఈచిత్రంలో



డార్లింగ్ బ్యూటీ కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు సినిమాపై మంచి అంచనాలు పెంచాయి. మంగళవారం సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేసి యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ట్రైలర్‌ను గమినిస్తే, వృత్తిరీత్యా డాక్టర్ అయిన కృతిశెట్టి సినిమాలో నటించటానికి అంగీకరించటం, సక్సెస్‌ఫుల్ ఫిల్మ్‌మేకర్ సుధీర్‌బాబు ఆమె నిర్ణయంతో సంబరంలో ఉన్నట్టుగా ట్రైలర్ ప్రారంభమైంది. సుధీర్‌బాబు యంగ్ ఫిల్మ్ మేకర్‌గా చార్మింగ్‌గా కన్పించారు. భావోద్వేగాలను కూడ అద్భుతంగా చూపించారు. నటిని కావాలని తపన పడే అమ్మాయిగా కృతిశెట్టి అందంగా ఉంది.. ఆమెపాత్ర కథపై ఆసక్తి పెంచుతోంది.. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరింది.. అవసరాల శ్రీనవాస్, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, కళ్యాణి నటరాజన్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. సెప్టెంబర్ 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# అలరించనున్న 'శాకిని డాకిని'

సురేష్ ప్రొడక్షన్స్, గురు ఫిలిమ్స్, క్రాస్ పిక్చర్స్ బ్యానర్లపై సౌత్ కొరియా యాక్షన్ కామెడీ చిత్రం మిడ్‌నైట్ రన్నర్స్‌కు అధికారిక రీమేక్‌గా నిర్మాతలు డి.సురేష్‌బాబు, సునీత తాటి, హ్యున్వూ థామస్ కిమ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం శాకిని డాకిని.. విడుదలకు సిద్ధమవుతోంది.. రెజీనా కసాండ్రా, నివేదా థామస్ ప్రధాన పాత్రలు పోషిఉ్తన్న ఈ చిత్రాన్ని టాలెంటెడ్ డైరెక్టర్ సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.శాకిని డాకిని సెప్టెంబర్16న థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ మీడియాతో మాట్లాడింది.. రెజీనా మాట్లాడుతూ, ఈచిత్రం కొరియన్



చిత్రానికి రీమేక్ అన్నారు. తెలుగు నేటివిటీకి తగ్గట్టు అద్భుతంగా మలిచామన్నారు.. ఈసినిమా తన కెరీర్‌లోనే ఒకమైలు రాయిగా ఉంటుందన్నారు. యాక్షన్ కామెడీ తపాటు సమాజానికి మంచి సందేశం ఉంటుందన్నారు. ఇద్దరు హీరయిన్లు ఉండటం కచ్చితంగా కొత్తగా ఉందన్నారు. నివేదా థామస్ మాట్లాడుతూ, ఈ కథ చర్చల్లో పాల్గొన్నపుడే మంచి విజయం సాధిస్తుందని నమ్మకం కలిగిందన్నారు.. టీజర్‌కు అద్భుమతైన స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. సునీతతాటి మాట్లాడుతూ, ఈచిత్రంలో ఇద్దరు మహిళా ట్రైనీ పోలీసులు ఒక క్రైమ్‌ని డీల్‌చేస్తారనేది కథ అన్నారు.ఈ కథ మొదటి నుంచి చాలా బాగా నచ్చిందన్నారు. సెప్టెంబర్ 16న సినిమాను విడుదల చేస్తున్నామన్నారు. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు.

# 'కృష్ణ వ్రింద విహారి' సాంగ్

యంగ్ హీరో నాగశౌర్య తాజా చిత్రం కృష్ణ వ్రింద విహారి... ఈచిత్రానికి అనీష్ ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు.. ఐరా క్రియేషన్స్ నిర్మిస్తోంది.. నాగశౌర్యకు జోడీగా షిర్లీ సెటియా నటిస్తోంది.. ప్రస్తుతం సినిమాప్రమోషన్స్ జోరుగా సాగు తున్నాయి.. సోమవారం ఈచిత్రం నుంచి ' తారా నా తార..' అనే ఫన్ నంబర్ విడుదలైంది.. మహతి స్వరసాగర్ సంగీతం అందించారు.. హైదరాబాద్ నైట్‌విజువల్స్, లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీ చాలా బాగా కుదిరింది..



# రామ్‌కు తండ్రి పాత్రలో బాలీవుడ్ హీరో!



ప్రముఖ యాక్షన్ డైరెక్టర్ బోయపాటి శ్రీను, హీరో రామ్ కాంబినేషన్‌లోఓ పాన్ ఇండియా మూవీ గురించి ఓ సమాచారం బయటకు వచ్చింది. ఈ సినిమాను హిందీలో కూడ డైరెక్టు రిలీజ్ చేయనున్నారని తెలిసింది. ఈ క్రమంలో ఇపుడు ఈచిత్రంలో ఓ కీలక పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ నటుడు అనిల్‌కపూర్‌ను సంప్రదించారట, అనిల్ కపూర్ రామ్‌కు తండ్రి పాత్ర గురించి తెలిసింది.. తండ్రి,కొడుకు మధ్య సాగే ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా ఈచిత్రం ఉండబోతోందని తెలిసింది.. ఈచిత్రంలో తండ్రి పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. అందుకనే అనిల్ కపూర్ కూడ ఈపాత్ర చేయటానికి ఆసక్తిగా ఉన్నారని తెలిసింది.. కాగా ఈచిత్రంలో రామ్ డబుల్‌రోల్‌లో కన్పిస్తారని సమాచారం.. ఆయనకు సరిపడా కొత్త స్టోరీతో బోయపాటి ఈచిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారని తెలిసింది.

# తోటపల్లి కాలువ పరిశీలన : కలెక్టర్



గరివిడి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

రైతులకు ప్రత్యామ్నాయ పంటలను సూచించాలని, వ్యవసాయాధికారులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. సాగునీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. సాగునీటి కాలువలను, చెరువులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వరి పంటలకు బదులు అపరాలను సాగు చేయాలని సూచించారు. మండలంలోని శేరిపేట గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. ముందుగా గ్రామం వద్ద తోటపల్లి కాలువపై నిర్మించిన సైఫూన్‌ను పరిశీలించారు. అనంతరం పంటపొలాలను వీక్షించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. తోటపల్లి కాలువ మంచి నీరు రాకపోవడంతో గ్రామంలో ఉబాలు జరగలేదని, నారు ఎండిపోతుందని రైతులు చెప్పారు. కాలువలను బాగు చేయించి వచ్చే ఏడాదికైనా కాలువల ద్వారా సాగునీరు వచ్చేలా చూడాలని రైతులు కోరారు. తమకు సబ్సిడీపై పెసలు, మినప విత్తనాలను సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు. తోటపల్లి ప్రాజెక్టుపైన తగినంత వర్షపాతం లేదని, అందువలన సాగునీటికి ఇబ్బంది ఏర్పడిందని చెప్పారు. ఈ సమస్యను ప్రభుత్వానికి నివేదించడంతో పాటు, ఉపాధిహామీ పథకం ద్వారా కాలువల నిర్వహణకు ప్రయత్నం చేస్తామని వచ్చే ఏడాది నాటికి ఈ సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. వర్షాల కోసం ఎదురు చూడకుండా, వరికి బదులు అపరాలు లాంటి తక్కువ నీటి అవసరం గల ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని సూచించారు. రైతుల విజ్ఞప్తి మేరకు మినప, నల్లపెసర విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేయాలని, జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావును, ఏఒ సంగీతను ఆదేశించారు. నీటి ఎద్దడి నెలకొన్న ప్రాంతాలను తక్షణమే సర్వే చేసి, అవసరమైన విత్తనాలను రైతులకు అందించాలని కలెక్టర్ సూచించారు.

# తోటపల్లి డిస్ట్రిబ్యూషన్ కెనాల్ పరిశీలన



గుర్ల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని గూడెం వద్దనున్న తోటపల్లి తోటపల్లి డిస్ట్రిబ్యూషన్ కెనాల్‌ను కలెక్టర్ ముందుగా పరిశీలించారు. ఈ కెనాల్ ద్వారా సుమారు ఆరు వేల ఎకరాలకు నీరందుతుందని కెనాల్ పూడికలు, పచ్చిమొక్కలు, గడ్డి పెరిగిపోయిన కారణంగా నీరు వెళ్ళే పరిస్థితి లేదని, తోటపల్లి ఇఇ రామచంద్రరావు వివరించారు. అనంతరం పెనుబర్తి వద్ద తోటపల్లి ప్రదాన కుడి కాలువను కలెక్టర్ సందర్శించారు. ఈ కాలువలో 96.5 కిలోమీటర్లు వరకు మాత్రమే నీరు వచ్చిందని, పూడికలు, పిచ్చిమొక్కల కారణంగా దిగువకు నీరు రావడం లేదని ఇఇ తెలిపారు. కాలవల నిర్వహణకు దాదాపు ఎనిమిదేళ్ళగా నిధులు రావడం లేదని, లస్కర్లు కూడా మంజూరు కాలేదని, తెలిపారు. ఫలితంగా సాగునీటి కొరత ఏర్పడిందని ఇఇ వివరించారు. అనంతరం కెల్ల రైతుభరోసా కేంద్రాన్ని, గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ సూర్యకుమారి ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి, గ్రామంలో పంటల పరిస్థితి తెలుసుకున్నారు. ఎరువుల సరఫరా, లభ్యతపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బంది కలగకుండా సరిపడిన ఎరువులను సిద్దంగా ఉంచాలని ఆదేశించారు. నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించి, దాని వాడకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో అమలు చేస్తున్న మద్యాహ్న భోజన పథకాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆహార పదార్థాలను స్వయంగా ఆమె రుచి చూశారు. మెనూ, పిల్లల సంఖ్యపై ప్రశ్నించారు. కిచెన్‌షెడ్ నిర్మాణాన్ని త్వరగా పూర్తిగా చేయాలని సూచించారు. అనంతరం పదోతరగతి వెళ్ళి, విద్యార్థులతో మాట్లాడారు. వారిచేత పాఠాలను చదివించి, పరీక్షించారు. బాలికలందరినీ సఖి గ్రూపుల్లో చేర్చాలని సూచించారు. ఈ పర్యటనలో గుర్ల తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ బి.కల్యాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలు పట్టించుకోని పోలీసులు



శృంగవరపుకోట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఎస్.కోట పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోతున్నాయి. స్థానిక దేవి బొమ్మ జంక్షన్ నుంచి వన్‌వే జంక్షన్ వరకు నిత్యం ట్రాఫిక్ సమస్యలతో వాహనాలు రాక పోకలు స్తంభించుకుపోతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులు వద్ద మోటారు సైకిళ్ళు, ఆటోలు ఇంకా పలు వాహనాలు నిలిపి వేయడంతో వచ్చిపోయే వాహనాలు రాకపోకలకు తీవ్రస్థాయిలో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. అంతేకాకుండా రోడ్డుకు ఆనుకుని కూరగాయల దుకాణాలను పలువురు వ్యాపారులు ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత పెరిగింది. ముఖ్యంగా దేవిబొమ్మ జంక్షన్ నుంచి వన్‌వే జంక్షన్ వరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. గతంలో ఈ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలను అరికట్టేందుకు రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు. అయినప్పటికీ మళ్ళీ షాపులు యదావిధిగా ముందుకు వచ్చేశాయి. దీంతో ట్రాఫిక సమస్య మళ్ళీ మొదటికి చేరుకుంది. రోజు ట్రాఫిక్ సమస్యలతో నానా హైరానా ఎదుర్కొంటున్నామని సంబందిత పోలీస్‌శాఖ స్పందించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# ఆశవర్కర్ల సమస్యలు తీర్చండి

పార్వతీపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



ఆశ వర్కర్లు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు సమస్యలపై ఆ యూనియన్ నాయకులు సిఐటియు నాయకులు మాట్లాడుతూ మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశ వర్కర్ల గాను కమ్యూనిటీ హెల్పర్స్ గానూ కనీస వేతనం 28వేల రూపాయల వరకు చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని రాజకీయ వేదింపులు ఆపాలని బాగా పనిచేసిన ఫోన్లు ఇవ్వాలని, కరోనా వైరస్ వ్యాప్తి చెంది కోవిడ్ కాలంలో మరణించిన వారికి పది లక్షల రూపాయలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని తదితర డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ సమస్యలపై సెప్టెంబర్ 20న పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే దర్నాను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసిన ఆశావర్కర్లు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

# పక్కా సమాచారంతో హాజరు కావాలి!

పార్వతీపురం రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

అధికారులంతా కూడా పూర్తిస్థాయి పక్కా సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ ఇకపై జరిగే సమావేశాల్లో పూర్తి సమాచారంతో తప్పకుండా రావాలని సూచించారు. అలానే ప్రజాప్రతినిధులు అంతా సభకు విచ్చేసి ముందుగానే తమ గ్రామ స్థాయి సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించుకుని ఈ సమావేశంలో వాటిని సభ దృష్టికి తీసుకొచ్చినట్లయితే వాటికి తప్పక పరిష్కారం చేసి చూపాల్సిన బాద్యత అదికారులపై ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన ప్రతీ సమస్యకు పరిష్కాపరం చూపడం సభ ఉద్దేశ్యం కాబట్టి ప్రజాప్రతినిధులు అంతా కూడా ఈ క్రాప్ చేయించాలని అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు బాద్యత తీసుకుని చేయించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిపి సభ్యులు మజ్జి శోభారాణి, జడ్పీటీసీ సభ్యులు బలగ రేవతమ్మ, ఎఎంసి చైర్‌పర్సన్ ఎం.బాగ్యశ్రీ, వైస్ ఎంపిపి ఎస్.జగన్నాథరావు, పి.శంకరరావు, ఆయా గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర ్పంచ్‌లు, ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డి తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న దీపారాధన కార్యక్రమం

గజపతినగరం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



స్థానిక దిగువవీధిలో ఏర్పాటు చేసిన దీపారాధన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంటుంది. శ్రీ రామదూత యువజన సంఘం సభ్యులు గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాల నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం రాత్రి శివలింగాకారంలో దీపాలతో అలంకరించిన కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

# అందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం!

బొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ప్రజలందరి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నాయకత్వం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మండలంలోని కొండకిండాం గ్రామంలో సర్పంచ్ పి.ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అప్పలనర్సయ య్య, ఎమ్మెల్సీ పి.సురేష్‌బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ మేరకు గడపగడపకు వెళ్ళి ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావదిగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చల్లచలంనాయుడు, జడ్పీటీసీ సభ్యులు రాపాక సూర్యప్రకాశరావు, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైస్ ఎంపిపి గొండేల ఈశ్వరరావు, తహశీల్దార్ శ్రీనివాసమిశ్రా, ఎంపిడిఒ వేదవతి, తదితరులు పాల్గొన్నారు.

# 90శాతం రాయితీపై అపరాలు సరఫరా



పాచిపెంట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఖరీఫ్ సీజన్ చివరదశ రావడంతో రబీ సీజన పంటకు అవసరమైన అపరాలు విత్తనాలు గిరిజన రైతులకు 90 శాతం రాయితీతో అందించనున్నట్లు మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. మండలంలో మంగళవారం పద్మాపురం రైతు భరోసా కేంద్రం పరిధిలో గిరిజన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మంగళవారం పద్మాపురం రైతుభరోసా కేంద్రం పరిధిలో గిరిజన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటల మరి కొద్ది రోజుల్లో పూర్తవుతుందని వాటి స్థానంలో గిరిజన రైతులు అపరాలు సాగు చేసుకుంటే ఆదాయంతో పాటు భూమి కూడా సారవంతం అవుతుందని దీనికి కావాల్సిన విత్తనాలను ప్రభుత్వం 90 శాతం రాయితీపై అపరాలు అందిస్తుందన్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేల సారవంతం అవ్వాలంటే పంట మార్పిడి విదానాలను తప్పనిసరి పాటించి ఏకపంట విదానంతో ఒకే రకమైన పోషకాలు భూమి నుంచి గ్రహింపబడ్డాయన్నారు. సరైన భూసార పరిరక్షణ చర్యలు తీసుకోకపోయినట్లయితే ఆయా పోషక లోపాలు కనిపించి రాబోయే రోజులలో దిగుబడులు ఘనంగా తగ్గిపోతాయని రైతులకు తెలిపారు. కాబట్టి రైతులు పంట మార్పిడి విదానాన్ని పాటించి ప్రతి పంటను మార్చి పప్పు దినసుల పంటలతో మార్చి చేసినట్లయితే వేరు వ్యవస్థపై ఉన్న బుడిపెలులో ఉన్న రైజోబియం బ్యాక్టీరియా ద్వారా గాలిలో ఉన్న నత్రజని భూమిలోకిని నిక్షేపించబడి భూమి సారవంతం అవుతుందని తద్వారా రసాయన ఎరువలపై తగ్గుతుందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహయకులు పవిత్ర పాల్గొన్నారు.

# మన మండల ప్రగతే మన లక్ష్యం : ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మన మండల ప్రగతే మన లక్ష్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్యసమావేశం నిర్వహించారు. ఈసమావేశం ఎంపిపి శంబంగి లక్ష్మి అద్యక్షతన నిర్వహించారు. ముందుగా ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ మాట్లాడుతూ5.13 కోట్లు కొళాయిలు ప్రక్రియ జరుగుతుందని అన్నారు. మన మండలంలో 32 జగనన్న లేఆవుట్లు కు పూర్తిస్థాయిలో కొళాయిలు వేస్తామన్నారు. టెండర్లుకు సిద్దం చేసామన్నారు.ఇంటి కొళాయిలు అలజంగి చింతాడ,ఎన్‌టిఆర్‌కాలనీకు నీరు అందలేదని అన్నారు.అలజంగి ఎస్సీ కాలనీకు నీరు అందలేదని అన్నారు.ఎఇ మాట్లాడుతూ 16 సచివాయ భవనాలు పూర్తిచేసామని అన్నారు. మండలంలో 43 నాడు నేడు పనులు 18 పాఠశాలు ఎంపికయ్యాయని ఎటువంటి రాజకీయానికి తావులేకుండా ఈపనులపూర్తి గా విద్యాకమిటీల ఆద్వర్యంలో పూర్తిపనులు చేస్తారని అన్నారు. వెంగళ రాయి పనులు 5శాతంతో చివరి ఎకరావరకు నీటిని అందించడంలో సఫలమయ్యామన్నారు. 40శాతం నిధులుతో పూర్తి పనులు చేపట్టి పూర్తిస్థాయిలో నీరు అందించే యందకు చర్యలుతీసు కొంటున్నామని అన్నారు. మండలంలో విద్యుత్ శాఖ ఏఇ మాట్లాడుతూ ఎక్కడ ఏసమస్య వచ్చిన నావంతు కృషి చేసి పరిష్కరించడానికి సిద్దంగా ఉన్నామన్నారు. అన్ని శాఖలు పూర్తి స్తాయిలో సహకరించి పని చేస్తే అభివృద్ధి చెందుతుందని మండల పార్టీ అద్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు అన్నారు. పార్టీకుల కు అతీతంగా అభివృద్ధికి మీఅందరి సహకారం అవసరమని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ అల్లు బాస్కరావు, తదితరులు పాల్గొన్నారు. పులి బాదితులకు నష్ట పరిహారం ఎమ్మెల్యే అందజేసారు. ఇటీవల పులి చేత గోవులు మృతి చెందిన విషయం తెలిసిందే దీనితో పార్వతీపురం అటివీశాఖాధికారి మాట్లాడుతూ మృతి చెందిన ఆవులకు నష్టపరిహారం 1.5లక్షల అందజేసామని అన్నారు. రిజర్వ్‌ఫారెస్టు భూములలో 2006నుంచి 36వేలహెక్టార్లుకు 26మంది అదికార్లు ఉండాలని 19మంది ఉండడంతో అభివృద్ధి చేయలేకుండా ఉన్నామని అన్నారు. జిల్లాలో గ్రీనికారిడార్‌గా 99హెక్టార్లు గ్రీన్‌కారిడార్‌గా చేయాలని ఉద్దేశంతో మొక్కలు నాటుతున్నామని అన్నారు. డి గ్రేడ్ ఫారెస్టు తయారు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో పారెస్టు అధికార్లు సిబ్బంది పాల్గొన్నారు

# ఎస్.ఐ బాద్యతలు స్వీకరణ

రామభద్రపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



రామభద్రపురం ఎస్.ఐగా బి.సురేంద్ర నాయుడు నియమిస్తూ సోమవారం పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రామభద్రపురం పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న ఎస్.ఐ కృష్ణమూర్తి భోగాపురం పోలీస్‌స్టేషన్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఆదేశాలు జారీ చేశారు.

విజయనగరం వార్త 25 Glorious years

# పోషణ్ అందించే ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలి



సాలూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

సాలూరు పట్టణ ఐసిడిఎస్ సిడిపిఒ సత్యవతి ఆదేశాల మేరకు స్థానిక రామకాలనీ, పెదకోమటిపేట అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మహా (ఇసిసిఇ) డే కార ్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం అంగన్వాడీ సూపర్‌వైజర్ భారతి, అద్యక్షురాలు బలగ రాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రీ స్కూల్స్‌లో మేదాశక్తిని పెంచుతూ బడి అంటే పిల్లలకు భయం లేకుండా ఇష్టాన్ని పెంచుతాయన్నారు. ప్రతీ తల్లి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని, సెంటర్లో ఇచ్చే ఆహారంతో పాటు ఇంటి దగ్గర కూడా పోషణ అందించే ఆహారాన్ని పిల్లలకే ఇవ్వాలని సూచనలు చేశారు. అంగన్వాడీ వర్కర్స్ వి.జ్యోతి, పద్మజ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాలు జాతీయ సమగ్రతకు తోడ్పడతాయి

## టిడిపి మండల కమిటి అధ్యక్షుడు ఆనంద్‌కుమార్



నెల్లిమర్ల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త

గణపతి ఉత్సవాలు జాతీయ సమగ్రతకు, ఐక్యతకు తోడ్పడతాయని టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అన్నారు.నగర పంచాయితీ పరిధిలోని తామస్‌పేటలో జరిగిన గణపతి ఉత్సవాల్లో ఆయన మంగళవారం పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు పోటీల విజేతలకు ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు. అలాగే అన్నసమారాధనను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర ్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ గణపతి ఉత్సవాలను నిర్వహించడం శతాబ్దాల కాలంగా ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. జాతీయ పండుగలు ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు దైవ భక్తిని అలవర్చుకోవాలని అన్నారు. ఉత్సవాల నిర్వహణ మంచి సాంప్రదాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూసపాటిరేగ మండల టిడిపి నాయకులు పసుపులేటి గోపి,15వ వార్డు కౌన్సిలర్ కళ్యాణపు సత్యనారాయణ,టిడిపి నాయకులు ముడిమంచి లక్ష్మణరావు,మజ్జి ఆదినారాయణ పప్పు రాము, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మానవ నైతిక విలువలు పెంచండి

## లయన్స్ పూర్వ గవర్నర్ డిఎస్ఎస్‌వి వర్మ



గజపతినగరం, సెప్టెంబరు 6 ప్రభాతవార్త

సమాజంలో రోజురోజుకు కనుమరుగవుతున్న మానవతా,నైతిక విలువలను పెంచాలని లయన్స్ పూర్వ గవర్నర్, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన డిఎస్ఎస్‌వి వర్మ పిలుపునిచ్చారు. చైతన్య భారతి, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి, అవార్డులను అందజేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులు, సామాజిక చైతన్యానికి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ విద్యార్థి కేంద్రంగా చదువుచెప్పాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలు, జీవన నైపుణ్యాలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర బిఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ డాక్టర్ బిఎన్ నరేంద్ర సంస్మరణార్థం నిర్వహించిన లయన్స్‌క్లబ్ 300 సభలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరంచి గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లాన లక్ష్మీనరేన్‌తో పాటు చైతన్య భారతి అధ్యక్షులు ఉప్పలపాటి రమేష్‌రాజు, డాక్టర్ వి.కృష్ణారావు,డాక్టర్ పి.విశ్వేశ్వరరావు,జి అప్పలనాయుడు, జి.లక్ష్మణరావు,డాక్టర్ బొంతల కోటి శంకరరావు,చల్లా రాము తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఎన్.శ్రీదేవి, కెవిపివి వరప్రసాద్,డి.శ్యామలత, ఎం.సాయిసురేష్, వెయిట్‌లిఫ్టింగ్ శిక్షకుడు చల్లా రాము తదితరులను ఘనంగా సత్కరించారు

# అటు ఆధ్యాత్మికం...ఇటు చారిత్రాత్మకం

## కలగలిసిన క్షేత్రం రామతీర్థం

(నెల్లిమర్ల, ప్రభాతవార్త)

జిల్లా కేంద్రం విజయనగరానికి సుమారు 15 కిలో మీటర్ల దూరంలో నెల్లిమర్ల మీదుగా శ్రీకాకుళం వెళ్లే రోడ్డులో ఉన్న రామతీర్థం రామస్వామివారి దేవస్థానం ప్రఖ్యాత ఆధ్మాత్మిక క్షేత్రంగా, చారిత్రక స్థలంగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్నది. ప్రసిద్ద పుణ్య క్షే త్రం, రామస్వామి వారి దేవస్థానం చుట్టూ పంట పొలాలు, పల్లె గ్రామాలు అందమైన , ఆకర్షణీయమైన ప్రాంతంగా ఉండడంతో ఇటు భక్తులతో పాటు, అటు పర్యాటకులు కూడా రామతీర్థం వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. రామతీర్థం ప్రధానంగా కార్తీక మాసంలో భక్తులు, పర్యాటకులతో సందడిగా ఉంటుంది. కార్తీక వన సందడి కోసం ఈ ప్రాంతానికి వస్తే స్వామి కార్యం, స్వకార్యం ఏక కాలంలో సాధించవచ్చునన్నది పర్యాటకుల భావన.ఒక పక్క సుదూరం వరకు పచ్చని పంట పొలాలు, మరో పక్క 800 అడుగుల ఎత్తులో ఉన్న ఏక శిలా కొండ (బోడికొండ), ఆ కొండపై ఎన్నెన్నో అందాలు తో కూడిన రామతీర్థం ప్రాంతం అందర్ని అలరిస్తుంది.అలాగే ఎన్నో అనుభూతులను మిగులుస్తుంది. ఇక్కడ మరో ప్రత్యేకత ఏమిటంటే భూమికి సమాంతరంగా ఉన్న తెల్లటి శేషాచలం అనే బల్లపరుపు కొండపై దేవస్థానం మొత్తం రాతి పలకల పేర్పుతో నిర్మించడాన్ని చారిత్రక కట్టడాల విశిష్టతతకు నిలువుటద్దంలా నిలుస్తున్నది.

### రెండో భద్రాచలం

రామతీర్థంలోని 16వ శతాబ్దంలో నిర్మించిన రామస్వామి వారి దేవస్థానం రెండో భద్రాద్రిగా పేరుగాంచింది. ఈ ఆలయంలో శ్రీరామనవమితో పాటు శివరాత్రి నాడు, ఏటా భీష్మ ఏకాదశి నాడు పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తారు. మిగిలిన రోజుల్లో భక్తుల సంఖ్య ఒక మాదిరిగా ఉంటుంది.ఈ దేవస్థానం క్షేత్ర పాలకుడు, శ్రీ ఉమా సదాశివ స్వామి ఆలయం ఇక్కడే ఉండడం వల్ల కార్తీక మాసంలో భక్తులు ఇక్కడకు తరలి వస్తారు. ఆలయ అర్చకుడు రేజేటి మల్లికార్జున శర్మ పలు రకాల పూజలు నిర్వహించడం తో పాటు భక్తులను ఆకట్టుకుంటారు.సహజంగా దేవుడి పెళ్లి జరిగిన తర్వాతే ఈ ప్రాంతీయులు వివాహాలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తున్నదంటే భక్తులకు రామతీర్థం రాముడిపై ఉన్న నమ్మకం ఎంతో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

ఆట



# యుఎస్ ఓపెన్‌లో రఫెల్ నాదల్ ఓటమి

**ఫ్రాన్సిస్ టియాఫో చేతిలో పరాజయం**

**సిడ్నీ:** యుఎస్ ఓపెన్2022లో సంచలనం నమోదయింది. 22 గ్రాండ్‌స్లామ్స్ విజేత స్పెయిన్ బుల్ రఫెల్ నాదల్‌కు చుక్కెదురయింది. కెరీర్‌లో 23వ గ్రాండ్‌స్లామ్‌కోసం బరిలోకి దిగిన ఈస్పానిష్‌రెండో ర్యాంకర్‌కు నాలుగోరౌండ్‌లో అనూహ్య ఓటమి ఎదురయింది. మంగళవారం జరిగిన పురుషుల ప్రీక్వార్టర్స్‌లో రఫెల్ నాదల్ 4:6, 6:4, 4:6, 3:6 తేడాతో అమెరికాకు చెందిన ఫ్రాన్సిస్ టియాఫో చేతిలో పరాజయం పాలయ్యాడు. ఈ ఏడాది వరుసగా రెండు గ్రాండ్‌స్లామ్స్ గెలిచి జోరుమీదున్న నాదల్‌కు ప్రధాన టోర్నీల్లో ఇదే తొలి ఓటమి. పేలవమైన సర్వీసులతో పాటు అనవసర తప్పిదాలతో నాదల్‌మూల్యం చెల్లించాడు. తొలిసెట్‌నే కోల్పోయిన నాదల్ రెండోసెట్‌గెలిచి సమంచేసాడు. కానీ మూడోసెట్‌లోప్రత్యర్థిజోరును కట్టడిచేయలేకపోయాడు. దాంతో ఐదోసారి నాదల్‌సర్వీస్‌బ్రేక్‌చేసిన టియాఫో తన కెరీర్‌లో అతిపెద్ద విజయం సాధించాడు. వరుసమీదకిది కెరీర్ చివరిలో ఉన్న నాదల్ తిరిగి వచ్చే ఏడాది జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్‌వరకూ ఉంటాడా అన్నది అనుమానమే. వరుసగాయాల బాధపడుతున్న నాదల్‌శరీరం కూడా అందుకు సహకరించడం లేదు.ఇక తన ఓటమిపై స్పందించిననాదల్ స్థాయిక తగ్గటదర్శన ఇవ్వలేకపోయానన్నాడు. తన ఓటమికి సాకులు వెదకాలనుకోవడం లేదన్నాడు. ప్రత్యర్థి తనకంటేమెరుగ్గా ఆడి విజయంసాధించాన్నాడు. యుఎస్ ఓపెన్‌గెలిచి కెరీర్‌లో సెరెనా విలియమ్స్ 23 గ్రాండ్‌స్లామ్‌లు సాధించిన ఆమెతో పాటూ ఉండాలని భావించిన నాదల్‌కల కలగానే మిగిలిపోయింది. నాదల్‌పై విజయం సాధించిన టియాఫో ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. ఈ విజయానికి కళ్లల్లోనీళ్లు తిరుగుతున్నాయని, నేను ఇప్పటికీ నమ్మలేకపోతున్నానని, నాదల్‌ను నేను ఓడించానన్న విషయం చూస్తే నాకెరీర్‌లోనే ఇది తనకు అద్భుతమైన మ్యాచ్ అని భావోద్వేగానికి గురయ్యాడు.

# భారత్‌పై లంక విజయం

**ఫైనల్స్ అవకాశాలు సంక్లిష్టమే**

**ఆరు వికెట్ల తేడాతో శ్రీలంక విక్టరీ**



**దుబాయి:** పాకిస్తాన్‌తో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో ఓటమితర్వాతనే మంగళవారం భారత్ శ్రీలంకల జట్లమధ్య జరిగిన మ్యాచ్ తీవ్ర ఉత్కంఠభరితంగా సాగింది. చివరి ఓవర్‌లో మూడు బంతుల్లో మూడు పరుగులు అవసరమైన శ్రీలంక జట్టుకు ఒకేసారి బౌండరీసాధించడంతో మొత్తం లక్ష్యం ఛేదించింది. 19.5 ఓవర్లలో ఒక బంతి మిగిలి ఉండగానే నాలుగు వికెట్ల నష్టానికి 174 పరుగులుచేసి భారత్‌పై ఆరు వికెట్ల తేడాతో విక్టరీ నమోదుచేసింది. ఈ ఓటమితో ఇప్పుడు భారత భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారయింది. చివరి ఓవర్‌లో దసున్ షనక, భానుక రాజపక్సలు జట్టును విజయతీరాలకు చేర్చారు. 18 బంతుల్లో 33 పరుగులుచేసిన దసున్‌శనక నాలుగు బౌండరీలు, ఒక సిక్స్‌కూడా సాధించాడు. అదేక్రమంలో భానుక రాజపక్స 17 బంతుల్లో 25 పరుగులుచేసాడు. రెండు సిక్స్‌లు కూడా ఆయన ఖాతాలో వేసుకున్నాడు. ముందు బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 8 వికెట్లనష్టానికి 173 పరుగులుచేసి శ్రీలంకకు 174 పరుగుల లక్ష్యం విధించింది. ఈ మ్యాచ్‌లోకూడా బౌలింగ్ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. భారత్ బౌలర్ల ధాటికి శ్రీలంక బ్యాటర్లు చెదిరిపోతారనుకున్న ఫ్యాన్స్‌కు భారత జట్టు నిరాశే మిగిల్చింది. బౌలర్లు అర్షదీప్‌సింగ్, భువనేశ్వర్‌కుమార్‌లు తమ ప్రతిభకు పదునుపెట్టలేదన్న టాక్ వినిపించింది. శ్రీలంక ఓపెనర్లు నిశాంక 52 పరుగులు, కుశాల్ మెండిస్ 57 పరుగులుచేసి జట్టుస్కోరును ఓపెనర్లే సెంచరీ దాటించేసారు. కానీ ఒకే ఓవర్‌లో నిశాంకతోపాటు అసలంకను కూడా చాహల్ ఔట్‌చేసాడు. 110 సోకరువద్ద కుశాల్‌మెండిస్‌ను బోల్తాకొట్టించాడు. చివరిలో భానుక రాజపక్సె 25 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. దసున్‌షనక 33 పరుగులుచేసాడు. ఒక్క బంతి మిగిలి ఉండగానే నాలుగు వికెట్లనష్టానికి 174 పరుగులుచేసి జట్టును గెలిపించారు. కాగా ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో శ్రీలంక విజయానికి ఏడు పరుగులు అవసరం అయితే అర్షదీప్‌సింగ్ వరుస యార్కర్లతో ఐదో బంతివరకూ మ్యాచ్‌ను తీసుకెళ్లాడు. డూ ఆర్ డై అన్నట్లు సాగిన ఈమ్యాచ్‌లో ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కుదిగిన భారతజట్టులోకేవలం కెప్టెన్ రోహిత్‌శర్మ ఒక్కడే రాణించాడు. 41 బంతిల్లోకలుపు 72 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, నాలుగు సిక్స్‌లు సైతం తన ఖాతాలో వేసుకున్నాడు. రోహిత్‌తోడుగా సూర్యకుమార్ యాదవ్ 29 బంతుల్లో 34 పరుగులుచేసాడు. చివరలో రవిచంద్రన్ అశ్విన్ ఏడు బంతుల్లో 15పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కొంతవరకూ భారత్‌మెరుగైన స్కోరును రాబట్టింది. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్‌లు వచ్చినా ఆరుపరుగులకే రాహుల్ ఔట్ అయ్యాడు. ఎల్బీగా వెనుదిరిగాడు. విరాట్‌కోహ్లీని మధుశంక ఒక్కపరుగు చేయనీయకుండానే క్లీన్‌బౌల్డ్‌చేసాడు. దీనితో 13 పరుగులకే భారత్‌రెండు వికెట్లునష్టపోయింది. రోహిత్, సూర్యకుమార్‌లు ఇద్దరూ కలిసి జట్టుకు 97 పరుగులు భాగస్వామ్యం ఇచ్చారు. అక్కడినుంచే భారత్ పతనం ప్రారంభమైంది. శ్రీలంక కెప్టెన్ దసున్ షనక సూర్యకుమార్‌యాదవ్‌ను పెవిలియన్‌కు చేర్చాడు. ఒకదశలో భారత్ 200 పరుగుల మార్కు అందుకోగలదని భావించారు. ఇద్దరూ ఔట్ అయిన తర్వాత భారత్ ఇన్నింగ్స్ మొత్తం కుప్పకూలింది. పాండ్యా 17, రిషబ్‌పంత్ 17,. దీపక్ హుడా మూడు పరుగులతో ఘోరంగా విఫలం అయ్యారు. పంత్ ఆరంభంలో మూడుఫోర్లుకొట్టి టచ్‌లోకి వచ్చినా భారీ షాట్‌యత్నించి పెవిలియన్‌కు చేరాడు. ఇక చివరలో రవిచంద్రన్ అశ్విన్ కొన్ని షాట్లు ఆడటంతో భారత్ 173 పరుగులుచేసింది. ఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ ఓటమి పాలయింది. శ్రీలంక బౌలర్లలో దిల్షాన్ మధుశంక మూడు వికెట్లు తీయగా దసున్‌షనక చమిక కరుణరత్నెలు చెరో రెండు, మహీష్ థీక్షణ ఒక వికెట్ తీసారు. ఇక ఆసియాకప్ ఫైనల్‌రేసునుంచి భారత్ జట్టు దాదాపుగా నిష్క్రమించినట్లేనని చెప్పాలి. సూపర్‌ఫోర్‌లో వరుసగా పాకిస్తాన్, శ్రీలంకలతో ఓడిన టీమిండియా ఇక ఆఫ్ఘనిస్తాన్‌తోమాత్రమే మ్యాచ్ ఆడాల్సి ఉంది.

# లంకమ్యాచ్‌కు ముందు కోహ్లీ తికమకపోస్ట్!

**దుబాయి:** ఆసియాకప్‌కు ముందు ఫామ్‌లో లేని కోహ్లీటోర్నీలో మాత్రం దుమ్మురేపుతున్నాడు. వరుసగా రెండు అర్ధశతకాలతో కమ్‌బ్యాక్ ఇచ్చినట్లే కనిపిస్తున్న కోహ్లీప్రస్తుతం టీమిండియా తరపునలీడింగ్‌రన్ స్కోరర్‌గా ఉన్నాడు. అయితే పాక్‌తో మ్యాచ్ ఓటమి అనంతరం మీడియాతోమాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. తాను కెప్టెన్సీ నుంచి పక్కకు తప్పుకున్నపుడు ధోనీ మినహా ఇతరులెవ్వరూ మెసేజ్‌చేయలేదని, ధోనితో తనకున్న ప్రత్యేక అనుబంధం వల్లనే ఇదిజరిగిందని అన్నాడు. కోహ్లీ వ్యాఖ్యలు దుమారంరేపాయి. బిసిసిఐని టార్గెట్‌చేస్తూ కోహ్లీ ఈవ్యాఖ్యలుచేశాడని కొందరు వెల్లడించారు. అయితే ఆతని వ్యాఖ్యలను కొందరు సమర్థిస్తే మరికొందరు విమర్శించారు. ఆ విమర్శించినవారిలో మాజీ క్రికెట్లు కూడా ఉన్నారు. ఇంకా ఏంమెసేజ్‌కావాలి అంటూ గవాస్కర్ కోహ్లీపై ధ్వజమెత్తాడు. అయితే ఈసమస్య ముగిసిపోకముందే కోహ్లీ మంగళవారం లంకతో మ్యాచ్‌కు ముందు తన ఇన్‌స్టావేదికగా మరో పోస్టుచేసాడు. నువ్వు సంతోషంగా ఉన్నపుడు నీపక్కనున్నవాళ్లలో ఎవరు సంతోషించారో, నువు బాధలో ఉన్నసమయంలో నీబాధను ఎవరైతే పంచుకున్నారో వాల్లకుమాత్రమే నీ గుండెల్లో పదిలమైన స్థానం ఉంటుందంటూ పేర్కొన్నాడు. కోహ్లీ ఎవరిని ఉద్దేశించి ఈపోస్టుచేసాడో అర్థం కాలేదంటూ ఫాన్స్ తెగ తికమకపడ్డారు. భిన్నరీతుల్లో స్పందిస్తూ పోస్టులు వెల్లువెత్తించారు.





# పెళ్లితో ఒక్కటి కానున్న ప్రేమికులు

**రాహుల్ అతియాల వివాహానికి ఓకే**

**ముంబయి:** టీమిండియా క్రికెటర్‌కెఎల్‌రాహుల్ త్వరలోనేతన ప్రియురాలు అతియా శెట్టి ని పెళ్లాడుతున్నాడు. రాహుల్ అతియాలు ఎక్కడ పెళ్లాడాలన్న అంశంపై ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఖండాలాలో సునీల్‌శెట్టికి చెందిన బంగ్లా జహాన్‌లో వీరిద్దరూ పెళ్లిబంధంతో ఒక్కటి కానున్నారని తెలుస్తోంది. స్టార్‌హోటల్‌లో వీలున్నప్పటికీ వీరిద్దరూ సొంత బంగ్లాలోనే వివాహంచేసుకోవాలనినిర్ణయించుకున్నట్లున్నారు. బాలివుడ్ నటుడు సునీల్‌శెట్టి కుమార్తె అయిన అతియాశెట్టి 2015లో హీరోసినిమాద్వారా బాలివుడ్‌లోకి వచ్చింది. మూడేళ్లకుపైగా రాహుల్‌తో ఆమె డేటింగ్‌చేస్తున్నారు. అతియాపుట్టినరోజు సందర్భంగా రాహుల్ తన అనుబంధాన్ని ఇన్‌స్టాద్వారా అధికారికంగా ప్రకటించాడు. రాహుల్ అతియాలుప్రస్తుతం బాంద్రా అపార్టుమెంట్‌లో కలిసి ఉంటున్నారు. రాహుల్‌వర్క్ షెడ్యూలుపరంగా స్పష్టత వచ్చాక పెళ్లి తేదీని ఫిక్స్‌చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆసియాకప్ జరుగుతుండగా తర్వాత ప్రపంచకప్ దక్షిణాఫ్రికా టూర్ ఆస్ట్రేలియా టూర్‌లున్నాయి. అయితే డిసెంబరుచివరివారంనుంచి జనవరి తొలివారం వరకూ ఎలాంటిపనులు పెట్టుకోవద్దని రాహుల్ అతియాలు తమ బంధువులు సన్నిహితులకు చెప్పారని తెలుస్తోంది.

# క్రికెట్ అన్నిఫార్మాట్లకు మిస్టర్ ఐపిఎల్ గుడ్‌బై!



**ముంబయి:** భారత క్రికెట్‌జట్టు సీనియర్‌ప్లేయర్ మిస్టర్ ఐపిఎల్‌గా గుర్తింపు పొందిన సురేష్ రైనా సంచలననిర్ణయం ప్రకటించాడు. క్రికెట్‌కు మొత్తంగా వీడ్కోలు చెప్పాడు. అన్ని ఫార్మాట్లక్రికెట్‌నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించాడు. తన అధికారిక మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌పై మంగళవారం ఈసమాచారం పోస్టుచేసాడు. ఐపిఎల్‌లోకూడా ఇకపై తాను ఆడటంలేదన్నాడు. ఐపిఎల్‌లో తనకు అవకాశం ఇచ్చిన సిఎస్కేకు కృతజ్ఞతలు చెప్పాడు. సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీ, గౌతమ్ గంభీర్‌వంటి మాజీ క్రికెటర్లు ఆడుతున్న రోడ్‌సేఫ్టీ వరల్డ్‌సిరీస్‌కు తాను అందుబాటులో ఉంటానని సురేష్‌రైనా తేల్చిచెప్పాడు. ఈనెల 10వ తేదీ రోడ్‌సేఫ్టీ వరల్డ్‌సిరీస్ ఆరంభం అవుతుంది. దక్షిణాఫ్రికాలోజరిగే టి20 సిరీస్, శ్రీలంక యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ టోర్నమెంట్స్‌ఫ్రాంచైజీలు తనను సంప్రదిస్తున్నాయని, వాటిలో ఆడాలా వద్దా అనేది ఇంకా నిర్ణయించుకోలేదని తెలిపాడు. ఐపిఎల్‌లో సురేష్‌రైనాకు మంచి రికార్డు ఉంది. సిఎస్కెకకు ఆతడుప్రాతినిధ్యం వహించాడు.2008లో తొలిసీజన్‌నుంచి ఆడాడు. 2020లో తప్పఅన్ని సీజన్లలో ఆతడు భాగస్వామి అయ్యాడు. వివాదాస్పద కారణాలతో యుఎఇనుంచి 2020లో స్వదేశానికి తిరిగి వచ్చేసాడు. ఐపిఎల్‌కెరీర్‌లో 205 మ్యాచ్‌లు 5528 పరుగులుచేసాడు. ఒక సెంచరీ, 39 అర్ధశతకాలున్నాయి. 2013 ఐపిఎల్‌సీజన్‌లో అత్యధికంగా 548 పరుగులుచేసాడు. 13 ఏళ్లకెరీర్‌లో 18 టెస్ట్, 226 వన్డే ఇంటర్నేషనల్స్, 78 టి20 ఇంటర్నేషనల్స్ ఆడాడు. వన్డేల్లో 5615, టి20 ఇంటర్నేషనల్‌లో 1605 పరుగులుచేసాడు. కొంతకాలంగా క్రికెట్‌కు దూరంగా ఉంటూ వస్తున్నాడు. ఆతడు త్వరలోనే అన్ని ఫార్మాట్లక్రికెట్‌కు గుడ్‌బై చెప్పవచ్చుంటూ వార్తలు వచ్చాయి. అందుకు అనుగుణంగానేతన నిర్ణయం ప్రకటించాడు.



# టి20 ప్రపంచకప్‌కు శక్తివంతమైన దక్షిణాఫ్రికా టీమ్

**15 మంది సభ్యులను ప్రకటించిన క్రికెట్ సౌతాఫ్రికా బోర్డు**

**జోహాన్స్‌బర్గ్:** టి20 ప్రపంచకప్ టోర్నీకి దక్షిణాఫ్రికా 15 మందితోకూడిన బలమైన జట్టునుప్రకటించింది. ఈఏడాది అక్టోబరు నవంబరునెలల్లో ఆస్ట్రేలియాలో టి20 ప్రపంచకప్ జరగనున్నది. అన్రిచ్‌నోర్జే, కగిసోరబాడ, లుంగి ఎన్‌గిడి లాంటి భయంకరమైన పేసర్లను భాగంచేసింది. స్పిన్ విభాగంలో కేశవ్‌మహరాజ్, తబ్రైజ్ షమ్సీలతో ప్రత్యర్థిజట్లను బురిడీ కొట్టించాలనిచూస్తోంది. కెప్టెన్ టెంబా బవుమా ఎడమమోచేయి గాయం కారణంగా కొన్నాళ్లపాటు జట్టుకు దూరం అయిన సంగతి తెలిసిందే. గాయం నుంచి కోలుకున్న బవుమా తిరిగి జట్టులోకి వచ్చాడు. హిట్టింగ్ కుర్రాడు త్రిస్టన్ స్టబ్స్ టి20 వరల్డ్‌కప్‌లో చోటు దక్కించుకున్నాడు. మిడిల్ ఆర్డర్ మాస్ట్రో రాస్స వాన్‌డర్‌డుస్సేన్ ఈ జట్టుకు దూరం అయ్యాడు. ఇంగ్లండ్‌తోజరిగిన వన్డే సిరీస్‌లో గాయపడ్డ డుస్సేన్‌కు ఆరువారాల విశ్రాంతి అవసరం కావడంతో ఆతడు జట్టులోకి రాలేదు. లెఫ్టార్మ్ పేసర్ వేన్ పార్నెల్‌ను ఎంపికచేసారు. టి20 ప్రపంచకప్‌కు ముందు భారత్‌తో టి20 సిరీస్‌ను దక్షిణాఫ్రికా ఆడుతుంది. ఇండియాలోజరిగే ఈసిరీస్‌జట్టుకు మంచి సన్నాహకం అవుతుంది. టెంబా బవుమా, క్వింటన్ డీకాక్, రీజా హెండ్రిక్స్, హెన్రిచ్ క్లాసెన్, ఐడెన్ మార్క్‌రమ్, డేవిడ్‌మిల్లర్, కేశవ్‌మహరాజ్, డ్వైన్ ప్రియోటరియస్, త్రిస్టన్ స్టబ్స్, లుంగీ ఎన్కిగడి, అన్రిచ్‌నోర్జే, వేన్ పార్నెల్, కగిసో రబాడా, రిలీ రొసొబ్సి, తబ్రైజ్ షమ్సీ, జోర్న్ ఫోర్టుయిన్, మార్కో జాన్సెన్, ఆండిలే ఫెహ్లుక్వాయోలు జట్టులో ఉన్నారు.

# సెన్స్‌హాక్‌లో రిలయన్స్ పెట్టుబడి

**ముంబై, సెప్టెంబరు 6:** వ్యాపార దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో విదేశీ సంస్థతో భారీ డీల్ కుదుర్చుకుంది. అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన సెన్స్ హాక్‌లో 79.4శాతం మెజారిటీ వాటాను కొనుగోలు చేసింది. దీని విలువ 32 మిలియన్ డాలర్లు. సెన్స్ హాక్ ఇంక్ కంపెనీతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఆర్ఐఎల్ మంగళవారం ప్రకటించింది. కాలిఫోర్నియాకు చెందిన సెన్స్ హాక్, 2018లో స్థాపించబడింది. ఇది సౌరశక్తి ఉత్పత్తి పరిశ్రమకు సాఫ్ట్‌వేర్ బేస్డ్ మేనేజ్‌మెంట్ టూల్స్‌ను అందించే సంస్థ. ఆటోమేషన్‌ను ఉపయోగించడం ద్వారా సౌర ప్రాజెక్టు ఉత్పత్తిని వేగవంతం చేయడంలో సహాయపడుతుందని, ఎండ్-టు-ఎండ్ సోలార్ అసెట్ లైఫ్ సైకిల్‌ను నిర్వహించేలా నిరంతరమైన సేవలందించే సోలార్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తుందని స్టాక్ ఎక్చేంజీలకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో రిలయన్స్ తెలిపింది. గ్రీన్ ఎనర్జీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు కట్టుబడి ఉన్నాయని రిలయన్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ముఖేష్ అంబానీ తెలిపారు. 2023 నాటికి 100 జిడబ్ల్యూ సౌరశక్తిని ప్రారంభించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. సెన్స్ హాక్ సహకారంతో ఖర్చులను తగ్గించుకుని ఉత్పాదకతను పెంచుతామన్నారు. అలాగే రిలయన్స్ మద్దతుతో సెన్స్ హాక్ అనేక రెట్లు వృద్ధి చెందుతుందని విశ్వసిస్తున్నామని అంబానీ పేర్కొన్నారు. మరోవైపు ఈ వార్తలతో మంగళవారం రిలయన్స్ షేర్లు పుంజుకున్నాయి.




# ఇన్‌స్టాగ్రామ్‌కు 32 బిలియన్ డాలర్ల ఫైన్




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** పిల్లల గోప్యత కోసం ఐర్లాండ్ రెగ్యులేటర్లు ఇన్‌స్టాగ్రామ్‌పై భారీ జరిమానా విధించారు. పిల్లల గోప్యత నిబంధనలను ఉల్లంఘించినందుకు ఇన్‌స్టాగ్రామ్‌కు 32 బిలియన్ డాలర్ల జరిమానా విధించింది. ఇన్‌స్టాగ్రామ్ పిల్లల ఫోన్ నంబర్లు, ఇ-మెయిల్ చిరునామాలకు సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించారు. ఇది చాలా కాలంగా నడుస్తుండగా, దీనిపై ఇన్‌స్టాగ్రామ్‌కు భారీ షాక్ తగిలింది. నివేదికల ప్రకారం, కొంత మంది వ్యక్తులు ప్రొఫైల్ సందర్శనల వంటి విశ్లేషణాత్మక సాధనాలను యాక్సెస్ చేయడానికి వ్యాపార ఖాతాలను అప్‌గ్రేడ్ చేశారని ఆరోపించారు. ఇది వారి వ్యక్తిగత డేటాలో ఎక్కువభాగాన్ని పబ్లిక్‌గా చేసింది. ఇందులో ఫోన్ నంబర్లు, ఇ-మెయిల్ చిరునామాలు కూడా ఉంటాయి. ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా ఈ జరిమానాపై అప్పీల్ చేసేందుకు సిద్ధమైంది. అయితే రెగ్యులేటర్ల జరిమానాలను కంపెనీ ఎదుర్కోవడం ఇది మూడో సారి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 106 |
| డ్రెస్డ్ | (Dressed) | 128 |
| విత్ స్కిన్ | (with skin) | 186 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 211 |

# నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, సెప్టెంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకొని ఇంట్రాడే కనిష్టాలను నమోదు చేశాయి. అక్కడ కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్న సూచీలు దాదాపు చివరి గంట వరకు స్వల్ప లాభాల్లో కొనసాగాయి. చివర్లో తిరిగి అమ్మకాలు జోరందుకున్నాయి. దీంతో చివరికి సెన్సెక్స్ 48.99 పాయింట్లు క్షీణించి 59,196.99 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 10.20 పాయింట్లు పడిపోయి 17,665.80 పాయింట్ల నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.83 వద్ద స్థిరపడింది. ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, టాటా స్టీల్, రిలయన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, డాక్టర్ రెడ్డీస్, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, యాక్సిస్‌బ్యాంకు, మారుతి సుజుకి, ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డ్రీమ్ ఫోక్స్ షేర్లు మంగళవారం మార్కెట్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.326తో పోలిస్తే 56శాతం లాభంతో నమోదు కావడం విశేషం. ఇంట్రాడేలో 68శాతం పెరిగి రూ.550 వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 41.84 శాతం దూసుకెళ్లి రూ.462.40 వద్ద నిలిచింది. తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు ఐపిఒ షేర్లు రెండోరోజు 100 శాతం సబ్‌స్క్రైబ్ అయ్యాయి. మొత్తంగా ఇప్పటి వరకు 1.22 రెట్ల షేర్లను ఇన్వెస్టర్లు సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్‌తో కలిసి ఎన్‌టిపిసి అనుబంధ సంస్థ ఎన్‌టిపిసి రెన్యూవబుల్ ఎనర్జీ, గ్రీన్ వ్యాలీ రిన్యూవబుల్ ఎనర్జీ అనే జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఇది పునరుత్పాదక ఇంధన పార్కులు, ప్రాజెక్టులను ఏర్పాటు చేసి నిర్వహించనుంది.



# డీమ్యాట్ ఖాతాలు 10 కోట్లు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** డీమ్యాట్ ఖాతాల సంఖ్య దేశంలో శరవేగంగా పెరిగిపోతోంది. మరింత మంది రిటైల్ ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లోకి ప్రవేశిస్తున్నారనేందుకు నిదర్శనంగా మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 10 కోట్లను దాటింది. ఆగస్టులో కొత్తగా 22 లక్షల డీమ్యాట్ ఖాతాలు తెరుచుకోవడంతో వీటి సంఖ్య 10.05 కోట్లకు చేరింది. మన దేశంలో డీమ్యాట్ ఖాతాలు 2020 మార్చి నాటికి 4.09 కోట్లుగానే ఉన్నాయి. అదే సమయంలో కరోనా వైరస్ మహమ్మారి రాకతో స్టాక్ మార్కెట్లు భారీగా పతనం కావడం విశేషం. స్టాక్స్ చౌకగా లభిస్తుండడంతో పెట్టుబడులకు ఎక్కువ మంది ఇన్వెస్టర్లు ముందుకు వచ్చారు. ఫలితంగా నాటి నుంచి డీమ్యాట్ ఖాతాలు పెరుగుతూ పోతూనే ఉన్నాయి. దేశంలో డీమ్యాట్ ఖాతాలను ఆఫర్ చేసే డిపాజిటరీలు రెండే ఉన్నాయి. సిడిఎస్‌ఎల్, ఎన్‌ఎస్ డీఎల్. వీటిల్లో సిడిఎస్‌ఎల్ 7.16కోట్ల ఖాతాలో అతిపెద్ద సంస్థగా ఉంది. కరోనా మహమ్మారి కట్టడి నిమిత్తం విధించిన లాక్‌డౌన్‌ల సమయంలో చాలా మంది స్టాక్ మార్కెట్లపై మక్కువ పెంచుకున్నారు. ఖాళీ సమయం దొరకడం, ఇంటి నుంచి పని, బయటకు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, ఇంటర్నెట్ డేటా చౌకగా అందుబాటులోకి రావడం, బ్రోకరేజీ ఛార్జీలు తగ్గడం వంటి అంశాలు డీమ్యాట్ ఖాతాలు పెరగడానికి దోహదం చేశాయి. కుటుంబాల్లో పొదుపు పెరిగిన నేపథ్యంలో సెక్యూరిటీ మార్కెట్లను మదుపు మార్గంగా ఎంచుకుంటున్నారనడానికి డీమ్యాట్ ఖాతాలు పెరగడం ఓ నిదర్శనం అని సిడిఎస్‌ఎల్ ఎండీ, సిఇఒ నెహాల్ వోరా తెలిపారు.



## వాణిజ్యం

# టాటా స్టాక్స్ దూకుడు

**ముంబై, సెప్టెంబరు 6:** దేశంలో టాటా గ్రూప్ అనేక వ్యాపారాలను నిర్వహిస్తోంది. సాధారణంగా మార్కెట్లో ఉన్న ఒక నానుడి ఏమిటంటే, ఏదైనా స్టాక్ కొంటే చాలా అది దీర్ఘకాలంలో తప్పకుండా మంచి రాబడులను అందిస్తుందని అంటారు. గత 6నెలల కాలంలో స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. కానీ ఈ కాలంలో టాటా గ్రూప్‌లోని కొన్ని షేర్లు మాత్రం అద్భుతమైన రాబడులను ఇచ్చాయి.టాటా పవర్ గత 6 నెలల్లో ఈ షేరు ధర 12శాతానికిపైగా పెరిగింది. ఈ కాలంలో కంపెనీ షేరు ధర రూ.216 నుంచి రూ.244 స్థాయికి చేరుకుంది. గత నెలో కంపెనీ షేర్ల ధరలు 6.90శాతం పెరిగాయి. కంపెనీ షేరు ధర రూ.341 పెరిగింది. ఈ సమయంలో కంపెనీ షేరు ధర రూ.1064 నుంచి రూ.1400 స్థాయికి చేరుకుంది. అంటే 6 నెలల్లో క్రితం ఈ స్టాక్‌లో ఇన్వెస్ట్ చేసిన పెట్టుబడిదారులకు దాదాపు 32శాతం రాబడి లభించింది. టాటా కెమికల్ లిమిటెడ్ గత కొంత కాలంగా తమ పెట్టుబడిదారులకు మంచి రాబడిని అందించాయి. అలా 6 నెలల్లో 30శాతానికిపైగా రిటర్న్లుల ఇచ్చిన కంపెనీల జాబితాలో టాటా కెమికల్స్ షేర్లు కూడా నిలిచాయి. పొజిషనల్ ఇన్వెస్టర్లకు కంపెనీ 32 శాతం రాబడిని ఇచ్చింది. అదే సమయంలో కంపెనీ షేర్లు 17శాతం పెరిగాయి. టాటా మోటార్స్ గత ఆరు నెలల్లో ఈ సంస్థ షేర్లు 16.66 శాతం పెరిగాయి. కంపెనీ షేరు ధర రూ.394 నుంచి రూ.459 స్థాయికి చేరుకుంది. అయితే గత నెల రోజులుగా ఇన్వెస్టర్లకు మేలు జరగలేదు. ఈ క్రమంలో కంపెనీ షేర్లు దాదాపు 2శాతం పడిపోయాయి. టాటా కన్స్యూమర్ షేరు కూడా పెట్టుబడిదారులకు 25శాతం కంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. కంపెనీ షేరు ధర రూ.659 నుంచి రూ.830కి పెరిగింది.




# ఐపిఒకు వైభవ్ జ్యుయెల్లర్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:** దక్షిణాదిలో కార్యకలాపాలు సాగిస్తున్న ప్రముఖ జ్యుయెల్లరీ సంస్థ వైభవ్ జెమ్స్ అండ్ జ్యుయెల్లరీ లిమిటెడ్ త్వరలో ఐపిఒకు రానుంది. రూ.210 కోట్ల నిధులను సమీకరించేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి దరఖాస్తు చేసుకుంది. ఐపిఒలో భాగంగా ప్రమోటర్ సంస్థ అయిన గ్రంధి భరత మల్లిక రత్న కుమారికి చెందిన 43 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నారు. ఐపిఒ ద్వారా సమీకరించిన మొత్తాన్ని 2023-24 ఆర్థిక సంవత్సరంలో 8 కొత్త షోరూమ్‌లు తెరిచేందుకు, వాటిలో వస్తువులు సమకూర్చుకునేందుకు ఉపయోగించనున్నట్లు డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్‌లో ఆ సంస్థ పేర్కొంది. విశాఖపట్నంలో కేంద్రంగా వ్యాపారం నిర్వహిస్తున్న వైభవ్ జ్యుయెల్లర్ సంస్థ 1994లో ప్రారంభమైంది. గ్రంధి భరత మల్లిక రత్నకుమారి, ఆమె తనయ గ్రంధి సాయి కీర్తన ప్రస్తుతం దీనికి యజమానులుగా వ్యవహరిస్తున్నారు. వైభవ్ జ్యుయెల్లర్స్ పేరిట బంగారు, వెండి, వజ్రాభరణాలను విక్రయిస్తున్నారు. 2021 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మార్కెట్ వాటా 14 శాతంగా ఉందని టెక్నోపాక్ నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.